REGD. NO. A. 18 విడిప్రతి 0-20 న. పై. శుక్రవారం 8-3-63

విరోధి

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 10

సర్వేపల్లి ఎలక్షన్ దావా త్రోసివేత

కృతనిశ్చయులు కావాలి
పట్టుదలగా
పనిచేయాలి
దేశరక్షణ కృషిలో
పాల్గొనాలి

సర్వేపల్లి నియోజకవర్గంలో శ్రీ వేమా రెడ్డి వెంకురెడ్డి ఎన్నిక సక్రమంగాదని, కావున దానిని రద్దుచేయవలసిందని కోరుతూ శ్రీ పంగల్లు కోదండరామరెడ్డి దాఖలు చేసిన ఎలక్షన్‌దావాను, ఎలక్షన్ ట్రిబ్యూనల్‌గా నియమింపబడిన నెల్లూరు జిల్లాజడ్జి శ్రీ వి. ఎస్. నరసింహారావుగారు 25-1-63 నుండి 2-3-63 వరకు విచారించి, దావాను త్రోసివేస్తూ 6 తేది తీర్పు చెప్పారు. 86 ఓట్లు తేడాలో శ్రీ కోదండ రామరెడ్డి శ్రీ వెంకురెడ్డితో ఓడిపోయిన విషయం పాఠకులకు తెలిసినదే.

—కొరవ 7 వ పేజీలో

ముఖ్యమంత్రి బదలీ సమస్య

ఇది కేవలం మాజీమంత్రివర్గీయుల ఎత్తుగడే!

శ్రీ సంజీవరెడ్డికి "ఢిల్లీ ద్రాక్ష పులుపు" కావడానికి కారణం?

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు రాష్ట్ర నాయకత్వ భారమునుపిడి, కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగానో, లేక గవర్నరుగానో వెళ్తారనీ; ప్రస్తుతం కేంద్రంలో రేడియో, సమాచారశాఖ మంత్రిగ వున్నున్న శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సంజీవరెడ్డి గవర్నరుగా వెళ్ళడానికంగీకరించినదో, వారే గవర్నరుగా వెళ్తారనీ ఇక్కడ పదవంతులు అన్నివర్గాలలోనూ వినవస్తున్నాయి. కాని యీ వదంతులలో నమ్మదగిన సత్యమంటూ లేదని శ్రీ సంజీవరెడ్డి గారి వర్గానే స్పష్టమైంది.

స్వభావరీత్యా సంజీవరెడ్డిగారు ప్రజాస్వామిక అధికారి, అధినేతగా వుండాలను బవేవారేగాని, అధికారంలేని ముద్రాంకితాధికారంగల గవర్నరు గిరీకి ఆయన విముఖుడు. రాష్ట్ర నాయకత్వమును ఒకసారి వదలుకొనడంవల్ల కల్గిన చెరుపేమిటో స్వయంగా అనుభవరీత్యా తెలుసుకోగల్గారు. రాష్ట్రము లన్నింటిపై పెత్తనం చలాయించగల్గిన కాంగ్రెస్ అధ్యక్ష స్థానంలో వుండిగూడా, స్వరాష్ట్రంలో రెండేళ్లపాటు చెరామణి కాకుండాపోయిన అనుభవం ఆయన మనసులోనుంచి చెరిగిపోగలదా? కావున గవర్నరుగా వెళ్ళడానికి ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సుతరాము అంగీకరించడు అని తేల్చి చెప్పుకోవచ్చును.

ఇకపోతే కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా వెళ్తారా అనే ప్రశ్న వుంటుంది. కేంద్రంలోని అగ్రనాయకులమధ్య, మెలగటం తనకు చేతనయ్యే పనిగావని యిదీవలనే వారు బహిరంగంగా ప్రకటించారు. అధిష్టానవర్గ నాయకులమధ్య, కాంగ్రెసు అధ్యక్షుడుగా రెండు సంవత్సరాలపాటు, ఢిల్లీగాలిని పీల్చి, అది గిట్టకనేగదా బ్రహ్మప్రళయంచేసి స్వరాష్ట్రమునకు ముఖ్యమంత్రిగా తిరిగివచ్చారు. ఇంతలో మనసు మార్చుకోవలసిన ఆకర్షణీయ సంఘటనలు యేమి జరుగలేదుగదా!

అమధ్య కృష్ణమీనన్‌స్థానే, రక్షణ మంత్రిగా నెహ్రూజీ ప్రమాణంచేయించినప్పుడు ఆయిందారు. కాంగ్రెస్ అధ్యక్షపదవినినిర్వహించిన అనుభవంకూడా తన వ్యవహారదక్షతకు అర్హతగా పరిగణించుకున్నారు. దాక్షిణాత్య ముఖ్యమంత్రు లొకరిరువురు ద్వితీయశ్రేణి అగ్రనాయకుల చేవినిగూడా పడవేశారట. అనోట అనోటా అభిప్రాయం నెహ్రూజీదాకకూడా వెళ్లింది. అందులో అణుమాత్రం అసత్యంలేదు. కాని నెహ్రూజీకి దవాఖానమీద వున్నంత

—కొరవ 7 వ పేజీలో

బ్రిటిష్‌వారు పోయారుకాని, వారి ముద్రపోలేదు!

స్వాతంత్ర్యమొచ్చి పదిహేనేళ్ళయినా, ఇంకా బ్రిటిష్ రాజదిమ్మాం మాత్రం మన అధికార వర్గాలపై ప్రత్యక్షం గావడం అశ్చర్యాన్ని కల్గిస్తున్నది. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, బ్రిటిష్ రాజదిమ్మాంతో గుంటూరు కలెక్టరు కార్యాలయం నుండి బారీఅయిన ఒక కాగితాన్ని శాసన సభముందు వుంచారు.

ఆ సమయంలో అధ్యక్ష స్థానములోవున్న శ్రీ వాసుదేవనాయక్ ఈవిషయాన్నిగూర్చి విచారించవలసిందిగా రివిన్యూ మంత్రినికోరారు.

స్వరాజ్యంవచ్చినా, మారులేని అధికార మనస్తత్వానికి ఇదొక మచ్చుతునక.

ముసుగు తొలగిన చైనా!

కొలంబో ప్రతిపాదనల తిరస్కరణ యుద్ధం అనివార్యం జేయడమేనా?

కానుమేసికొన్న శాంతి మేలిముసుగును చైనా తొలగించింది! కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా తిరస్కరించింది. అంతేగాదు షరతులు పెట్టడానికి వారెవరు అని గూడా ఆ మధ్యవర్తులను అవమానపరచింది.

4 తేది చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై కారతప్రభుత్వానికి వ్రాసిన వుత్తరంలో, తాము పీపీఫ్రదేశాలలో పొరకేంద్రాలను నెలకొల్పింది తెలియజేసాడు. అంతకు ముందు, తాము నవంబరు 21 తేది ప్రకటించిన మూడు సూత్రాలను పూర్తిగా అమలుజరిపామని చైనా ప్రకటించింది.

దీనితో వరిస్థితినమస్యా శాంతియుతముగా పరిష్కారంకాగలదనేఆశ పూర్తిగా అడుగంటింది. కామేశ్వరరావుకొన్న పొర కేంద్రాలను చైనా తెలియజేయడమంటే, అది కారతదేశానికి ఒక హెచ్చరికగా కాపించబడుతున్నది. కొలంబో ప్రతిపా

—కొరవ 7 వ పేజీలో

నేషనల్ కాఫీ వర్క్స్

*** ప్రైజ్ స్కీము ***

H.O: బ్రంకురోడ్డు - నెల్లూరు. (తిప్పరాజువారి సత్రంఎదురుగా)

బ్రాంచి: స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.

హోటల్ యజమానులు, కాఫీపొడి వినియోగదార్లు ప్రత్యేకంగా ఏమీ చెల్లించవలసిన్‌లేకుండానే గొప్పప్రైజులు పొందగలిగే మహత్తరఅవకాశం

ప్రైజులు మొత్తం రూ. 7500/- లు ప్రైజులు 100

ప్రారంభం: 16-2-63 నుండి 12-6-63 వరకు

మొదటి బహుమతి	1	...	...	రు. 1500/-
రెండవ బహుమతులు	3,	బహుమతి 1-కి	రు. 500/-చొ.	రు. 1500/-
మూడవ బహుమతులు	6,	,,	రు. 250/-చొ.	రు. 1500/-
నాలుగవ బహుమతులు	30,	,,	రు. 50/-చొ.	రు. 1500/-
ఆయిదవ బహుమతులు	60,	,,	రు. 25/-చొ.	రు. 1500/-

స్పెషల్ కాఫీపొడి 400 గ్రా. రు. 3-25
ప్లాంటేషన్ కాఫీపొడి 400 గ్రా. రు. 3-00
హోటల్ బ్లెండెడ్ 400 గ్రా. రు. 2-75

పై రకములు బ్రంకురోడ్డులోను (తిప్పరాజువారి సత్రం యెదురుగా), స్టోన్‌హౌస్‌పేటలో వుండు మా షాపులయందును కొన్నవారికి ప్రతి 100 గ్రాములకు ఒకకూపన్ చొప్పున యివ్వబడును.

16-6-63 ఉదయం ఆదివారము 9 గంటల నుండి బ్రంకురోడ్డులోని మా షాపునందు పెద్దల సమక్షమున ప్రైజులు యిత్తబడును. విసియోగదారులూ ఉండవచ్చును. ప్రైజు వచ్చినవారు కూపన్ చూపించి ప్రైజు పొందవలెను. ఈ ప్రైజుస్కీముకు సంబంధించిన యావత్తు విషయములలో అన్ని హక్కులు నేషనల్ కాఫీ వర్క్స్‌వారే కలిగియున్నారు.

-నేషనల్ కాఫీవర్క్స్ - నెల్లూరు.

రాజేంద్రబాబు అంతిమయాత్ర

అజాతశత్రువు, గాంధీతర్వాత గాంధీ అంతటిగౌరవాన్నిపొందిన శ్రీ రాజేంద్రప్రసాద్ పౌతికదేహం, 1 తేదిమధ్యాహ్నం 1-40 గంటలకు, పావన గంగాతీరాన, శోకవిదగ్ధ హృదయాలతో, అశ్రుపూరిత నేత్రాలతో, లక్షమంది ప్రజలు "రాజేంద్రబాబు అమర్‌హై" "రాజేంద్రబాబు జిందాబాద్" అని దిక్కులు పిక్కటిల్లేటట్లు నినదిస్తుండగా, రామభజనమధ్య, అగ్నిలో లీనమై పోయింది. వారి ప్రథమపుత్రుడు శ్రీ మృత్యుంజయప్రసాద్ అంత్యక్రియలు నిర్వహించారు.

రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్, శ్రీ జగజీవన్‌రాం, జయప్రకాష్ నారాయణ్, డాక్టరు రామమనోహర్‌లోహియా, డాక్టరు సుశీలా నయ్యర్, బీహారుగవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్, పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ

—కొరవ 7 వ పేజీలో

ప్రకటన

యింటిమూలకముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా:-

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోవుండు "దగ్గుమాటి రాధాకృష్ణయ్య - అయితా వెంకటశేషయ్య కొత్తలెఖ" అను పేరుతోనున్న, దీనికి అనుబంధముగా "మూర్తి ఇక్స్‌ప్రైజ్" అనుపేరుతో చేయుచూవచ్చిన వస్త్రాల వ్యాపారములను రద్దుజేసి లెఖలు వగైరాలను చెప్పవలసినదిగా దగ్గుమాటి రాధాకృష్ణయ్యవగైరాల మీద అయితా వెంకటశేషయ్య నెల్లూరు డిస్ట్రిక్ట్ మునసబ్ కోర్టులో అసలు నె. 49/1957 ను దావాను వేసినందుకు పై కోర్టువారు 12-2-1963 తేదిన డిక్రీఇవ్వగా డిక్రీ వరకులు వీవనగా:-

(1) "దగ్గుమాటి రాధాకృష్ణయ్య - అయితా వెంకటశేషయ్య కొత్తలెఖ" కంపెనీకాలాకు లెఖలు, రొక్కము, నిల్వవుండుకొన్న వస్త్రాల నరుకులుకున్నూ.

(2) పై కంపెనికి అనుబంధముగా దగ్గుమాటి రాధాకృష్ణయ్య పై కంపెనిలలో వుండుకొన్న రొక్కము, నిల్వవస్త్రాల వరుకులు వగైరాలు తీసుకొని, (1) "దగ్గుమాటి రాధాకృష్ణయ్య" (2) "సురేష్ ఇక్స్‌ప్రైజ్" అను పేర్లతో చేయుచూవచ్చిన వ్యాపారముల కాలాకు యావత్తులెఖలు వగైరాలుకున్నూ.

అయితా వెంకటశేషయ్యకు - దగ్గుమాటి రాధాకృష్ణయ్య పైన వివరించిన నాలుగుకంపెనిల కాలాకు లెఖలు చెప్పవలసినదిగా పై కోర్టువారు డిక్రీనియిస్తూ కోర్టుతరపున కమిషనరును నిర్ణయించి వున్నారు. కాబట్టి యిదిమొదలు పై కంపెనిలలో పీకంపెనిసైనను, ఎవరుగాని కాకీలు వుండినయెడల, అట్టి కాకీలను దగ్గుమాటి రాధాకృష్ణయ్యకుగాని, శీకాళం వెంకటసుబ్బమ్మకుగాని చెల్లింపబూడదు. అట్లు చెల్లించినయెడల అట్టిచెల్లులు చట్టవ్యతిరేకము బద్దపరచబడనిస్సి, అందువలన కలిగే యావత్తు నష్టకష్టములకు మీరే బాధ్యులుగా అగుచురనిస్సి, యింటిమూలకముగా తెలియజేయడమైనది.

ఇట్లు,

అయితా వెంకటశేషయ్య.

నెల్లూరు, 4-3-63.

పెండ్లికట్నం రూ 42 లు

రాపూరు తాసిల్దారు శ్రీ పి. వి. సుబ్బ నాయుడుగారు తన కుమార్తె వివాహానంద ర్భంలో రూ 20 లు; శ్రీ పొంతంశెట్టి కన్నయ్యశెట్టిగారు (నెల్లూరు) తన పుత్రిక పాణిగ్రహణాన్ని పురస్కరించుకొని రూ 11 లు; శ్రీ పి. రంగయ్యా దారి (నెల్లూరు) గారు తన కుమారుని కళ్యాణ శుభసమయంలో రూ 11 లు— 'జమీన్ రైతు'కు అయాచితంగా విరాళాలిచ్చి సాయ పడినందుకు ధన్యవాదములు.

సర్వేశ్వరుడు వధూవరులకు సర్వశుభ ములు చేకూర్చుగాక! —సం. జ. రై.

జమీన్‌రైతు

శ్రీ శుభకృత్ ఫాల్గుణ శుద్ధ త్రయోదశి
శుక్రవారం 8-3-1963

కేంద్ర బడ్జెట్

శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రజలను దిగ్భ్రాంతులను గావించింది. చైనా సవాల్‌ను ఎదుర్కొనుటలో మన రక్షణ బలాన్ని పెంపొందించుకోవలసిన అవసరము; ప్రక్కనే మూడవ ప్రణాళిక మూడవ సంవత్సర పథకాలు కుంటుపడకుండా అమలు జరుపుకోవలసిన అవసరం దృష్ట్యా ప్రజలు అదనపుభారాన్ని భరించక తప్పదనేది ముందే తెలిసినవిషయం. కాని మొరార్జీ మోపినంతటి భారాన్ని మోయవలసివస్తుందని ఎవ్వరూ వూహించలేదు; అందువల్లనే బడ్జెటు ప్రజలపై బడిన పిడుగువలె అనిపించింది.

రివిన్యూ ఖాతాన వచ్చిన 275 కోట్ల రూపాయల లోటును అదనపు పన్నుల ద్వారా భర్తీచేయుటకు మొరార్జీ నిర్ణయించుకున్నారు. అందువల్లనే మారుమూల పల్లెటూరు గుడిసె కాపురస్తులు మొదలు, పట్టణవాసపు సంపన్నులవరకు అదనపు భారానికి గురిచేయబడినారు. సంఘంలోని ఏ ఒకవర్గంవారుగాని, జీవితావసర వస్తువు ఏఒక్కటిగాని మొరార్జీ ప్రత్యేకాభిమానానికి పాత్రంకాలేదు; అందరి వల్ల, అన్నిటివల్ల అర్థిక మంత్రి దల్లని చూపు ప్రసరింపబడింది.

ఇది యుద్ధకాలపు బడ్జెటు. అందువల్ల భయంకరంగా, భారంగా వుండక తప్పదు. ఒక్క రక్షణపద్దుక్రిందనే 867 కోట్ల రూపాయలు ఖర్చు చూపబడింది. అసలు మన రక్షణ అవసరాలు ఎంతో మనకు తెలియదు. అవి తెలిసినప్పుడుగాని ఈ కేటాయింపు తక్కువైనది, ఎక్కువైనది చెప్పలేము. కాని నేటి చైనాదాడిరిని బట్టి, ఇది తక్కువనే భావించవలసి వుంటుంది. 1960-61 లో మన రివిన్యూ ఖాతా వ్యయం 826 కోట్ల రూపాయలే అని తెలిసినప్పుడు, ఒక్క రక్షణ పద్దులోనే 867 కోట్లు ఖర్చుచేయవలసిన నేడు, మొరార్జీ భారం వహించడం సహజమేనని,సమంజసమేనని మనం అంగీకరించగలం. అందువల్లనే అర్థికమంత్రి అదనపు ఆదాయాన్ని రాబట్టుటకు వున్న మార్గాలలో దేనిని వదలిపెట్టలేదు. పన్నులు, ఋణసేకరణ, నోట్లచెలామణి, పొదుపు ఈ అన్నిమార్గాలను వారు అనుసరించారు.

ప్రజలు దేశంకొరకు త్యాగంచేయవలసిందే. ఆ త్యాగం ఎంతటిదయినా సిద్ధపడక తప్పదు. అల్లని పేదవాడికి నిత్యావసరమైన కిరోసిన్‌వంటి వస్తువులను అందుబాటుగాకుండాచేయడం; పరోక్షపుపన్నులతో పూటగడవడం కష్టమయ్యే వెంకిత గాళ్ళు, మధ్యతరగతివారిని ఇబ్బందులపాల్చ నర్‌చార్జితో, నిర్బంధపొదుపుతో క్రుంగదీయడం న్యాయంగాదు. అంతేగాక, ప్రజలలో పొదుపును ప్రబోధించే ప్రభుత్వము, తనఖర్చులు ముందు తగ్గించుకోవడంగూడా అవసరం. వచ్చేఆదాయంలో దాదాపు 20 శాతం పాలనావ్యయంక్రింద పోతున్నదంటే, ప్రభుత్వం తన పొదుపువల్ల ఏమాత్రం శ్రద్ధవహించడంలేదనేది స్పష్టమవుతుంది. తమ కడుపుకాల్చుకొని దేశరక్షణకు పిల్లాగానికైనా సిద్ధపడే సామాన్యప్రజలు, ఈ దుబారాను సహించలేరు. 1961-62 కి 1963-64 కి పాలనావ్యయంలో 30 కోట్లు అధికమైనదంటే, ఇది సమర్థించరాని విషయం. ఇందులో కనీసం 50 కోట్ల రూపాయలనైనా మిగల్చగలిగి, ఆ మేరకు పన్నుల భారాన్ని మినహాయించివుంటే, పేదలపై యింతపరువుపడేదిగాదు. బడ్జెట్ పునఃపరిశీలనలోనైనా పేదవాడి బ్రతుకును భారంచేసే కిరోసిన్‌వంటివాటిని అధిక పన్నునుండి మినహాయించడం ధర్మం.

రివిన్యూ పద్దుక్రింద వచ్చే 275 కోట్ల లోటుగాక, ప్రణాళికలు తదితర వ్యయానికి సంబంధించిగూడా చాలలోటు ఏర్పడుతుంది. అందువల్ల 151 కోట్ల రూపాయల మేరకు నోట్ల చెలామణిని పెంచుటకు అర్థికమంత్రి నిర్ణయించారు. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి, ధరలు చుక్కలంటే ప్రమాదం హెచ్చుగావున్నది. ఇప్పటికే జీవితావసర వస్తువులధరలు సామాన్యులకు అందుబాటులోలేవు. దానికితోడు నోట్ల ముమ్మరమైతే, ఇక బ్రతుకే దుర్భరమవుతుంది. ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టగలదనే నమ్మకం గతానుభవంవల్ల ప్రజలకు ఏమాత్రం కలుగుట లేదు. ఇప్పుడుమాత్రం కఠినంగా వ్యవహరించగలుగుదనే విశ్వాసం ఏమున్నది? పన్నులుపెంచి, బ్రతుకును భారంచేసిన ప్రభుత్వం, ధరల పెరుగుదలనైనా నిర్దాక్షిణ్యంగా అరికట్టలేకపోతే, ప్రజల శాపాలకు గురికాక తప్పదనేది గమనించడం అవసరం.

ఏదివైనా భారమైనా; కష్టమైనా నిష్ఠురమైనా, ప్రజాని శ్రీ నెహ్రూ వెలిబుచ్చిన నెట్లు చిరునవ్వుతోగాకపోయినా పెదవుల నవ్వుతోనైనా దేశంకొరకు క్రొత్తపన్నులను ఆమోదించడం మనధర్మం. దేశరక్షణకుగాని, ప్రణాళిక నిర్వహణకుగాని ఈ సొమ్ము వద్వినియోగమైనప్పుడు, చెల్లించేటప్పుడు పడేబాధను ప్రజలు మరచి సంతోషించగలరు.

రక్షణ నిధి

(3-వ పేజీ తరువాయి)

అర్మిగనాబాద్, ఎస్. సుబ్బరామయ్య, షే. ఖాసిమ్‌సా తలా 5; వి. హనుమయ్య, యం. సీతారామయ్య, షే. ఖాషాసాహెబు వి. లక్ష్మీనరసయ్య, వి. సుబ్బరామయ్య, ఎస్. వెంకటసుబ్బమ్మ తలా 3; షే. కాలేషాసాహెబు, పి. పుల్లయ్య, సిహెచ్. సుబ్బరామయ్య, డి. లక్ష్మమ్మ, వి. లక్ష్మమ్మ, పి. నాగయ్య, ఎస్. బలరామయ్య, వి. సుందరయ్య, యం. రోశయ్య తలా 2; వి. సుధాకరరావు, షే. ఖాషాసాహెబు, టి. నారాయణస్వామి, యస్. ఆదినారాయణ, ఎస్. చిన్న లక్ష్మయ్య, కె. సిద్దమ్మ, జి. రమణమ్మ, కె. శేషయ్య, షే. ఖాసింసాహెబు, షే. ఖాదర్‌హుస్సేన్, షే. ఖాషాసాహెబు, ఎ. తిరిపాలయ్య, షే. శేకాసాహెబు, ఎస్. మస్తాన్‌సాహెబు, ఎ. నరసయ్య, కె. వెంకటలక్ష్మమ్మ, షే. పాదుషాసాహెబు ఎస్. నరసింహం. షే. దిగ్గిసాహెబు, ఎస్. సుబ్బయ్య, షే. కిలారుసాహెబు, ఎ. గురవయ్య, షే. ఖాదరాంసాహెబు, కె. పెంచలయ్య, టి. మస్తానయ్య, ఆర్. వెంకయ్య, ఎ. యానాదయ్య, టి. రమణయ్య, కె. సుబ్బరామయ్య, కె. పిచ్చయ్య, పి. లక్ష్మయ్య, టి. వీరాస్వామినాయుడు, కె. సుబ్బారావు, కె. కృష్ణయ్య, కె. నాగయ్య, టి. పోలయ్య, షే. నసీబాసాహెబు, వై. రామయ్య, పి. జనార్దనరావు, షే. మస్తాన్ సాహెబు, టి. సుబ్బయ్య, షే. దిగ్గిసాహెబు, ఎస్. మస్తాన్‌సాహెబు, ఎమ్. పిచ్చయ్య, కె. కోటయ్య, షే. కాలేషాసాహెబు, ఎస్. సుబ్బులు, షే. ఖాదర్‌సాహెబు. షే. మస్తాన్‌సాహెబు, ఎమ్ పోలయ్య, ఎమ్. తిరిపాలయ్య, టి. యానాదయ్య, టి. వెంకయ్య, ఎమ్. నాగయ్య, షే. పీరాం సాహెబు, ఎమ్. బలరామయ్య, షే. చిన్న మస్తాన్, ఎస్. భాస్కరరావు, ఎస్. రామయ్య, పి. సుబ్బారెడ్డి. షే. రహమాన్‌సాహెబు, కె. రామసుబ్బయ్య, షే. కిలారుసాహెబు తలా 1.

—వి. మహేశ్వరరావు.

సమితులు

ఉదయగిరి

ఉదయగిరి పంచాయతీసమితి తనకు నిర్ణయించిన నిధికోటాను పూర్తిగా వసూలుచేసిఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని, సమితి అధ్యక్షుడు శ్రీ టి. వి. చలమారెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన పంచాయతీసమితి రక్షణకమిటీసభ్యుల సమావేశంలో జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ తమ సంతృప్తిని, సంతోషాన్ని వెలిబుచ్చారు. గత 25 వ తేదీన జరిగిన ఈ సమావేశానికి పరిషత్తుకార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, కావలి ఆర్. డి. ఓ. శ్రీ వి. పిచ్చయ్య, తాహశీల్దారు శ్రీ యల్. లక్ష్మీనారాయణ, ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డిగారలు హాజరైనారు.

కలెక్టరు తమ ఉపన్యాసంలో జిల్లాలో కోటామొత్తమును ప్రప్రథమంగా వసూలు చేసినఘనత ఈ సమితిప్రజలకు దక్కిందని అభినందించారు.

కలెక్టరుగారికి వేసిన ఐదు పూలమాలలను సమితిప్రెసిడెంటు వేలమువేయగా, నేలటూరు వాస్తవ్యులు శ్రీ పెండ్యాల నారయ్య రూ. 516 కు; పాతాళివారిపాలెం గ్రామస్తులు 300 కు; బ్రహ్మేశ్వరం గ్రామస్తులు శ్రీ మారెళ్ళ కామయ్య 216 కు; గన్నేపల్లినివాసి శ్రీ గడ్డం చినరామయ్య 116 కు; మర్రిపాడు నివాసి శ్రీ పెసల వెంకటచినచెంచయ్య 116 కు కొన్నారు. పువ్వుగుర్రాంలో ఒకదానిని శ్రీ గువ్వల వెంకటనరసారెడ్డి (భైరవరము) రూ.150 లకు, రెండవదానిని శ్రీ తల్లపనేని అదెయ్య (నందిపాడు) రూ. 25 లకు కొన్నారు.

సభలో సమితిఉపాధ్యక్షుడు శ్రీ జాఫరుసాహెబు, శ్రీ పెసల బసవయ్య చెరి రూ. 116 లు నిధికి సమర్పించారు. హుండీ ద్వారా రూ. 81 లు వసూలుఅయినవి. బి.డి.ఒ. గారి వందనసమర్పణంతో సభ జయావహంగా ముగిసింది.

ఇంతవరకు ఈ సమితిప్రాంతంలో రూ. 40,840 లు రొఖ్ఖము, 25 బంగారు ఉంగరములు, ఒకజత చెవికమ్మలు, ఒక రిష్టువాచి వసూలైనవి.

—ఒ. వి.

చేజర్ల

ఇంతవరకు రూ. 44,047-72 న.పై. వసూలుచేసి రక్షణనిధికి విరాళంగా సమర్పించబడినది. —ఒ. వి.

కడివేడు

28 తేది కేంద్ర ఉపమంత్రి శ్రీ వి. యస్. మూర్తిగారు వచ్చిన సందర్భంలో యడవర్తి శ్రీనివాసులురెడ్డి, ఎల్లా రాజేశ్వరి, యడవర్తి జయలక్ష్మి తమ ఉంగరాలను రక్షణనిధికిగా దానికి సమర్పించారు. వీరు ముగ్గురూ పదేళ్లలోపు పిల్లలు. —మా. గా. వి.

ఇదీ లోకవృత్తం

(3-వ పేజీ తరువాయి)

నెహ్రూ చైనానీతి నానాటికీ నిర్దుష్టంగా విశదమవుతున్నది.

• • •

మన 'ఏర్ అంబ్రెల్లా' సమస్యను పాకిస్తాన్, హాంకాంగ్ సీమలు తీర్చినవి. మనకు వెంటనే గొప్ప వైమానికశక్తి నిచ్చి పాక్‌వారిని నొప్పిస్తే, గిల్గిట్‌లోవున్న అమెరికన్ ఆత్రియాలనంగతి ఏమవుతుంది? బ్రిటన్ అధికంగా ఇండియాలో ప్రవేశిస్తే, చైనా హాంకాంగ్‌మీదకు పాకితే?

కావున మన ఎర్రటివారూ, సర్వతంత్ర స్వతంత్రులూ ఇక జగడం మానుకుని నెహ్రూ ప్రభుత్వాన్ని అటూఇటూ గుంజే ప్రయత్నం విరమించుకోవచ్చును.

మన సంరక్షణకు మనమే శక్తివంతులమై వున్నామట. కాకుంటే కాపాడునట పాశ్చాత్యులు చేయూత వుండనేవున్నది గదా! ఇక కావలసిందేమిటి?

ఈ భాగ్యానికి మన దేశంలో ఎంత రగడ జరిగిందో చూడారా! అదీ లోకంతీరు.

• • •

కంబోడియా అధ్యక్షుడైన రాకుమారునికి ఘనస్వాగతమిచ్చి, సర్వకాల సర్వావస్థలయందు చైనా పక్షమే తాను పాడెదనని ఆయన అన్నట్లుగా పెకింగ్ రేడియోలో ప్రకటించారు.

ఆ తర్వాత అందులోనే ఇట్లా వ్యాఖ్యానించారు: "చైనా, ఇండియాలు పరస్పరం నేరుగా సంప్రదింపులు సాగించే సన్నివేశానికి ఈ రాకుమారుని యాత్ర ఎంతైనా తోడ్పడుతుంది. సామ్రాజ్యవాదపు తాకిడిగల ఆసియాలో స్నేహ, విశ్వాసాలు గలిగి చైనా-ఇండియాలు మెలగవలెను."

ఈ మాటలకు, చైనా చేతలకు వారధి గట్టేదెవరు?

• • •

చైనా పెద్ద శాంతి యాత్రికులు చైనాంతగల మానవాంతో కూడినవారు. వారి దారి వారిది. కాని ఇటువంటివాటితో అయ్యేదేముంది, పొయ్యేదేముంది అనే ధోరణిలో రాజాజీ వ్యాఖ్యానించారు. పూర్వ గాంధేయజీవనం విడవడు-కాని నూతనంగా కలిగిన జిహ్వాచాపల్యం ఊరుకోనివ్వదు. ఎంతమారినా, ఇంగువ కట్టినబట్ట!

• • •

మలేషియా రానేవస్తుందట-ఐతే, గియితే! మలయా, సింగపూర్, ఉత్తర బోర్నియోసీమలు కలసి మలేషియాగా రూపొందగలవు.

ఐనప్పటికీ, ఉత్తరబోర్నియో సీమలలో జనవాక్యం ఎట్లున్నదో తెలుసుకోరా అని అడిగితే 'ఐరాస ఉపకార్యదర్శి సి. వి. నరసింహం పర్యటించి వెళ్ళినాటి సీమలలో ఆ ప్రస్తావన రానేలేదు' అని బ్రిటిష్ ప్రభుత్వ ముఖ్యులు తెల్పినారు.

ఆ సీమలలో ఇటీవల కొంత గడబిడ జరిగింది. దానిని ఎదుర్కొడానికి బ్రిటిష్ సిద్ధమవుతూవుంటే, మలయా, యిండోనిషియా, ఫిలిప్పైన్‌దీవులు ఆ ప్రాంతాలలో జోక్యం ఆరంభించినవి. గందరగోళం హెచ్చింది. ఇప్పుడు కాస్త తగ్గింది.

ఆ మూడు ప్రాంతాలు ఏకమైతే ఆ వైపున బ్రిటిష్ మిలిటరీ స్థావరం భద్రంగా వుంటుంది. ఆ ప్రాంతాలకు పూర్తిగా విమోచనం (బ్రిటిష్ పెత్తనం నుండి విడుదల) కలిగిన సంతృప్తి వుంటుంది.

ఇటువంటి సృష్టిలో బ్రిటిష్‌వారిది అందె వేసిన చేయి.

క్రొత్త మొలగొలుకుల ధాన్యం కొనుగోలు

నెల్లూరుజిల్లా కో - ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీవారు క్రొత్త మొలగొలుకులధాన్యం కొనుగోలు చేయుచున్నారు. వివరములు పై సొసైటీవారి రైసుమిల్లు (పూర్వము దుంపూరి రామయ్య మిల్లు) వద్ద తెలుసుకొనవచ్చును.

బిజినెస్ మేనేజరు.

టెలిఫోను నెం. 405.

పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

O. S. 9 of 62. E. P. 504 of 62.

కొటార్ల హనుమయ్య —వాది.

కె. వి. యల్. నారాయణరావు—ప్రతివాది

పై నెంబరులోని డిక్రిదాకీగాను ప్రతివాది యొక్క షెడ్యూలు దాఖలా స్థావరాస్తిని 5-4-63 తేదిన పై కోర్టువారియెదుట పగలు 11 గంటనుండి వేలంవేయబడును.

షెడ్యూలు:- అనంతపురం రి. డి. మడకశిరా సబు రి. డి. కు చేరిన కల్లుమరి గ్రామములో ప్రతివాది స్వాధీనంలో గల జమీనువివరం:-

జాబు - సర్వారుఖుష్కీ: సర్వేనె 327 రు, యి 16-10 ట్లు, శిస్తు రూ. 6-1-0 పూరా.

—వి. పరిభాకరరావు, అడ్వొకేటు.

టెండరు నోటీసు

కోట బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచేత ఈ దిగువ కనుపరచిన పనులకు 16-3-63 తేది సాయంత్రం 4 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు, సకాలములోరాని టెండర్లు నిరాకరించబడును. సకాలములో వచ్చిన టెండర్లన్నియు 16-3-63 తేది సాయంత్రం 5 గం॥లకు హాజరైన కంట్రాక్టర్లముందు తెరువబడును. పూర్తివివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. టెండర్లు వేయువారు కోట పంచాయతీ సమితి కంట్రాక్టర్ల లిస్టులో చేరియుండవలెను.

పనివివరము:	ఎస్టిమేటు:	చెల్లించవలసిన ధరావత్తు
(1) పుచ్చలపల్లి రావిగుంట చెరువురిపేరు	రు. 8200/-	రు. 205/-
(2) చెంబేడు గ్రామంలో కృత్రిమ పిండోత్పత్తి కేంద్ర భవన నిర్మాణము.	రు. 6600/-	రు. 165/-
(3) ఈ క్రింద కనుపరచిన ఫర్నిచరు ఎలిమెంటరీ పాఠశాలలకు సరఫరా చేయుట:-		

i టేకుకొయ్య టేబుల్సు, ఒకడ్రాయరుతో (3'-0"X2'-0"X2'-6") 12 Nos.
ii టేకుకొయ్యకుర్చీలు చేతులతోటి బగ్‌ప్రూఫు 12 "
iii టేకుకొయ్య బ్లాకుబోర్డులు స్టాండుతోకూడా (3'-0"X3'-0") 12 "
iv టేకుకొయ్య రికార్డుపెట్టె (2'-6"X1'-6"X1'-6") 12 "
V బెల్ మరియు సుత్తి 12 "

—టి. డి. ఆల్‌ఫ్రెడ్,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు - కోట.

ఇదీ లోకవృత్తం
లోకసంచారి

* రష్యా - చైనా దాయాదిపోరు
* పాకిస్థాన్ చర్య ఉభయతారకం!
* కాలినడక శాంతిబృందాలు

చైనాతో రాజీపడి దానినమర్ధించకపోతే ఎర్రవి ప్రపంచంలో ఒక చీలికలేకుండా చేదామని రష్యా నియంత సంకల్పించాడు. ప్రపంచ క. పార్టీలన్నీ కూడి చైనా-రష్యా భేదాలను చర్చించవలెనని చైనా కోరింది. అట్టి మహాసభకోసం నెమ్మదిగా తయారీ కావలెనని ఇతర పార్టీలవారన్నారు. అందుకు సాంకేతికంగా క్రూశ్చెవ్ తన మనోభావాన్ని వెల్లడించాడు.

కాని చైనా రష్యావద్ద పాఠాలు నేర్చు కోవటానికి సిద్ధంగాలేదు. తనకూ 'కాపిట లిస్టు ఇండియా'కూ మధ్యవచ్చిన తగాదాలో సాటిదేశమైన సోవియట్ రష్యా తన విరోధికి అనుకూలంగా ప్రవర్తించడం విచిత్రమని చైనా వెంటనే ప్రకటించి, అట్టివైఖరిని రష్యా మార్చుకోవలెనని సూచించింది.

అనగా రష్యాను తానే మచ్చికచేయు వలెనని చైనా సంకల్పించింది. అందుకై ఈసారి పత్రికాముఖంగా బహిరంగంగా పెద్దయెత్తున చైనా ధ్వజమెత్తింది.

అట్లా నడుస్తూవుంది దాయాదిపోరు!

కురుపాండవ సంగ్రామం, పల్నాటి యుద్ధం ఇటువంటివేగదా! 'కుటుంబ కల హాలు'గా ఆరంభమై 'కురుక్షేత్రాలు'గా పరిణామం చెందగలవు.

• • •

మనతో కాశ్మీర్ ఆనవాళ్ళ నిర్ణయా నికి బేరంచేసి కథకు విరామము మనల్ని ఒప్పించి, వెళ్ళి చైనాతో కలిసి సరిహద్దు నిర్ణయ సంధిచేసుకుంటున్నది పాకిస్థాన్. ఇది అమెరికన్లకు అమితమైన ఆగ్రహ కారణమైనదని వినికిడి. వీరి కన్నెర్ర ప్రభావం ఏమవుతుందో చూడవలెను.

ఏదైతేనేమి, ఒక్క 'నాటో' మినహా యించి, మిగిలినదోస్తు మిలిటరీ పొత్తువల్ల కలిగిన అనర్థం ఇప్పుడు అమెరికన్లకు బాగా బోధపడుతున్నది.

పాక్‌చర్య ఉభయతారకం!

• • •

చైనాకువెళ్ళే శాంతి-బంధు సర్వోదయ ప్రాపంచిక బృందానికి ఇండియాప్రభుత్వా నికి ఏమీ సంబంధంలేదని ప్రకటించబడి నది. ఆచార్య వినోబా భావే అందులో ఎటువెరిగిలేరు. ఐనప్పటికీ, ఆబృందానికి ఇండియాప్రభుత్వం సరిహద్దు దాటడానికి అనుమతి నిచ్చింది. చైనా ఇస్తుందో లేదో తెలియదు.

ఇంతకుముందే ఒక శాంతిబృందం మాస్కో వెళ్ళింది. దానిలో సభ్యులు ఇద్దరు మీనన్, సతీష్ - సర్వోదయ భావాలుగల యువకులు. చేత గవ్వలేకుండా బయలుదేరి మాస్కో చేరినారు. దారి పొడుగునా ప్రపంచశాంతి ప్రచారం చేసుకుంటూ వెళ్ళినారు.

చైనా ఇండియా తగాదా ఏమీ బాగా లేదని రష్యా శాసనసభ్యులు తదితరులు ఈ యాత్రికులతో అన్నారట. రష్యా నియంతను కలుసుకున్న తర్వాత వారు వాషింగ్‌టన్ అభిముఖం కాగలరు.

ఈ చిన్నవయస్కుల ధ్యేయాలు నిర్మలమైనవి. చిత్తశుద్ధిగల్గిన ఈ బాలకుల నిష్కళంకమైన ప్రవృత్తి అందర్నీ ఆకర్షి స్తున్నది.

రాజాజీ-దేబర్‌వంటి పెద్దలవల్ల కాని పని మీనన్‌లు సరిగారాని ఈ యువకుల ప్రయత్నంవల్ల అవుతుందోయేమో?

• • •



శ్రీమతి వెల్తీఫిషర్ అను 72ఏండ్ల అమెరికా విదుషీమణి 1953లో లక్నోలో ఒక వరండాలో ఒక వయోజన విద్యాకేంద్రాన్ని స్థాపించింది అది ఈనాడు పదిఎకరాల స్థలంలో గ్రామీణ వాతావరణంలో విలసిల్లుతున్నది. ఇటీవల లక్నోకు పోయిన అమెరికా రాయబారి ఆచార్య గాల్‌బ్రెయిత్ కు ఆ సంస్థ యిచ్చిన విద్యాపత్రికాలను శ్రీమతి ఫిషర్ వారికి చూపుతున్నది.

రష్యాద్వారా వచ్చిన 'యుద్ధవిరమణ' ప్రతిపాదనవల్ల త్రికక్ష ప్రయోగసమ్మతి సమీపంగా వున్నట్లు తెలుస్తున్నది. బ్రిటన్ ద్వారా అమెరికా-రష్యాలకు సామీప్యం అధికమై, క్యూబానుంచి సోవియట్ మిలి టరీజనం-టర్కీనుంచి అమెరికన్ మిస్సైల్స్ ఉపసంహరింపబడి, జర్మనీ సమస్య కొల్లి బడితే ప్రపంచశాంతికి ఒక సోపానం పడిందనుకోవచ్చును.

రష్యా వద్దగల రాకెట్ నిరోధరాకెట్ శక్తి అజేయమట. ఇక భయమెందుకు?

కాని భీతి పూర్తిగాపోలేదు. మేము శాంతిప్రియులమేగాని మా వాంఛ మీద ఎవరికీమీదనైనా చేయివేస్తే, మా తడాఖా చూపిస్తాం' అని క్రూశ్చెవ్ ప్రకటించాడు.

• • •

కొలంబో ప్రతిపాదనను చైనా ఒప్పుకోనందువల్ల మన నీతిలో మార్పు అవసరంలేదని మనప్రధాని మరొకసారి ప్రకటించినారు. అంతర్జాతీయ న్యాయ స్థానంగాని ఇతరదేశాల మధ్యవర్తిత్వం గాని ఈ తగాదాను పరిష్కరించవచ్చునని ఆయన మళ్ళీ సూచించినారు.

—తరువాయి 2 వ పేజీలో

రక్షణ నిధికి జిల్లాలో 20 లక్షలు

నెల్లూరుజిల్లాలో 6 తేది వరకు రూ. 20,01,444 లు ధనము, 6,501 గ్రాముల బంగారు, 287 గ్రాముల వెండి చేకూరింది.

విరాళాలు

రక్షణనిధికి విరాళాలిచ్చిన దాతలపేర్లు; కొన్నిసమితుల కృషి దిగువనుదహరిస్తున్నాము.

కొరుటూరు

కొరుటూరు రిక్రియేషను యువసభ్యులు దేశరక్షణ నిధికి గ్రామస్థులనుండి రూ. 500 లవసూలుచేసి ఇందుకూరుపేట సమితి బి. డి. ఓ. గారికి సమర్పించిరి.

పి. రామకృష్ణారెడ్డి, పి. పేరారెడ్డి, ఎన్. వెంకటసుబ్బారెడ్డి తలా రూ. 50; బి. శ్రీరాములుశెట్టి, ఆర్. వీరపనాయుడు చెరి 30; కె. రామలింగారెడ్డి 25; ఎన్.కోటయ్యశెట్టి, పి. పట్టాభిరామరావు చెరి15; పి. కోటిలింగందేవర 12; పి. మాధవరెడ్డి, పి. శివరామయ్య, యమ్. రామలింగయ్య, పి. శేషాద్రిరెడ్డి, ఆర్. సుబ్రహ్మణ్యం నాటార్, పి. బుజ్జయ్య, ఎన్. కుమార రంగనాయకప్రసాద్ తలా 10; వి. శేషయ్య, టి. సుబ్బరామయ్య, వి. చిరంజీవి రావు, యం. రామయ్య, కె. సూరమ్మ, కె. హనుమారెడ్డి, యం. వెంకయ్య, ఆర్.

—తరువాయి 2 వ పేజీలో

మదనపల్లె డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 119 of 1959   E. P. No. 891 of 1962

వాశ్లి పెద్దపాపిరెడ్డి .... —వాది.

అనిపిరెడ్డి శివరామిరెడ్డి వగైరాలు ...... —ప్రతివాదులు.

ఈ నెంబరులోని డిక్రీదారుకీగాను జప్తుదాఖలా ప్రతివాదులవారలకు క్రింది షెడ్యూలుదాఖలా స్థావరాస్తిని హైకోర్టువారు హైకోర్టుఎదుట 3—4—63 తేది పగలు 11 గంటలనుండి యేలం వేయింతురు. గనుక సవాలుదార్లు ఆ దినం ఉదయం 11 గంటలకే హైకోర్టువారివల్ల యేలంషరతులు వగైరా వివరములు తెలుసుకొని సవాలు చేసుకోవచ్చును అని యిందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: చిత్తూరు డి. మదనపల్లె సబ్ డిస్ట్రిక్టు, మదనపల్లె తాలూకా గూడుపల్లె గ్రామం దాఖలా జమీనులు వగైరా వివరము:-

ఐటం నెం.	సర్వే నెం.			ఎ. సెం.		ఎ. సెం.
లాటు నెంబరు I						
(1)	1.	సర్కారు తరీ	నె 474-5 కు	0-60	పైకి ⅛ భాగం	0-7½ సెం.
(3)	2.	డిటో	డిటో 471	0-84	పూరా	0-84 పూరా
(5)	3.	డిటో	ఖుష్కీ 366	3-66	పైకి ⅙ డిటో	20 2/6 సెం.
					మిరపచెట్ల బావిలో సగం ⅛ భాగం సంపూర్ణం	
(16)	4.	డిటో	డిటో 496	16-90	పైకి ½ డిటో	8-45 సెం.
(17)	5.	డిటో	డిటో 437	3-97	పైకి ¼ డిటో	0-99 సెం.

పైకనిన జమీనులున్నూ, అందులోని నానాజాతి చెట్లు బల్లాహరములు బావులు వగైరాలునహా పై భాగాలమేరకు

ఐటం నెం.	సర్వే నెం.			ఎ. సెం.		ఎ. సెం.
లాటు నెంబరు II						
(9)	6.	డిటో	డిటో 431-4	0-47	పూరా	0-47 పూరా
(10)	7.	డిటో	డిటో 431-5	0-70	పూరా	0-70 పూరా
(11)	8.	డిటో	డిటో 427-2	0-50	పూరా	0-50 పూరా
(12)	9.	డిటో	డిటో 427-5	0-39	పూరా	0-39 పూరా
(15)	10.	డిటో	డిటో 431-2	0-10	పైకి 1/5 భాగం	0- 2 సెం.

యిందులోని బావిలో 1/5 భాగం సంపూర్ణం పైకనిన జమీనులున్నూ అందులోని నానాజాతి చెట్లు, బల్లాహరములు, బావులు వగైరాలునహా పైమేరకు

ఐటం నెం.	సర్వే నెం.			ఎ. సెం.		ఎ. సెం.
లాటు నెంబరు III						
(6)	11.	డిటో	డిటో 421	9-72	పైకి ½ భాగం	4-63½ సెం.
(7)	12.	డిటో	డిటో 398-4	9-25	డిటో	4-62½ ,,
(8)	13.	డిటో	డిటో 517	13-67	పైకి ¼ భాగం	3-41¾ ,,
(13)	14.	డిటో	డిటో 422	4-47	పైకి డిటో	1-11¾ ,,

యీ జమీనులున్నూ యిందులోని నానాజాతి చెట్లు బల్లాహరములు వగైరాలునహా పైభాగాలమేరకు.

లాటు నెంబరు IV

(4) 15. డిటో పుంజ 427-1 7-48 పూరా యిందులోని బావిసహా పూరా.

—ఎ. నంజుండప్ప, వాదివకీలు.

బడ్జెటుపై ఆంధ్ర శాసనసభ చర్చలు

'ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెటుపై కొనసాగినచర్చ మామూలు పార్టీధోరణు లకు అనుగుణంగావుంది. స్థానిక ప్రయోజ నాలుగల ప్రత్యేకసమస్యలను గురించి సభ్యులు ప్రస్తావించడమేగాక, కొత్తగా తల పెట్టిన పెంపు పన్నులు, బంగారం కంట్రోలుఉత్తరువు, అందుకు సంబంధిం చిన నిబంధనలు, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత, పరిశ్రమలఅభివృద్ధికి దానివల్ల కలుగుతున్న అంతరాయాలను గురించి అనేకమందిసభ్యులు ప్రస్తావించారు. జాతీయరక్షణనిధికి విరాళాల సేకరణ సందర్భంలో స్థానికాధికారులు కొన్నిచోట్ల జులుం ప్రదర్శించినట్లు కొన్నిఆరోపణలు వచ్చాయి.

రక్షణనిధికి విరాళాలు

జాతీయరక్షణనిధికి విరాళాలివ్వడం విషయంలో రాష్ట్రప్రజలు కడు ఉత్సాహ ముతో ముందుకువచ్చి హెచ్చుగా విరాళా లిచ్చారనడంలో సందేహంలేదు. మొత్తం మీద విరాళాలు స్వచ్ఛందంగా యిచ్చారన డంలోకూడా సందేహంలేదు. ఐతే కొన్ని సందర్భాలలో కొందరు స్థానికఉద్యోగులు ఒత్తిడిచేసి విరాళాలుసేకరించడం జరిగింది. ధనం వసూళ్ళసందర్భంలో పోలీసువారు జులుంప్రదర్శించినట్లు స్వతంత్రపార్టీ నాయ కుడు శ్రీ గౌతు లచ్చన్న పేర్కొన్న ప్రత్యేకసందర్భాన్ని గురించి ప్రభుత్వం విచారణజరపడం సముచితంగావుంటుంది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ తమ తమ పన్నుల ప్రతిపాదనలను ప్రక టించినందునా, రూ. 275 కోట్లు అదనపు ఆదాయం వచ్చేందుకు కేంద్రప్రభుత్వం ప్రత్యక్ష, పరోక్షపన్నులు విధించడానికి నిర్ణయించినందునా, జాతీయ రక్షణనిధి వసూళ్ళ లోగడ అంతగట్టిగా జరగవల సిన అవసరాన్నిగురించి ఆలోచించవలసి వుంది. రక్షణనిధానాన్ని పటిష్టంచేయడా నికి విరాళాలు యివ్వదలుచుకున్నవారు తప్పక యివ్వవచ్చును. కాని అందు నిమి త్తము ప్రత్యేకప్రయత్నం యింతవరకూ అవసరమనేది ప్రశ్న.

సి. వి. హెచ్. రావు
సమీక్ష

కొత్త పన్నులు

జాతీయరక్షణ కార్యక్రమాలకు అవ సరమయిన ధనం సేకరించడానికి కొత్త పన్నులు నిర్బంధ పొదుపుపథకం నిర్ణ యించబడ్డాయి. రక్షణకృషికి అదనంగా అభివృద్ధిప్రయత్నం నడపవలసిన బాధ్యతను కేంద్రం స్వీకరించిందిగనుక, రాష్ట్రప్రభుత్వాలు తమ అభి వృద్ధిపథకాలకు అదనపు నిధులను సేక రించడానికి వీలుగా రాష్ట్రప్రభుత్వ పన్నుల విధింపు కార్యక్రమం రూపొందించాలి. రాష్ట్రప్రభుత్వం తన పన్నులవిధానంలో ఈ విషయాన్ని స్పష్టంచేయడంవల్ల ప్రజలు వాటిని ఆమోదించడానికి ఎక్కువ అవకా శము వుంటుంది. తాము పూర్తిబాధ్యత వహించవలసిన పౌరరక్షణచర్యలకు ఖర్చు అంచనాలు ఎంతవుంటుందీ రాష్ట్రప్రభుత్వం శాసనసభకు ఖచ్చితంగా తెలియజేయడం కూడా అవసరం.

బంగారం కంట్రోలు ఉత్తరువు అమలు

బంగారం కంట్రోలు ఉత్తరువు అమలు, స్వర్ణకారులలో ఏర్పడిన నిరుద్యోగసమస్య, అందుకు సంబంధించిన సమస్యలను శాసన సభ చర్చించడం మంచిదే. బంగారం కం ట్రోలు ఉత్తరువువల్ల మన రూపాయికి విదేశాలలో కొత్త ఎక్కువవిలువ వచ్చిన

—తరువాయి 12 వ పేజీలో

ఇతర జిల్లాలు

కడప రాజకీయాలు-

★ సెంట్రల్ బ్యాంకు ఎన్నికలలో ఢీకొంటున్న కాంగ్రెస్ ముఠాలు

★ బద్వేలు మరొక చిత్తూరు అవుతుందా?

1962 ఎన్నికల గుణపాఠంనుండి గూడా కడపజిల్లా కాంగ్రెస్ నాయకులు ఏమీ నేర్చుకోలేదేమో ననిపిస్తుంది. జిల్లా పరిషత్తు అధ్యక్ష ఎన్నిక సందర్భంలో సమసిపోయినట్లు భ్రమింపజేసిన కాంగ్రెస్ వర్గ రాజకీయాలు తిరుగా రాగా తలెత్తు తున్నవి.

శ్రీ సంజీవయ్య వర్గానికి చెందిన శ్రీ బసిరెడ్డి, శ్రీ సంజీవరెడ్డి వర్గానికి చెందిన శ్రీ ఆదినారాయణరెడ్డిగారలు తలపడుటకు అవకాశం కల్పిస్తున్నవి కాకారంగం సెంట్రల్ బ్యాంకు ఎన్నికలు. గత పర్యాయం 11 స్థానాలలో బసిరెడ్డివర్గం ఒక్క స్థానాన్ని మాత్రమే పొందగలిగింది. కమ్యూనిస్టులు, తదితరులతో చేతులు కలిపిన శ్రీ ఆదినారాయణరెడ్డి పదిస్థానాలు పొందగలిగినాడు. కడకు ఒక్క స్థానాన్ని పొందిన శ్రీ బసిరెడ్డి వర్గం, ఆ డైరెక్టరు (శ్రీ కుందా రామయ్య) గూడా ఆయనపోవడంతో, బ్యాంకు పాలనలో ప్రాతినిధ్యాన్ని పూర్తిగా కోల్పోయింది.

కాని ఇప్పటి పరిస్థితి అదిగాదు. కుందా రామయ్య మరలా శ్రీ బసిరెడ్డి పంచనే చేరాడు. గత పర్యాయం శ్రీ ఆదినారాయణరెడ్డిని బలపరచిన కొందరు ఈ దఫా వారి వర్గంలోలేరు. శ్రీ ఆదినారాయణరెడ్డికి ఈదఫా ఒక్క కమ్యూనిస్టులతో మాత్రమే పొత్తువున్నది. గతపర్యాయం రెండు స్థానాలకు పోటీచేసి ఒక్క స్థానాన్ని పొందిన ఆ యిరువురు అభ్యర్థులే యిప్పుడూ పోటీచేస్తున్నారు. నేటి పరిస్థితులనుబట్టి ఆదినారాయణరెడ్డి వర్గం గత పర్యాయం పొందినన్ని స్థానాలు పొందడంగాని, శ్రీ బసిరెడ్డివర్గం పోయిన సారివలె పూర్తిగా విఫలంగావడంగాని వుండదని విషయజ్ఞుల అభిప్రాయం. బ్యాంకి ఎవరిచేతికి చిక్కుతుందోననే అనక్తిని ఈ ఎన్నిక కల్గించినా కల్గించవచ్చు. అయినా అధికారం వున్నవారి పలుకుబడిని

—కొరవ 8 వ పేజీలో



కలకత్తా ఆంధ్ర సాహిత్య పరిషత్తు వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డి

యుగపురుషుడు కవిరాజు రామస్వామి

ఢిల్లీ వర్ధంతి సభలో డాక్టరు గోపాలరెడ్డి జోహార్లు

"కవిరాజు శ్రీ త్రిపురనేని రామస్వామిగారు తెలుగుసాహిత్యరంగంలో యుగపురుషుడేగాక తన పాండిత్యప్రతిభను విశ్వశ్రేయస్సుకుపయోగించిన ధన్యజీవి" అని కేంద్రసమాచారశాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి గారు ఈరోజు నార్తుఎవెన్యూ పార్లమెంటుసభ్యుల క్లబ్బులో జరిగిన కవిరాజ 20 వ వర్ధంతి మహాసభకు అధ్యక్షతవహించిన సందర్భంలో వక్కాణించారు.

న్యూఢిల్లీ కవిరాజ సాహిత్యవిహార్ ఆధ్వర్యమున జరుపబడిన ఈ సమావేశము నకు శ్రీయుతులు మండల వెంకటస్వామి, వై. ఈశ్వరరెడ్డి, జె. వెంకటప్ప, పి. దాసు, శ్రీమతి వి. విమలాదేవి, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ మొదలగు పార్లమెంటుసభ్యులు, శ్రీమతి కొత్త లక్ష్మీరఘురాం మొదలగు స్థానికప్రముఖులు పెక్కురు హాజరైరి.

స్వాగతం

సభాప్రారంభమున న్యూఢిల్లీ కవిరాజ సాహిత్యవిహార్ ప్రధానకార్యదర్శి శ్రీ కంచర్ల రామశేషగిరిరావుగారు సదస్యుల నాహ్వానిస్తూ, కవిరాజు శ్రీ త్రిపురనేని ఆశయాలను ఆంధ్రదేశమందేగాక యావద్భారతదేశానికి అందజేయవలసిన ఆవశ్యకతనుగుర్తించి ఢిల్లీలో కవిరాజ సాహిత్య విహారును స్థాపించినట్లుగా వివరించిరి.

వెంకటకవి

ఆంధ్రదేశమునుండి ఈ సందర్భమున ప్రత్యేకాహ్వానముపై రావించబడిన శ్రీ కొండవీటి వెంకటకవిగారు కవిరాజ స్మారకోపన్యాసముచేస్తూ "పౌరాణిక వాఙ్మయములోని పక్షపాతదృష్టిని, అసందర్భములను, అవకతవకలను ప్రపంచ ప్రజలముందుంచి సంఘమునకు మహోపకారముచేసిన మహామనీషి శ్రీ త్రిపురనేని రామస్వామిగారు" అని అన్నారు. అంతేగాక, సంఘముపై ఈ పౌరాణికగ్రంథాల విషఫలితాలను ఏకైకకంఠంతో ఖండించిన వారుకూడా శ్రీ రామస్వామిగారేయని శ్రీ వెంకటకవిగారు వుద్ఘాటించారు.

కవిరాజుగారి పరిశీలనాత్మక దృష్టిని గురించిచర్చిస్తూ హేతువాదమునకు నిలువ దగిన సిద్ధాంతాలను, ఆదరణలను చిన్నాభిన్నంచేయుటలో వేమనవేసిన బీజమును మహావృక్షంగా పెంచి పెద్దచేసి దాని మధురఫలాలను ఆంధ్రసారస్వతానికందించారని శ్రీ కొండవీటి కవిగారన్నారు. హేతువాదంలో వారికి వారే సాటియని కూడా అన్నారు.

మనకు ప్రామాణికగ్రంథాలుగా పరిగణించబడే మహాభారత రామాయణముల లోని మూలరహస్యములను తమ "కురుక్షేత్ర సంగ్రామము", "శంబుక వధ" అను దృశ్యకావ్యములద్వారా శ్రీ రామస్వామిగారు వ్యక్తంజేసారని, ఈ సందర్భములో బయలుదేరిన దుష్ప్రచారాన్ని ఎదుర్కొగల సాహసికులొక్క శ్రీ రామస్వామి గారేకలరని శ్రీ కొండవీటికవిగారన్నారు. అలాగే "గీతారహస్యాలను" బహిర్గతం చేసింది వారి "భగవద్గీత". పౌరాణిక గ్రంథాలపై వారి అభిప్రాయాలను ప్రమాణాత్మకంగా నిరూపించింది వారి "సూతపురాణము" అన్నారు శ్రీ కవిగారు.

తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, శ్రీ రామస్వామిగారి ప్రతిరచనలోను జాతీయత ఉట్టిపడుతుందని, శయ్యాసౌష్ఠవము మూర్తీభవించిందని అన్నారు శ్రీ కొండవీటివారు. తెనుగుసాహిత్యంలో అంతకు పూర్వం లోపించిన హాస్యరసాన్ని వీరి రచనలలో మొట్టమొదటిసారిగా మనం చవిచూచామని, పరిహాసంబుండని అవహాస్యముద్వారా సంఘ దురాచారములను, బూజుపట్టిన వర్ణాశ్రమధర్మాలను చీరు ఖండించారని శ్రీ వెంకటకవిగారన్నారు. ఈ కార్యసాధనకై ఉపయోగించిన ఆయుధాలలో వారిపుస్తకము "వివాహవిధి" యొకటన్నారు. వారి ప్రతిరచన చైతన్యరహితమైన సంఘానికి జీవంపోసి అలోచనలు రేకెత్తింపచేసినదనికూడా అన్నారు.

డాక్టరు గోపాలరెడ్డి

తరువాత సభాధ్యక్షులు డాక్టరు గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ శ్రీ రామస్వామి గారు యుగపురుషులని, ఆంధ్ర సారస్వత రంగంలో ఒకమైలురాయి యని అన్నారు. మహాభారత విమర్శ కర్తయగు శ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, సంఘసంస్కర్తయగు శ్రీ వీరేశలింగము, భాషా విప్లవవాదులగు శ్రీ గిడుగు రామమూర్తి, శ్రీ గురజాడ అప్పారావు మొదలగు సమకాలీనుల యెదుట శ్రీ రామస్వామిగారి కెంతయునా తోడ్పడిందన్నారు మంత్రిగారు. 1927 సంవత్సరములో మహాత్ముమంలో ప్రథమ పంచయుబాగ్య మిచ్చిన నాటి నుండి యీనాటివరకు శ్రీ రామస్వామి గారిపైగల గౌరవం ఇనుమడించిందేగాని తగ్గలేదన్నారు శ్రీ గోపాలరెడ్డిగారు.

మంత్రిగారు తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ శ్రీ రామస్వామిగారు ఏ రాజకీయపార్టీకి చెందిన వారైనప్పటికి ఆయనలో జాతీయత మూర్తీభవించిందని, అందుకు "వీరగంధము తెచ్చినారోయ్ వీరులెవ్వరొ తెల్పుడీ" అనే వారిగేయమే ఉదాహరణమన్నారు. ఉప్పు సత్యాగ్రహవు రైలు జీవితంలో తామును, శ్రీ రంగా గారును ఈ గేయాన్ని సంస్మరిస్తూ ఉత్తేజపూరితులమయ్యేవారమని డాక్టరు గోపాలరెడ్డిగారన్నారు.

తమ ఉపన్యాసాన్నిముగిస్తూ ప్రతిభా విశేషములలో శ్రీ రామస్వామిగారి స్థానాన్ని భర్తీ చేయగల శ్రీ కొండవీటి వెంకటకవిగారు ఈరోజు కవిరాజ స్మారకోపన్యాసము చేయుటకు ఆహ్వానింపబడుట సముచితమేగాక, వారి ప్రతిభా విశేషములకు తార్కాణమన్నారు మంత్రిగారు.

"పీడిత ప్రజాశ్రేయస్సుకు తన కవితాశక్తిని ధారవోసిన ధన్యజీవి"-శ్రీ బి. ఎస్. మూర్తి

బి. ఎస్. మూర్తి

కేంద్ర ఉపమంత్రులైన శ్రీ బి. ఎస్. మూర్తిగారు మాట్లాడుతూ సంఘశ్రేయస్సుకు, పీడిత ప్రజా శ్రేయస్సుకు తమ కవితాశక్తిని ధారవోసిన ధన్యజీవియేగాక "సత్యంవద" "ధర్మంచర" అను సూక్తులను త్రికరణశుద్ధిగా ఆచరించిన పవిత్రాంతఃకరణులు శ్రీ రామస్వామిగారని అన్నారు.

న్యూఢిల్లీ కవిరాజ సాహిత్య విహార్ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులైన శ్రీ కోట పున్నయ్యగారు మాట్లాడుతూ, మన మందరము కవిరాజుగారి రచనలను సహృదయంతో అర్థంచేసుకుని వారి ఆశయాలను ఆచరణలో పెట్టడంద్వారా కవిరాజుగారి సిద్ధాంతాలకు న్యాయము కూర్చగలమని, సంఘపురోభివృద్ధికి కారకులము కాగలమని అన్నారు. సంఘము కృతిమ వర్ణాశ్రమాచార శృంఖలాలలో బంధింప

—కొరవ 8-వ పేజీలో

బాపట్ల సబ్ కోర్టులో

O. S. No 64 of 1929 E. P. No. 236 of 1953.

పుప్పులపాటి రామచంద్రరావు వగైరా —డి॥ డిక్రీహోల్డర్సు.
పిసుపాటి వెంకటరమణయ్య వగైరా జెడ్జిమెంటు డెటర్సు.

(1) గుంటూరుజిల్లా, వంగోలు సబ్ డి. యిలాకా, అల్లూరుకొత్తపట్నం గ్రామంలో 2-వ ప్రతివాదికి హక్కుగలిగి దాఖలాయుండబడి వేలము కావలసిన స్థిరాస్తివివరము:- సర్వే నెం. 1680 రు, రూ. 67/- లు శిస్తుగల యె 119-40 సెంట్లులో జాయింటు కుటుంబమునకు హక్కుగల యె 90-00 ట్లలో 2-వ ప్రతివాదికి హక్కుగల యె 15-00 ట్ల మెట్ట గరువుభూమి. క్రయం రూ. 520/- లు.

Alienation:- (1) నెం. 1080 రు, యె 30-00 ట్లు [రూ] పొన్నూరు పెదమాట్ల వగైరాభూమి [ద] యుగ్గుభూమి 25-10-1944 తేదిన రూ. 1500/- లకు పి. వి. రమణయ్య వగైరాలవల్ల యాకోబ్ మొహిద్దీనుకు విక్రయం.

షరా:- డిక్రీమొత్తాలు అస్తిమీద రాజీనామా డిక్రీ Clause 10 ప్రకారము నిర్ణయిన తార్ఖు దాటా రాజిలచేసినుండి అమలులోనికి వచ్చినందున దావాదర్మిలా చేయబడిన అన్యాక్రాంతములకు యేలము కావలసిన అస్తి లోబడనక్కరలేదు.

(2) నెల్లూరు జిల్లా, అల్లూరు సబ్ డి. యిలాకా, కావలి D. M. C. గర్జిగుంట గ్రామములో 2-వ ప్రతివాదికి హక్కుగలిగి డిక్రీప్రకారము దాఖలాయుండబడి యేలము కావలసిన స్థిరాస్తి వివరము:-

ఫైనల్ డిక్రీ ఐటం:	ఐటం నెంబరు	డి॥ నెం:	శిస్తు	విస్తీర్ణం	కిమ్మతు
259	1	207	19-8-0	యె 4—61 ట్లు	రూ. 350/- లు.
260	2	208	13-8-0	యె 3—13 ట్లు	రూ. 300/- లు.
261	3	209	19-2-0	యె 4—25 ట్లు	రూ. 360/- లు.
262	4	210	19-6-0	యె 4—27 ట్లు	రూ. 360/- లు.
263	5	211	13-4-0	యె 2—71 ట్లు	రూ. 300/- లు.
264	6	212	27-8-0	యె 6—32 ట్లు	రూ. 600/- లు.
265	7	213	18-8-0	యె 3—98 ట్లు	రూ. 400/- లు.

2-వ ప్రతివాదికి ఫైనల్ డిక్రీప్రకారము హక్కుగల మాగాణిభూమి.

—యేలము వాయిదా 11-3-63 తేది.

—అన్నపరెడ్డి శ్రీరాములు - డి॥ డి॥ హో॥ అడ్వకేటు.

పల్లెలు

* "ఆత్మకూరు తాలూకాను అమెరికా చేయాలనే ప్రయత్నం"-కొరిమెర్లసభ
* పంచాయతీ అధ్యక్షుని భార్యకు శిక్ష
* బొమ్మిరెడ్డిపల్లెలో 144 వ సెక్షన్

కొరిమెర్ల హాస్టలు

ఆత్మకూరుతాలూకా కొరిమెర్ల గవర్నమెంటు సోషల్ వెల్ఫేర్ హైస్కూల్ కు అనుబంధంగా నెలకొల్పబడిన హాస్టలుకు, కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్, గత 20 తేది ప్రారంభోత్సవం జరిపారు. శాసన సభ్యుడు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ హాస్టలు కృషిలో శ్రీ వి. రమణయ్యనాయుడ్జి, సహాయంలో శ్రీ సంజీవరెడ్డిని అభినందిస్తూ, శ్రీ రాజగోపాల్, పెండ్లిఅయితే స్త్రీకి విద్య అనవసరమనే అభిప్రాయం పొరపాటని, స్త్రీలు విద్యావంతులైతే ఆత్మగౌరవంతో జీవించు టకవకాశ ముంటుందని వెలిబుచ్చి, ఈ హాస్టలు నెలకొలబడిన దాతలకు దక్కగా ఉపయోగ పడగలదని ఆశిస్తున్నానన్నారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి ఉపన్యసిస్తూ బాలికలకు హాస్టలు ఏర్పడగానే సరిపోలేదని, అందులోని బాలికలను సర్చిలవతులుగా చేయవలసిన బాధ్యత గ్రామస్థులదని ఉద్ఘాటించారు. కొరిమెర్ల అదృష్టం చేసుకొన్న గ్రామమని; గ్రామస్థుల ప్రయత్నము, సహకారం లేకుండానే యిక్కడ ఒక హైస్కూలు ఏర్పడిందని, ప్రభుత్వం యింత సహాయం చేస్తున్నప్పుడు పాఠశాలకు, హాస్టలుకు అవసరమైన అద్దె ఇండ్లనైనా సమకూర్చుటకు గ్రామస్థులు సహకరించకపోవడం విచారకరమన్నారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు మంజూరయ్యే హాస్టలుగ్రాంట్లు అన్నీ ఆత్మకూరు తాలూకాకే చెందుతున్నవని, విద్యావిషయకంగానేగాక శ్రీ సంజీవరెడ్డిగారివల్ల ఆత్మకూరు తాలూకా అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. గ్రామాభ్యుదయ కృషిలో కొరిమెర్లవాసుల సహాయ శూన్యతను గర్హించారు.

—కొరవ 11 వ పేజీలో

దైవ నిర్ణయం

రూర్కేలా వద్ద ఒకగనిలో పని చేస్తున్న కార్మికునికి వక్షస్థలంలో 7 అడుగుల పొడవుగల గడ్డపార గుచ్చుకొని యిటు మూరెడుగులు, అటు మూరెడుగులు వెలికి పొడుచుకునివచ్చింది. దానివల్ల అతని ఊపిరితిత్తి చీల్చుకొని పోయింది; మూడు ప్రక్క ఎముకలు విరిగిపోయినవి. ఈ స్థితిలోవున్న ఆ కార్మికుని రూర్కేలా ఇస్పాత్ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు బ్రతికించారు. ఇంత ప్రమాదానికి గురియైనవ్యక్తి బ్రతకడం దైవనిర్ణయం కాకుంటే మరేమిటి?

వాకాడు సంస్థల పవిత్రసేవ

కేంద్ర ఉపమంత్రి బి. ఎస్. మూర్తి ప్రశంస

గూడూరులో మైనింగు కాలేజి స్థాపనావశ్యకతనుగూర్చి కోట సమితి అధ్యక్షుని వివరణ:పాలిటెక్నిక్ కోరమని మంత్రి సూచన

కేంద్ర సమాజ వికాస, సహకారశాఖల ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి గత 28 తేది గూడూరువిచ్చేసి, కడివేడు, కోట, వాకాడు సందర్శించారు. డాక్టరు రాజేంద్రప్రసాద్ ఆకస్మిక మరణంవల్ల 1 వ తేది వున్న కార్యక్రమాలను రద్దుచేసుకున్నారు.

28 తేది గూడూరు స్టేషనులో శ్రీ మూర్తిగారికి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, గూడూరుసమితి అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి, వాకాడు సేవాసంస్థల సారధి శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చారు.



కడివేడు

శ్రీ బి. ఎస్. మూర్తి కడివేడుకురాగానే కోటసమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పంచాయతీఅధ్యక్షుడు శ్రీ యచవరపు వెంకురెడ్డిగారలు స్వాగతమిచ్చారు.

శ్రీ మూర్తి పిల్లలపార్కుకు, గ్రామసహాయకుల శిక్షణశిబిరానికి ప్రారంభోత్సవాలు గావించారు. ఈ సందర్భంలో శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గూడూరులో మైనింగు మరియు మెటలర్జికల్ కాలేజి స్థాపనావశ్యకతనుగూర్చి వివరించారు. హైవేస్ రోడ్లకంటే సమితిరోడ్లే ఎంతో మెరుగని, హైవేస్ రోడ్లను పరిషత్తుకో, సమితులకో అప్పగించడం బాగుంటుందని సూచించారు. సమాజవికాసకేంద్రాలకు ఐదేళ్ళకిచ్చే 12 లక్షలు సంవత్సరవారీగా ప్రకారం ఏసంవత్సరానికాసంవత్సరం కాకుండా, అంతా అభిరుచనవస్తున్నదని, దానివల్ల సమగ్రంగా ఖర్చుపెట్టుటకు వీలులేకుండాపోతున్నదని చెప్పారు. పంచాయతీఅధ్యక్షుడు శ్రీ వెంకురెడ్డి మామిడి కాల్వస్కీము అమలుజరుగనిదే తమ గ్రామాల వ్యవసాయాభివృద్ధి సాధ్యంగాదని, ఆ స్కీమును వెంటనే అమలుజరుపవలసిందిగాకోరారు. శ్రీ చంద్రశేఖరరెడ్డి గ్రామసహాయక శిక్షణశిబిర పుద్దేశ్యాలను వివరించారు.

శ్రీ బి. ఎస్. మూర్తిగారు జవాబుచెప్తూ గూడూరులో కళాశాల బదులు పాలిటెక్నిక్ ను కోరితే మంచిదని, దానికి ప్రజలు 5 లక్షలు సేకరిస్తే, ప్రభుత్వం 15 లక్షలిస్తుందని సూచించారు. నల్లపరెడ్డి సోదరద్వయం సమాజవికాసానికి చేస్తున్న సేవను ప్రస్తుతించారు.

వాకాడు

హరిజనవిద్యార్థి వసతిగృహాలు, విద్యాసంస్థల సమీపంలో శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, వారి సోదరులు తమతల్లి శ్రీమతి సీతమ్మ స్మృతిచిహ్నంగా నిర్మించిన "కాగూరు విజ్ఞాన మందిరము"నకు శ్రీ బి. ఎస్. మూర్తి ప్రవేశోత్సవం జరిపారు. హైస్కూలు, ట్రెయినింగు స్కూలు, హాస్టళ్ళు, యానాదికాలనీ సందర్శించారు.

స్వర్గీయ సీతమ్మ పేరనే నిర్మించబడిన పది పడకలుగల బాలుర వైద్యశాల

—కొరవ 12.వ పేజీలో

ఆదివారంనాడు పదివేలమంది ప్రజలను ఆకర్షించినకనుపర్తిపాడుసుబ్రహ్మణ్యుడు

ఈ సంఘటన సత్యమా? భ్రమా? స్థలభోగమా?

కనుపర్తిపాడులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని మహాత్మ్యంగా పేర్కొనబడుతున్న సంఘటన జరిగి నేటికి సరిగా ఒక మాసమైనది. ఈఅద్భుతఆశ్చర్యకరవార్తజిల్లాలో వ్యాపించేకొలది అచ్చటకువస్తున్న యాత్రికుల సంఖ్య పండుల వేలుగా పెరిగిపోతున్నది.

కనుపర్తిపాడు రోడ్డులో నాల్గవమైలు వద్ద ఒక ఇనుప రోడ్డురోలర్ వున్నది. సుబ్రహ్మణ్యస్వామి బాలుని రూపంలో మొదట కాల్పొనివుండినదని దానిమీదనే సంటారు. అందువల్లనే అచ్చటకొచ్చే భక్తులందరూ పుష్ప పత్రితో ఆ రోడ్డురోలర్ ను గూడా పూజిస్తున్నారు, దానికి మ్రొక్కుతున్నారు.

ఈ రోడ్డు రోలర్ కు పందగజాలలోపుగానే వుంటుంది, దాను సుబ్రహ్మణ్యేశ్వరుడననిచెప్పి, బాలుడు పాముగామారి దొల్చినపుట్ట.చెట్టుపొదలతోకప్పబడివుండిన ఆ పుట్ట అవన్నీ తొలగించబడి ఇప్పుడు శుభ్రంగావున్నది.పుట్టపై విశాలమైన పందిరి నిర్మించబడింది. చుట్టూ వెదుర్లతో కంచె కట్టబడింది.భక్తులు వరుసగాపోయి దర్శనం గావించుకొనుటకు అనువుగా క్యూ ఏర్పాట్లు గావింపబడినవి.

ప్రేమపిశాచి!

అన్నదమ్ములిద్దరు ఒకే యువతిని ప్రేమించి పెండ్లిచేసుకోవాలను కున్నారు. అది ఆ అమ్మాయికి పెద్ద చిక్కయినది.ఎవరిన్నిగ్రహించటమో తేల్చుకొనుటకు ఆమె ఒక పరీక్ష నిర్ణయించింది. ద్వంద్వ యుద్ధంలో మీలో ఎవరుగెలిస్తే వారిని వివాహం చేసుకోగలనని చెప్పింది. దానికి గుడ్డిప్రేమికులైన ఆ అన్నదమ్ములిద్దరూ తలలూపారు. కడకు, అన్న తమ్ముణ్ణి చంపాడు. విజయలక్ష్మి అతన్ని వరించిందిగాని వధువు అతనికిదక్కలేదు. కడకు అతనికి లభించింది ఆమె ప్రేమగాదు;జైల్శిక్ష!

అన్నతమ్ముల పోరాటాన్ని, అందులో తమ్ముని చావును—సినిమా చూస్తున్నట్లు చూస్తూ కూర్చున్నదట ఆ యువతి. ఆమె స్త్రీగాదు, ఆ సోదరులపాలిటి పిశాచి!

ఈ సంఘటన పశ్చిమ పాకిస్తాన్ లోని ఒక గ్రామంలో జరిగింది.

కని, ఆదివారాలు ముఖ్యమైన దినాలు. ఈ వింతను—కాదు, మహాత్మ్యాన్ని—చూచుటకు మొన్న ఆదివారం ఆ ప్రదేశానికి పోయివచ్చాము. నెల్లూరులో బయలుదేరినది మొదలు కనుపర్తిపాడు సుబ్రహ్మణ్యక్షేత్రంవరకు ఆరోడ్డంతా పచ్చేపోయే యాత్రికులతో జనప్రవాహంగా వున్నది. నెల్లూరులోని జట్కాలు, రిక్షాలు, టాక్సీలు అన్నీ ఆరోజు ఆరోడ్డునే నడిచాయి. రెండు మూడు వ్యానులు, బస్సులు నిర్విరామంగా నెల్లూరునుండి జనాన్ని చేర్చుతునే వుండినవి. ఇక, కిరస్సాన మాటరించి, కాయ కర్పూరం పండు పువ్వు చేతబట్టుకొని నిష్ఠగా కాలినడకన పోయేవారిసంఖ్య ఎంతైనదీ చెప్పలేము. దగ్గరగావున్న నెల్లూరు తాలూకావాసులేగాదు, అరవైమూడుమైళ్ళనుండిగూడా ఈ ప్రభావాన్ని తిలకించుటకు పెద్దలంద్దకు గూళ్ళుకట్టుకొని వచ్చినవారు, మూటముళ్ళతో అరుదెంచినవారు అంతా ఇంతమందిగాదు. అదొక తిరునాళ్ళు, కాదు- పెంత మేళావలె కనుపించింది.

పుట్టవున్న ప్రదేశం ఆదివారంనాడు ఒకపెద్ద పట్టణమైంది. దానావ యూరై అంగళ్లుగూడా వెలిసాయి. సుబ్రహ్మణ్యుడు

—కొరవ 11.వ పేజీలో

అధిక పంటకు - భూమి సత్తువకు

**** మెల్లవ్వాడూ ****

పార్రీ కం... పెనీ వారి

సూపర్ ... టోఁజాసూపర్

అమోనియా... అధికముగా

ఫా... వాడండి.

— ఏజంట్లు —

డిస్ట్రిబ్యూ...

నెల్లూరు - ది ఆంధ్రా ఫెర్టిలైజర్ కంపెనీ,

కో... - ది ఆంధ్రా ఫెర్టిలైజర్ కంపెనీ,

కో... - ది ఆంధ్రా ఫెర్టిలైజర్ కంపెనీ,

... సరసింగరావుపేట (సబ్ డీలరు)

దంపూరి పెంచలరెడ్డిగారు.

గ్రామ్సు : భారత్ * టెలిఫోన్ : 44

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

* రెడ్డీస్ కాఫీపొడి

* భారత్ వక్కపొడి

పేరు - ప్రఖ్యాతి చెందినవి.

: విక్రేతలు :

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెనీ

ట్రంకు రోడ్డు—కావలి

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

డాక్టరు గోపాలరెడ్డి

కేంద్ర రేడియో సమాచారశాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు 10 తేది ఉ. 11-35 గంటలకు మద్రాసు చేరి, ఆరోజు సాయంకాలం, 'గుండమ్మ కథ'తో నూరుచిత్రాల నటనను పూర్తి చేసిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారికి విజయావారు చేసే సన్మానంలో పాల్గొని; 11 తేది ఉ. 10-55 కు బయలుదేరి తిరుచునాపల్లికి పోయి; 12 తేది తంజావూరు జిల్లాలో పర్యటించి; 13 తేది ఉదయం 8 గంటలకు మద్రాసుచేరి, ఆరోజు రాత్రి 10-45 గంటలకు ఢిల్లీకి బయలుదేరి పోయెదరు.

మాగాణి భూములు అమ్మకము

ముత్తుకూరు రోడ్డులో, కాకుపల్లి-మాదరాజుగూడూరులమధ్య 6వ మైలు ప్రాంతములోవున్న, మాగాణిభూములు 25 యకరములు ఒకేప్లాటు, పల్లపుకాల్వ పాటుదల; రెండుకార్లు పండు భూము లు విక్రయించబడును.

వివరములకు:- పుచ్చలపల్లి వెంకటరత్నం, C/o మండాజ్జుల రామస్వామిశర్మ, పొగతోట — నెల్లూరు.

దేవస్థానం పనులకు టెండరు నోటీసు

నెల్లూరు తాలూకా రేబాలు గ్రామంలో వేంచేసియుండు శ్రీ చెన్నకేశవ - సీతారామ దేవస్థానం తాలూకా క్రింది రిపేరు పనులు చేయుటకు 1-4-63 తేదీన టెండర్లు తీసుకోబడును.

— పనులు —

(1) దేవస్థానము ఆవరణము లోపల యుండు అంజనేయస్వామి దేవస్థానము గోపురము పాతపూత తీసివేసి క్రొత్తగా సిమెంటుపూత వేయుట - అల్యూమినియం రంగు వేయుట వగైరా దేవస్థానమునకు తలుపులు వగైరాలు అమర్చుట.

(2) చెన్నకేశవ స్వామి దేవస్థానము గోపురము పాతపూతపని తీసివేసి క్రొత్తపూత సిమెంటు వేయడము - అల్యూమినము పెయింటురంగు వేయుట - గర్భాలయ ముందుభాగములో తలుపులు అమర్చుట - మూలవిరాటుపైన పెయింటింగు వేయుట - దేవాలయములోపల అల్యూమినము రంగువేయుట - దేవస్థానము అగ్ని భాగములో మట్టము చేయుట వగైరా పనులు చేయుట.

—శాంక్షను అమౌంటు రూ. 9500/- లు.

వివరములు:- పై దేవస్థానము ట్రస్టీ గారివలన పొందవచ్చును.

—అల్లూరు శేషారెడ్డి - ట్రస్టీ.
దేవస్థానం ఆఫీసు.

జాయింటు కలెక్టరు బదలీ — రాఘవయ్య ప్రకటన

జాయింటు కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరరాజుగారి బదలీసందర్భంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఈ ప్రకటన గావిస్తున్నారు.

"శ్రీ శంకరరాజుగారు నెల్లూరుజిల్లానుండి బదలీకావడం ఢిల్లీ అదృష్టము; మన దురదృష్టము. కాఠిన్యాన్ని కనుపరచని న్యాయము, అడంబరం ఎరుగని అధికారము, 'కాను' అనుటకుబదులు 'అవును' అందామనే నైజము - వీరి సుగుణరాశికి పెట్టని అకరణాలు. అమీరుకు, గరీబుకు వీరి దృష్టిలో ఒకటే ఎత్తు. స్తోత్రం చేయడంగాని, చేయించుకోడంగాని ఎరుగరు. పరాయివాని మంచిసీరునువైతం ముట్టడం వారి అలవాటుగాదు. ఇటువంటి పుత్తమ శ్రేణి ఉద్యోగులు ఈ కాలంలో కలికానికి గూడా కరువే"

శ్రీ శంకరరాజు ఇంకా రిలీవ్ కాలేదు.

నెల్లూరు తాసిల్దారు

నెల్లూరుతాసిల్దారు శ్రీఆర్. కృష్ణమూర్తి అయ్యర్ ప్రమోషన్‌లో నూజివీడు రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగా నియమించబడి, 28 తేది చార్జియిచ్చిగూడా పోయారు.

శ్రీ కృష్ణమూర్తి నెల్లూరు తాసిల్దారుగా సరసంగా, సమర్థవంతంగా వ్యవహరించారని చెప్పవలసివుంటుంది. ముఖ్యంగా గత సంవత్సరం శిస్తు బకాయిల వసూళ్ళలో రైతులను నొప్పించకుండా, పున్నతాధికార్ల నుండి మాటపెట్టుకోకుండా, అందరికంటే ఎక్కువగా వసూలుచేసి, అందరి ప్రశంసలకు పాత్రమైనారు. వారి అకృషే నేటి వారి అభివృద్ధికి దోహదకారియైనది. శ్రీ కృష్ణమూర్తిగారి అభ్యున్నతికి ఆనందిస్తూ, వారినభినందిస్తున్నాము.

రేగుంటపాడు కేసు

గత 5 తేది రాత్రి రేగుంటపాడులో కవి శ్రీ కిదారెడ్డిపై జరిగిన దౌర్జన్యానికి సంబంధించి, స్థానిక కమ్యూనిస్టులైన శ్రీయుతులు గునుపాటి రామచంద్రారెడ్డి, గునుపాటి గోపాలరెడ్డి, దీకిరెడ్డి ఆదిశేషారెడ్డి, స్వర్ణ శ్యామ్యూల్ గారలమీద; ఐ.పి. క్రా. 342, 323, 355, 506 పార్టు II, ఐ. పి. కో. 34 సెక్షన్లక్రింద, కావలి అడిషనల్ జిల్లామునిసిప్ మేజిస్ట్రేటు కోర్టులో, 4 తేది ఛార్జిషీటు దాఖలు చేయబడినట్లు తెలుస్తున్నది.

ఇందులో మొదటి ముగ్గురిమీద ఐ. పి. కో. 110-ఇ సెక్షనుక్రింద వేరొక కేసు పెట్టబడినవిషయం పాఠకులకు తెలిసినదే.

జిల్లాలో కలరా

2 తేదితో అంతమైనవారంలో ఆత్మకూరు తాలూకాలో 4 గురికి ఇద్దరు, కోవూరు తాలూకాలో ముగ్గురికి ముగ్గురు —మొత్తం 5మంది కలరావల్ల మరణించారు.

నెల్లూరుటవునులో ఈవారంలో కలరా కేసులులేవు.

రోటరీక్లబ్బు

గత 27 తేది శ్రీ జి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన రోటరీసమావేశంలో, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు పురస్కరిస్తూ, ప్రాచీన నవీన భావసంఘర్షణ జరుగుతున్నవేళ, విద్యావంతులు ప్రాచీన భారతీయగ్రంథాలను కూలంకషంగా, విమర్శనాదృష్టితో చదివి, అంధ్రకళామతల్లికి మెరుగులుదిద్దాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు రచించిన తెలుగు పుటల రామాయణం విమర్శనాత్మకంగా వున్నదని, అటువంటిగ్రంథాలు వెలుగులోకివచ్చుటకు సాహిత్యప్రియులు చేయూతనివ్వాలనికోరారు.

శ్రీ పైడా సుబ్బరామయ్యశెట్టి వందన సమర్పణంగావించారు.

మునిసిపల్ కౌన్సిల్

నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు సమావేశం గత 28 తేది చేర్మెన్ శ్రీ పేరూరు లక్ష్మణగుప్తగారి అధ్యక్షతన జరిగింది.

జిల్లాకోర్టునుండి సంతపేట మార్కెట్ వరకు కాంక్రీటురోడ్డు నిర్మించుటకయ్యే 2 లక్షలలో నాల్గవ వంతును భరించుటకు సమ్మతిస్తూ; మూలపేట ఆయుర్వేద ఆస్పత్రి భవననిర్మాణానికి రూ28,000లుమంజూరు చేస్తూ; స్టోన్‌హౌస్‌పేటలో మూడు తరగతుల ఏర్పాటుకు శ్రీమతి పెనెల సుబ్బరత్నమ్మ యిచ్చిన రూ 1,500 ల విరాళాన్ని కృతజ్ఞతతో స్వీకరిస్తూ; టౌన్‌హాలు నిర్వాహక సంఘానికి కౌన్సిలు ప్రతినిధిగా శ్రీ యస్. కె. వేలుగారిని ఎన్నుకుంటూ వివాద రహితంగా, ఏకగ్రీవంగా తీర్మానించబడినవి.

దాదాపు అరగంటకుపైగా వాగ్యుద్ధాన్ని, కల్గించి అధికార తీర్మానాన్ని తల్లక్రిందులు చేసిన అంశం —స్టోన్ హౌస్ పేట మార్కెట్ లీజు విషయం. గత సంవత్సరం రూ. 7,655 లు రాగా, ఈ సంవత్సరం రూ. 3,500 ల రూపాయలకే — 4 వేల రూపాయల నష్టంతో — శ్రీ విల్లా రామయ్యకు ఇవ్వడం అన్యాయమని ప్రతిపక్ష ముఖ్యులు శ్రీ వి. అనంతరామయ్య ఆక్షేపించారు. దానినిబట్టిగా వేలం వేయవలసిందని శ్రీ పుట్టా బలరామరెడ్డిగూడా వాదించారు. కాని, కాంగ్రెస్ పార్టీకే చెందిన శ్రీ పత్తి నరసింహం, ఆర్. సి. చెంగయ్యగారలు దానిని ప్రతిఘటిస్తూ, ఆ సమస్యపై ఓటింగు తీసుకోమన్నారు. చేర్మెన్ శ్రీ లక్ష్మణగుప్త ఓటింగు పెట్టకుండా, తిరిగా వేలం జరుపుటకే నిర్ణయించుటద్వారా, సమయోచితంగా పార్టీ చీలికను నివారించారు.

కపాడిపాలెంలో తాను ప్రతిపాదించి, ఇంజనీరుచే ఆమోదించబడిన కుళాయివిషయంలో, ఛేర్మెన్ తనిఖీచేయాలనుటను శ్రీ ఆర్. దేవదానం (కాంగ్రెస్) ఆక్షేపించారు. యానాదిపాలెంలో నాల్గుకుళాయిలు వేయాలనే తన ప్రతిపాదనను వాయిదా వేసినందుకు శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి తన అసంతృప్తిని ప్రకటించారు.

మొత్తానికి కాంగ్రెస్‌పార్టీలో ఐక్యత పూర్తిగా లోపించినట్లే కనబడుతుంది. పార్టీనిర్ణయాలు కౌన్సిల్‌లో అమలుజరగడములేదు. ఉదాహరణకు: స్టోన్‌హౌస్ పేట మార్కెట్‌లీజు పార్టీలో అమోదింపబడింది, కాని కౌన్సిల్‌లో వ్యతిరేకంగా నిర్ణయించబడింది; అజెండాలోని కొన్ని అంశాలు మరు సమావేశానికి వాయిదా వేయునట్లు నిర్ణయించబడిందిగాని, కొగ్రి అలోపాత్రం, కాంగ్రెస్‌కౌన్సిలర్ ఆక్షేపిస్తున్నా, తద్విరుద్ధంగా జరిగింది. శ్రీమతి రాజ్యలక్ష్మిగారుకోరిన ఒకఅంశం ముందు వాయిదావేయుటకు నిర్ణయించడం, తర్వాత దానిని అమోదించడం జరిగింది. ఉమ్మడి ముగావున్నది పార్టీ కట్టుబాటు! అంతమాత్రానికి పార్టీసమావేశాలు, నిర్ణయాలు ఎందుకు?

కామాటిపీధిలో కుళాయి యేర్పాటుకు ఛేర్మెన్ స్థలం నిర్ణయించారు. ఆ ప్రకారం నిర్మాణం జరుగుతుండగా ఒకవ్యక్తి దానికి అడ్డుపడి, వేసినదానిని పూడబెరికాడు. దానిపై ఎలాంటిచర్యాలేదు. ఇది ఛేర్మెన్ సలహామీదనేజరిగింది అనే సందేహం కొందరు కౌన్సిలర్లలో లేకపోలేదు. ఇంత విచిత్రంగా, ప్రతిష్ఠాకరంగా రూపొందుతున్నది మునిసిపల్ పాలన!

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు పుట్టి రూ.	370-00
క్రొత్తవి „	310-00
జి. బి.	325-00

నెల్లూరుపై బడ్జెట్ ప్రభావం

సిగరెట్లు, కిరోసిన్ ధరలు పెరుగుదల

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌గారి క్రొత్తపన్నుల ప్రభావం,నెల్లూరుటవునుమీద ఏ విధంగా వున్నది పరిశీలిస్తే సిగరెట్లు, పెట్రోలు, కిరోసిన్ ధరలుమాత్రం బాగా పెరిగినట్లు తెలుస్తున్నది.

ఈ పన్నులకు ముందు రూ 1-00 లు అమ్ముతుండిన గోల్డ్‌ఫ్లేక్ ఈనాడు రూ 1-25; రూ 0-50 లు అమ్ముతుండిన విల్సు రూ 0-60 లు; 30 న. పై. అమ్ముతుండిన బర్కిలీ, సిజర్సు రూ 0-35 లు; రూ 0-20 లు వుండిన నెం.10 రూ 0-25లు; 0-15 న. పై వుండిన చార్మినార్ 18 న.పై; అమ్మబడుతున్నది. పాసింగ్‌షో, నేషనల్ గోల్డుఫ్లేక్, లండన్ నేవికట్‌ల ధరలలో మార్పులేదు. పెంచబడిన పన్నుల ప్రకారం గోల్డుఫ్లేక్‌వంటి మంచిరకాలకు 10 సిగరెట్ల ప్యాకెట్‌కు 9 న.పై., వరిము రకాలకు 100 ప్యాకెట్లకు 70 న. పై. పెరగవలసివుంది. బడ్జెట్‌కు ముందునుండి వర్తెలలోని వ్యాపారులకు మామూలుగా యిచ్చే కోటాకూడా యివ్వకుండా నిలిపివేయడం జరిగినట్లుంది. బర్కిలీవంటి సిగరెట్లకు గూడా కఱవు ఏర్పడింది. వీటిమీద పన్ను ఎంత పెరిగితే, కఱవు ఎంత ఎక్కువగా ఏర్పడితే అంతమంచిదనుకోండి!

2 తేది ముందువరకు లీటరు 72 న.పై. అమ్ముతుండిన పెట్రోలు 84 న. పై. లకు; 63 న. పై. లున్న డీసిల్‌ఆయిల్ 75 న.పై. లకు; 32 న. పై. లుండిన కిరోసిన్ 45 న. పై. లకు పెరిగింది. చిల్లరగా 0-25 న. పై. లుండిన సీసా కిరోసిన్ ధర ఈనాడు 0-37 న. పై.

కాఫీ మీద 20 శాతం పన్నుబడినా, స్థానికంగా కాఫీపొడి ధర ఇప్పటికి ఏ మాత్రం పెరుగలేదు. గింజల కొనుగోలులోనే మార్జిన్ వుంటుందని, అందువల్ల కాఫీపొడి ధర పెంచవలసిన అవసరం లేదని కాఫీపొడి వ్యాపారులు చెప్తున్నారు. నబ్బులు తయారుకు కంపెనీలు రూ 0-20 లు పెంచినవటగాని, ఇప్పటిమాత్రం వాటి ధర పెరగలేదు. పౌడర్లు, స్నోలు వంటి సువాసన ద్రవ్యాల ధరలు ఇప్పటికి పెరగలేదు, ముందునంగతి చూడవలసి వున్నది.

బడ్జెటు ప్రభావం క్రొత్తగా జీవితావసర వస్తువులమీద ఏమివున్నట్లులేదు. అంతకు ముందే అవి ఆకాశాన్ని తాకినవిగదా!

—మా. వి.

శ్రేయోభివృద్ధి "ధర్మనిధి" లాటరీలు

ఈ తరుణం విడిచిపెట్టకు! త్వరపడండి!! గెలవండి!!!

మొదటి ప్రైజు : రూ. 1,25,000 లు.

కె.సి. చారిటీస్‌ఫండ్ .14వ కె.సి. రాఫిల్ డ్రా 24-3-63

టిక్కెట్టు ఒకటి రూ. 1/-; 13 టిక్కెట్లు రూ. 12/- లు

ఫ్రీ పెయిడ్ టిక్కెట్లు అజెంటు అనుమతించిన 15-3-63 తేది వరకు మాత్రమే మా ద్వారా పొందగలరు.

	టిక్కెట్టు	ముగింపుతేది	డ్రా తేది
కెంజర్ స్టేట్	రూ. 2-15	12-3-63	27-3-63.
D.B. చారిటీస్ ఫండ్	రూ. 2-00	10-4-63	30-4-63.

ఇతర సంస్థల లాటరీటిక్కెట్లు పొందగలరు.

పోస్టుద్వారా టిక్కెట్లకు మనియార్డరు పంపుడు.

N. V. ఆచారి, (టౌన్‌హాలువద్ద) నెల్లూరు.

గూడూరు హత్యానేరంలో ఉరిశిక్ష

27-12-62 తేది రాత్రి గూడూరు మునిసిపల్ ఆఫీసుసమీపంలో జరిగిన 23 ఏండ్ల వైశ్య యువకుడు వాకాటి రమణయ్య హత్యకు సంబంధించి, అనం చేరయ్య మీద మోపబడిన నేరాన్ని, అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ వి. శ్రీనివాసరావుగారు విచారించి, ముద్దాయికి ఉరిశిక్ష విధిస్తూ ఈరోజు (8 తేది) తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్‌కు శ్రీ కొండా రామచంద్రారెడ్డి, ముద్దాయికి శ్రీ సి. శ్రీనివాసులు వాదించారు.

పోస్టాఫీసులో రూ 6,230 మాయం!

నెల్లూరు పెద్దపోస్టాఫీసు ఖజానాలో రూ 6,230 ల రొక్కం లోటు ఏర్పడినట్లు 4 తేది కనుగొనబడింది.

పోస్టాఫీసు ట్రెజరీ గుమస్తాగా ప్రస్తుతం పనిచేస్తున్న వి.ప్రకాశకరరావుబదులు మరొకరు నియమింపబడి, అతను చార్జీ తీసుకొనవలసిరాగా, ప్రకాశకరరావు కొద్దిసేపటిలో రాగలనని చెప్పి తాళాముతోసహా 2 తేది సాయంకాలం పరారైనాడని, పోస్టుమాస్టరు ఆ విషయం పోస్టల్ సూపరింటెండెంటుకు, పోలీసుకుగూడా రిపోర్టుచేసాడని, పోస్టల్ సూపరింటెండెంటు వచ్చి లెక్కలు తనిఖీచేయగా షుమారు 23వేలరూపాయలు నిల్వవుండవలసినట్లు తేలిందని; పరారైన ప్రకాశకరరావు 4 తేది పోస్టల్ సూపరింటెండెంటువద్దకువెళ్లి క్షమాపణ చెప్పుకొన్నాడని, వారు అతనితోటి పోస్టాఫీసుకు వచ్చి డబ్బు లెక్కచూడగా రూ 6,230 లు లోటు ఏర్పడివుండినదని తెలుస్తున్నది. 1 తేది సెలవుఅయి, 2 తేది లావాదేవీలు ఎక్కువగా వుండినందున, ఆమొత్తం పోయినట్లు ప్రకాశకరరావు స్టేట్‌మెంటు యిచ్చాడని, నాలుగురోజులలోగా ఆ మొత్తాన్ని కట్టివేయగలనని హామీ యిచ్చాడని తెలుస్తున్నది. ప్రకాశకరరావు నస్పెన్షన్‌లో పెట్టబడినాడట.

ఇది ఒక్కరోజు జరిగిన వ్యవహారంగా కనబడదు. ఇంతకాలం బయటపడకుండా సర్దుబాటుచేసుకుంటుండిన ప్రకాశకరరావు సమర్థతను కొనియాడవలెనో, ఇంతకాలం కనుగొనలేకపోయిన పై అధికార్లను నిందించవలెనో తెలియకున్నది.

ప్రస్తుతం పోస్టుమాస్టరుగా వున్నవారు ధర్మరాజువంటి సాధుస్వభావులని దయార్ద్రహృదయులని, నిజాయితీపరులని, అంటారు. అంతటి మంచివారుగాకుంటే ప్రకాశకరరావులాటివాళ్ళు ఇలాంటిపనులు ఎట్లా చేయగలుగులారు? —మా. వి.

వివాహం

రాపూరు తాసిల్దారు శ్రీ వి.వి. సుబ్బయ్య నాయుడు తనకుమార్తె సౌభాగ్యవతి సులోచనను; కాంగ్రెసువాసి, హైదరాబాదులో ఎలక్ట్రికల్ సూపర్వైజరుగా పనిచేస్తున్న శ్రీ పూలంబేటి దశరథరామయ్యకిచ్చి, గత 27 తేది రాపూరులో వివాహం జరిపారు.

ఇంతకుముందు రాపూరుతాసిల్దార్ల ఇండ్ల ఒకటిరెండువివాహాలనుజూచిన స్థానిక పెద్దలకు శ్రీ సుబ్బయ్యనాయుడు నేటికిగూడాటీరు వెల్లించడం, ఏ రూపంలోనూ కానీ వస్తువుగూడా కానుకగా తీసుకోకపోవడం అనాధారణంగా, ఆశ్చర్యకరంగా తోచింది. శ్రీ సుబ్బయ్యనాయుడు నిజాయితీకి మా అభినందనలు.

చావులు

ఇంజనీరింగు విద్యార్థి సుధాకరరెడ్డి

చిత్ర నిర్మాత శ్రీ పొన్నలూరు వసంతకుమార రెడ్డి కుమారుడు సుధాకరరెడ్డి, మైసూరు రాష్ట్రంలోని మణిపాల్‌లో జలగండంలో చిక్కుకొని గత 21 తేది దుర్మరణంపాలైనట్లు తెలుస్తున్నది. సుధాకర రెడ్డి అచ్చట కళాశాలలో ఇంజనీరింగు రెండవసంవత్సరం చదువుతున్నాడు. వయస్సు 18 సంవత్సరాలు. ఆరోజు ఉతక్తై ప్రక్కనున్న నదికి పోయాడని, అందులో చిక్కుకొని మరణించాడని తెలుస్తున్నది. అతని అంత్యక్రియలు అచ్చటే జరిగినవట.

ఇటీవల కర్నూలులో వైద్యవిద్య నభ్యసిస్తుండిన శ్రీ ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం కుమారుడు-ఇవిధమైనప్రమాదంలోనేమరణించాడు. తక్కిన విద్యార్థులయినా జాగరూకతతో వుండ వలెననుటకు ఇటీవల వరుసగా జరిగిన ఈరెండు దుస్సంఘటనలు హెచ్చరికగా వుండగలవు.

పాపం! శ్రీ వసంతకుమార్ రెడ్డికి ఇన్ని విధాల దుర్దినాలుగా వున్నట్లున్నది. చేతికందివచ్చిన తనయుని కోల్పోయిన శ్రీ వసంతకుమారరెడ్డికి, వారి కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

బస్సుక్రింద తలదూర్చి ఆత్మహత్య

6 తేది సాయంకాలం నెల్లూరులోని మద్రాసు బస్టాండులో నవీరియా వారి పి. పి. యస్. 1513 బస్సు బయలుదేరగనే, దాని వెనుక చక్రాలక్రింద అకస్మాత్తుగా తలపెట్టి, కలగందల రామయ్య అను 35 సంవత్సరాల యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు.

ఈ రామయ్య ఆ బస్టాండులో కూలీగా వుంటూ, బస్‌వాళ్లవద్ద చాల నమ్మకంగా వ్యవహరిస్తూ, కొంతడబ్బు నిల్వచేసుకొని, భార్యాబిడ్డలతో సుఖంగా జీవనం చేస్తుండినాడని; కాని ఇటీవల త్రాగుడుకు అలవాటుపడి, తనవద్దవున్న ధనాన్నేగాక, స్టాండులో నమ్మకాన్నిగూడా కోల్పోయి, చిన్నచిన్న దొంగతనాలకుగూడా అలవాటుపడి, అందరిచేత ఛీదరింపబడుతూ, జీవితంమీద రోసి వుండినాడని, ఆరోజు వుదయం ఒకలారీ క్రిందపడి ఆత్మహత్య చేసుకోబోయాడని, అది అప్పుడు సాధ్యం గాకపోగా, సాయంకాలం ఈ విధంగా ప్రాణాలు తీసుకున్నాడని తెలుస్తున్నది.

రైళ్ళక్రిందపడి ఆత్మహత్య గావించుకోవడం సర్వసాధారణంగా జరుగుతుంది గాని; బస్‌క్రింద, అందులో స్టాండులోనే జరగడం అసాధారణమైన సంఘటనగా వుంటుంది. ఇందులో ఎవ్వరితప్పు లేనందు వల్లకాబోలు, బస్‌డ్రైవరు అరెస్టుగూడా జరిగినట్లులేదు.

నెల్లూరులో కోడూరు వాసి చావు

నెల్లూరు తాలూకా కోడూరు, నటీవసమైన మండపం వాసి, 40 సంవత్సరాల బ్రాహ్మడు శ్రీ యజ్ఞమూర్తుల చంద్రశేఖరయ్య శవం కుళ్ళినస్థితిలో, క్రొత్తకాలువకు తూర్పుగట్టున ఉయ్యాలకాలువ తూముక్రింద బోర్లపడివుండగా 6 తేది కనుగొనబడింది.

తనభార్య చికిత్సకోసం చంద్రశేఖరయ్య కుటుంబంతో నెల్లూరుకు వచ్చి, బృందావనంలోని తన బంధువుల యింట్లో వుంటుండినాడని, 4 తేది వుదయం కాలకృత్యాలు తీర్చుకొనుటకు ఉయ్యాలకాలువగట్టుకు పోయాడని, ఎంతసేపటికీనా తిరిగిరాలేదని, అప్పటినుండి అతనికొరకు వెతుకుతుండినారని తెలుస్తున్నది. అతనికి చాలసంవత్సరాలుగా మూర్ఛవుండినదని, కాలువకు పోయినప్పుడు వ్యాధి వచ్చి, అందులోపడి మునిగిపోయి మరణించి వుంటాడని, ఇది ప్రమాదవశాత్తు జరిగిందే గాని, ఇతరంగాదని తెలుస్తున్నది. ఈ చంద్రశేఖరయ్యకు భార్య, ఒక కుమారుడు వున్నారు.

నవాబుపేట పోలిస్ చంద్రశేఖరయ్య శవాన్ని అతనిబంధువులకు అప్పగించింది.

—మా. వి.

ముఖ్యమంత్రి

(మొదటి పేజీ కొరవ)

మనను యీరాయనమీద లేకపోయెగదా? చవాన్ ఛత్రపతి శివాజీ రాష్ట్రముకు చెందినవారుకావడం, ఆరాష్ట్రంలో గ్రూపు కుమ్ములాటలు అంతగా లేకపోవటం, కాంగ్రెస్ అత్యధికబలంగా గత ఎన్నికలలో గెలవటం, అన్నింటికంటెనూ, అటు ఢాక్షిణాత్యులకు, యిటు ఔత్తరాహికులకు మధ్య వారధిగ అయినవుండటం, అంతరంగికంగా తన అభిమానులతో కలసిమెలగే వాడుకావడం ......ఇత్యాది అనేక కారణాలవల్ల రక్షణమంత్రిగా శ్రీ సంజీవరెడ్డిని గాక మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా వుంటూన్న శ్రీ చవాన్‌ను తీసుకోవడం జరిగింది. దానితో ఢిల్లీకోటమీది ఆశలన్నీ అణగారి, "ఢిల్లీ ద్రాక్షపండ్లు తనకు పులుపు" అన్నట్లు బహిరంగంగా శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకటించడంకూడా జరిగింది.

కాని సంజీవరెడ్డిగారిని రాష్ట్రనాయకత్వంనుండి తప్పించాలనే ప్రయత్నాలు చేసేవారు అటు ఢిల్లీలోనూ, యిటు స్వరాష్ట్రంలోనూ లేకపోలేదు. కేంద్రంలో క్యాబినెట్‌మంత్రి పదవిచూపి, ఈ పీఠము నుండి ఆయన్ను కదిలించాలనే వారి అభిలాష. అది సాగాలంటే కేంద్రంలో గోపాలరెడ్డిగారికైనా స్థానచలనం జరగాలి. కాని యీప్రయత్నాల వెనుక "రాజకీయ కీచులాట"ల పెనుభూతం దాగివుండవచ్చుననే అనుమానం అణుమాత్రంగా పండిట్‌జీకి తగిలినా, ఆయన యీలాంటి ఆటలను సాగనియరు.

సంజీవరెడ్డిగారి అవసరం కేంద్రంలో వుందని మాజీమంత్రి వర్గీయులు అంటూన్నారంటే, ఆ మాటల వెనుక యెంతో నిగూఢమైన పద్మవ్యూహంవుండి వుండాలె. దీన్ని పసిగట్టియే, మంత్రి వర్గీయులలో విజ్ఞులైనవారు ఒక యెత్తు ఎత్తారు. సంజీవరెడ్డిగారు ఢిల్లీమంత్రి వర్గంలోకి వెళ్ళడం అవసరమైతే, యిక్కడ రాష్ట్రములో ముఖ్యమంత్రిగా ఎవరు వుండాలో నిర్ణయించే అధికారం (మహారాష్ట్ర ముఖ్యమంత్రి చవాన్ వలెనే) ఆయనచేతికే వదలాల అనే ప్రతివాదనూడనను బయలుదేరదీశారు. దాంతో ప్రత్యుత్తరం లేకుండా మాజీమంత్రి వర్గీయుల ప్రచారతీవ్రత కాస్త ఉపశమించినట్లయింది.

కాని నిజంగా సంజీవరెడ్డిగారు ఢిల్లీకి వెళ్లేట్లయితే, యిక్కడ ఆయన సూచించే వ్యక్తే యెందుకు ముఖ్యమంత్రిగావుండాలి? మనది ప్రజాస్వామికంగదా, పార్టీ నిర్ణయానికి ఆ సమస్యను ఏల వదలకూడదు? అంటూ మంత్రి వర్గీయులలోనే, ముఖ్యమంత్రి పదవిపై ఆశపెట్టుకొన్నవారు ఒకరిద్దరు అనుకోవడంలో ఆశ్చర్యం వుండదు. ఈ విధంగా సంజీవరెడ్డిగారి "ఢిల్లీయాత్ర గాలివదంతి"మంత్రివర్గీయులలోనేలోలోన ముసముసలు బయలుదేరడానికి కొంత వరకు కారణభూతమైనాయనుకోవచ్చును.

కాని ఢిల్లీనుండి సంజీవయ్య ప్రాపకంతోను, కృష్ణా గోదావరి జిల్లా ధనబలిమితోను, మంత్రి రఘురామయ్య రాష్ట్రానికి రావాలనుకుంటున్నారనే నరికి తిరిగి మంత్రివర్గీయులంతా ఒకటైపోయే అవకాశముండకపోదు.

ఇకపోతే శ్రీసంజీవరెడ్డి ఢిల్లీకి వెళ్ళడమే జరిగేట్లయితే, రాష్ట్రానికి నిరుడు సంజీవరెడ్డి వచ్చినట్లే, ఈసారి సంజీవయ్య వస్తారంటే యెవరు కాదనగలరు?

మొత్తంమీద యేదోఒక విధంగా యీ సంజీవరెడ్డిని యిక్కడనుండి తప్పించేందుకు మాజీమంత్రి వర్గీయులు ముఖాముఖి యెత్తులుగాక, ప్రక్కదారి జిత్తులు ఒకటి వెనుకఒకటిగా ప్రయోగిస్తున్నారు.

మీటన్నింటిమాటునవున్న రాజకీయ వ్యూహమును మంత్రివర్గీయులలో మెరికలైనవారు గ్రహించుకున్నట్లున్నది. సంజీవరెడ్డిగారి నాయకత్వమే ప్రస్తుతం రాష్ట్రానికి అత్యవసరమనే నినాదాన్ని యీ అసెంబ్లీసమావేశం సందర్భంగానే బయటకు వదిలారు. సంజీవరెడ్డి ఢిల్లీకి వెళ్లడంగాని, సంజీవయ్యపేరుమీదుగా మాజీమంత్రి వర్గీయులు తిరిగిరావడంకాని, వారెవ్వరూ సహించలేరుగదా!

—మా హైదరాబాదువిలేఖరి.

సర్వేపల్లి తీర్పు

(మొదటి పేజీకొరవ)

పిటిషనరు శ్రీ కోదండరామరెడ్డి తరపున 48 మంది, ప్రతివాది శ్రీ వెంకురెడ్డి పక్షంగా 105 మంది సాక్షులు విచారింపబడ్డారు. విచారణ 37 రోజులపాటు సాగింది.

పిటిషనరు శ్రీ కోదండరామరెడ్డి మొదట ప్రతివాది వెంకురెడ్డి ఎన్నిక నక్రమంకావని రుజువుచేయుటకు అనేక కారణాలను తెలియజేసారు. వెంకురెడ్డి ఎన్నికను రద్దుజేసి, తాను ఎన్నుకోబడినట్లు ప్రకటించవలసిందిగాగూడా శ్రీ కోదండరామరెడ్డి తన దావాలో కోరారు. కాని తర్వాత తర్వాత ఆ కారణాలన్నిటిని వుపసంహరించుకొని, ఒక్క కారణంగా శ్రీ వెంకురెడ్డి ఎన్నిక చెల్లనేరదని వాదించారు.

నెల్లూరులోని 'జైదండోరా'అనుపత్రికలో 19-2-62 తేది ప్రత్యేకసంచికలో తనమీద వ్యక్తిగత దోషారోపణలు గావిస్తూ ప్రకటించబడిందని, శ్రీ వెంకురెడ్డి,వారి ఏజంట్లు ఆ సంచికలను నియోజక వర్గమంతటా పంచుటవలన తన ఎన్నికకు హాని అపకారం జరిగిందని, దీనికంతా శ్రీ వెంకురెడ్డి, ఆయన అనుచరులే కారకులని, అది 1951 ప్రజా ప్రాతినిధ్యచట్టం 123 (4) సెక్షనుకు విరుద్ధమైన విషయంగా పరిగణించి, శ్రీ వెంకురెడ్డి ఎన్నికను రద్దుచేయవలసిందని పిటిషనరు శ్రీ కోదండరామరెడ్డి వాదం యొక్క సారాంశం.

న్యాయమూర్తి శ్రీ నరసింహారావు తన తీర్పులో, ప్రతివాది, అతని ఎలక్షన్ ఏజంటు, ఇతర ఏజంట్లు అతని సమ్మతితో 'జైదండోరా' పత్రికలను పంచినట్లుగాని; అందులోని విషయములు అసత్యములని గాని; అందులోని విషయములు అబద్ధములని ప్రతివాది (వెంకురెడ్డి) కి తెలుసునని గాని, లేక ఆవిషయములు ప్రతివాది నిజములని నమ్మినాడనిగాని 123 (4) సెక్షన్ నిర్వచనంక్రింద 'అవినీతిచర్య'గా పరిగణించువిధంగా పిటిషనరు (కోదండరామిరెడ్డి) రుజువుచేయలేక పోయాడని చెప్తూ; 19-2-62 తేదిగల 'జైదండోరా' ప్రత్యేక సంచికను ప్రతివాదిగాని, అతని సమ్మతితో అతని ఏజంట్లుగాని నియోజకవర్గంలో పంచలేదని,అందులోనివిషయాలు అసత్యమని రుజువుకాలేదని, 1951 ప్రజా ప్రాతినిధ్యచట్టం 123 (4) సెక్షన్ నిర్వచనం క్రిందకు వచ్చువిధంగా అవినీతికర చర్యలు జరిగినట్లు పిటిషనరు రుజువుచేయలేకపోయాడని అభిప్రాయం వెలిబుచ్చుతూ; పై అన్ని కారణాలవల్ల ప్రతివాది (శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి) ఎన్నిక రద్దుకాతగినదికాదని తీర్పుచెప్పారు. అందువల్ల పిటిషనరు దాఖలుచేసిన ఎన్నికదావాను కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తి చెప్పారు. ప్రతివాదికిదావా ఖర్చుల క్రింద రూ 1,200 యివ్వవలసిందిగా పిటిషనరును ఆదేశించారు.

ఈ దావాలో పిటిషనరు శ్రీ కోదండరామరెడ్డిపక్షంగా శ్రీయుతులు రేబాల దశరథరామరెడ్డి, ఎం. మల్లికార్జునరావు, బి. సుబ్బారావుగారలు; ప్రతివాది శ్రీ వెంకురెడ్డిగారి తరపున శ్రీయుతులు మేనకూరు ఆదిశేషారెడ్డి, మేనకూరు మోహనరామరెడ్డిగారలు వాదించారు.

—మా. వి.

రాజేంద్రబాబు

(మొదటి పేజీకొరవ)

అతుల్యఘోష్ మున్నగు ప్రముఖులు దేశం నలుమూలలనుండివచ్చి రాజేంద్రబాబుకు అంతిమ వీడుకోలిచ్చారు. వారి మృతదేహంపై తులసి, రుద్రాక్షమాలలు, చందన సమిథలు భక్తి గౌరవ పురస్సరంగావుంచి నమస్కరించారు. ప్రధాని శ్రీ నెహ్రూ సౌరాష్ట్రంలో రాజస్థానంలో వున్నందున రాజేంద్రబాబు అంతిమదర్శనాన్ని చేసుకోలేకపోయారు. తర్వాత అంతుకొరకు పాట్నాకుపోయి రాజేంద్రబాబుకుటుంబాన్ని పరామర్శించినట్లు.

రాజేంద్రబాబుకు 28 తేది సాయంకాలం 5 గంటలకు అకస్మికంగా బ్రాంకో నిమోనియా అనే వ్యాధి ప్రారంభమై, ప్రమాదకరమై, రాత్రి 10-15 గంటలకు ప్రాణం తీసింది. ముప్పయిసంవత్సరాల నుండి వారికి సేవజేస్తూ, అంతిమఘడియలలోగూడా దగ్గరున్న రాజేంద్రబాబుడాక్టరు గూడా హరిమరణం అంతసమీపాన వున్నదని వూహించలేకపోయారు. ఇక కొద్ది క్షణాలకు ఆవిపులు కోల్పోతారనగా శ్రీ రాజేంద్రబాబు ప్రక్కనున్నవారితో "రాంధన్" అన్నారట. అంటే రామభజన చేయుమని అన్నమాట. అట్లనే వారి సన్నిహిత మిత్రులైన పండిత విష్ణుకాంతను తన యజ్ఞోపవీతాన్ని తన చెవికి చుట్టమనికోరగా వారు అవిధంగా చేసారు. ఇవి రాజేంద్రబాబు తుదిపలుకులు.

రాజేంద్రబాబు భౌతికకాయం; వారు మొదట రాష్ట్రపతి అయినప్పుడు ఎచ్చటైతే పీఠ్కొలిప్పబడిందో, పదవీ విరమణానంతరం ఎచ్చటైతే స్వాగతమివ్వబడిందో, ఆ రసాల తరుచ్ఛాయలలోనివేదికమీదనే వుంచబడింది. రెండు లక్షలమంది ప్రజలు అచ్చటచేరి, అపూర్వమూర్తి మృతదేహాన్ని చూచి ధన్యులయ్యారు. సదాకత్ ఆశ్రమం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరినరాజేంద్రబాబుఅంతిమయాత్ర 3మైళ్లలో వున్న గంగాతీరానికిచేరుటకు నాలుగు గంటలకాలం పట్టిందట. వారి అంత్యక్రియలు పరిపూర్ణమైన రాజలాంచనాలతోజరిగినవి.

"నేను విషపాత్రను చేతికిచ్చి త్రాగమంటే నిస్సంకోచంగా త్రాగేవ్యక్తి ఒకరు ఎవరైనా వున్నారంటే, వారు డాక్టరు రాజేంద్రప్రసాద్" అని గాంధీజీ ఒక సందర్భంలోఅన్నారు. అలాంటి గాంధేయులైన రాజేంద్రబాబు యిక మనకు లేరు!

చైనా

(మొదటి పేజీకొరవ)

చర్చలను తిరస్కరించడం, మనతో సంప్రదించకుండ తారు కేంద్రాలను ఏర్పాటుచేసుకోవడం- ఇది యుద్ధాన్ని అనివార్యం చేయడ మేగాని, అన్యంగాదు.

ఇక మన రక్షణసన్నాహాలను తీవ్రతరంచేసికొని, అప్రమత్తంగా వుండవలసిన అవసరము ఏర్పడింది. రాగల కొద్ది వారాలలో మన ప్రభుత్వం అతిప్రధానమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం కలుగవచ్చు.

గూడూరులోని

యిల్లు అమ్మకం

ప్లాట్ నె. B/29 రు.

సొసైటిబిల్డింగ్సు—నెహ్రూనగరు.

శ్రీ పినుగ నరసారెడ్డిగారియిల్లు కేవరిల్లు

వివరములకు:-

శ్రీ పినుగు నరసారెడ్డిగారు

గూడూరు.

In the Court of the 3rd Additional Judge, City Civil Court, SECUNDERABAD.

S. O. Suit No. 467 of 1962.

Kamisetty Pulliah —Plaintiff.

Bandla Chinna Chennaiah —Defendant.

To:

Shree: Baddla Chinna-Chennaiah, son of Ramaiah residing in Balijapalayam Village, Lingasamudram Post, Kandikooru Taluq, NELLORE DISTRICT.

Whereas Kamisetty Pulliah has filed a suit against you for recovery of a sum of I. G. Rs. 304, the case is posted to 27-3-63 at 11 A. M. In default of your appearance the case will be decided against you ex-parte.

By Order:

K.R. Kuppuswami Iyengar,
K. R. Narasimhan,
Advocates for Plaintiff.
4126, Moosa Khan Bazaar,
Secunderabad—A. P.

కంటి అద్దాలు పోయినవి

కనువర్తిపాడు సమీపమున వేంచేసి యుండు శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి పుట్ట వద్దకు 3-3-63 తేది (ఆదివారం) వచ్చియున్నపుడు ఆరోజు ఉ. 11 గంటల సమయమున పుట్ట సమీపమున కంటి అద్దాలు తారి బసం త్రొక్కిడిలో పడి పోయినవి. చిక్కినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియపరచప్రార్థన.

—జే. వి. సుబ్బరామయ్య,
C/o జమీన్‌రైతు, నెల్లూరు.

బందరు డి॥ ము॥ కోర్టులో

O.S. 133 of 61. E.P. 181 of 62

మరంగంటి లక్ష్మీనరసమ్మ —డి. హో.

తలుపుల సీతారామయ్యవగైరాలు —జెడ్జిమెంటు డెటర్సు.

యీ నెంబరులో యీదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో 18-3-63 తేది పగలు 10 గం॥ లగాయతు సదరు కోర్టువారిచేత వేలము వేయబడును.

కృష్ణా డి. బందరు సబు రిజిస్ట్రారు వారి ఇలాకా బందరుబస్తీ బుట్టాయిపేటలో వున్న టుపంటిన్ని, యీ నెంబరువాదికి తనఖా వుండినటువంటిన్ని యీ డిక్రీకాకి క్రింద 1-వ చార్జిగా వున్న టువంటిన్ని వేలము కాబడు,

— ఆస్తి వివరము —

మునిసిపల్ పాత డోర్ నె 14/751 రు కొత్త నెం. 22/800 రు పెంకుటిదాబా యిల్లుకు హద్దులు॥ [తూ] మేకా రామానుజమ్మ 12 గ. [ద] రాజిపి 13 గ. [ప] ఆకునూరి రంగారావు 12 గ. [ఉ] ఆకునూరి రంగారావుగారి యింటిగోడ - వెరశి 12 గ. యీ హద్దులమధ్య 156 చ.గ.ల స్థలమున్ను, ఇందులోవున్న పెంకుటిదాబా యిల్లున్ను, సదరు యింటికి సంబంధించిన తలుపులు, దర్వాజాలు, కిటికీలు వగైరాలు యావత్తు కల్పసామానులున్నూ. కోర్టువారి పాట కిమ్మతు రూ. 1500/- లు.

N B.- ఇ. సి. దాఖలా 1-వ రిమార్కును బట్టి 4-1-57 తేది గంటల రామయ్యగారివల్ల యీ J.D.R.కు హక్కున్నట్లు తెలియజేయు దస్తావేజు అయివున్నది.

ఇ. సి. దాఖలా 2-వ రిమార్కును బట్టి యీJ.D.R యీ D.H.R. భర్తగారికేపేర 4-1-57 తేది రూ. 4000/- లకు నెల 1-కి 100-కి రూ. 0-12-6 లు చొప్పున వడ్డీతో తనఖా పెట్టినట్లు తెలియుచున్నది. సదరు తనఖాకులోబడి వేలం కాబడును.

ఇ. సి. దాఖలా 3-వ రిమార్కును బట్టి యీదావా తనఖా అయివున్నది - లోబడవలసిన పనిలేదు.

—యస్. వి. యస్. యస్. విశ్వనాథం,
డి. హో. అడ్వకేటు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-17

నెర్వొటాల్
నరముల బలహీనత -
- రక్తపుపోటుకు
బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, దక్కని దేహదార్ఢ్య మొసగును. నిస్సార, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్ళతిమ్మిర్లు, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోజ్ఞానమును కలిగించుటలో మించిన ఔషధము మరొకటి లేదు.
8 ఔ॥ సీసా 5-75 న. పై.
ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ
బ్రాంచీలు: రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.



గూడూరు డి॥ ము॥ కోర్టులో
E.P. 28 of 62. N.Sc. 977 of 49
అన్నంరెడ్డి వెంకురెడ్డి —వాది.
అలారు సుబ్బానాయుడు —ప్రతివాది.
— స్థిరాస్తి పేడ్యూలు —
నెల్లూరు డి॥ ఈ నెల్లూరు తాలూకా, గూడూరు సబ్‌రిజిష్ట్రేషనులో చేరిన చెరుకుమూడి గ్రామంలో ప్రతివాదికి హక్కుఅనుభవం గల భూముల వివరము:-

పట్టా నెం.	సర్వే నెం.	ఎకరాలు	రకము
1	589	1—40	మాగాణి
127	523-1 బి	2—59	,,
127	540-బి 1	0—09	,,
127	540-సి 1	0—06	,,
1	464/2	10—93	మెట్ట

ఐందులోని ప్రతివాదికిగల సగభాగం హక్కు మాత్రం. సర్కారుపాట వరుసగా రు. 700/-; రు. 1400/-; రు. 45/-; రు. 30/-; రు. 300/- లు.
—వేలం 18-3-63 తేదీ.
—సి. ప్రభాకరరావు డి॥ అడ్వొకేటు

క్రొత్తగా సమితులవుతున్న రావూరు, గుడ్లూరు

రావూరు అధ్యక్షతకు ఇరువురి ప్రయత్నం — గుడ్లూరులో శ్రీ రామకృష్ణారెడ్డికి నిష్పోటీ

రావూరు

ఏప్రెల్ 1 తేదీ రావూరు పంచాయితీ సమితిగా ఏర్పడుతుంది. సభ్యుల కోఆప్షన్, అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక ఏప్రెల్ మొదటి వారంలో వుండవచ్చు.

ఇంతకూ అధ్యక్ష అభ్యర్థి ఎవరు? ఇది శ్రీ వి. వి. నియోజకవర్గంలోది కాబట్టి, వారు ఎవరిని అభిమానిస్తే వారు అధ్యక్షులవుతారు. దానికి తిరుగులేదు. అయితే ఆ వర్గం ఎవరిని అభిమానిస్తున్నది? ఆ విషయం అభిరుక్షణంవరకు బ్రహ్మదేవునికిగూడా తెలియకపోవచ్చు. ఈ సమస్య నెల్లూరులో పరిష్కారం కాలేదని, అదిఅంగా అయ్యే అవకాశంగూడా లేదని, హైకమాండు కోర్టానికి హైదరాబాదుకు పోక తప్పదని ఇందులో ప్రమేయము, ఆసక్తిగల ఒక వ్యక్తి అన్నాడు.

ప్రస్తుతం ఆ బ్లాకు ప్రతినిధిగా జిల్లా పరిషత్తు సభ్యులుగానున్న శ్రీ నెల్లూరు వెంకటరెడ్డి సమితి రంగంలోకి రావడంలేదు. ఇద్దరు మునసబులు మాత్రం తమ ఉద్యోగాలకు రాజీనామాయిచ్చి గ్రామాలపై బడుతున్నారని తెలుస్తున్నది. ఇందులో ఒకరు వి. వి. కి ఎన్నికలో మొదటినుండి కాలికి బలపం కట్టుకొని పనిజేసిన వ్యక్తి; ఇంకొకరుముందు స్వతంత్రపార్టీకి మాటయిచ్చి, తర్వాత కాంగ్రెసులో తలదూర్చిన వ్యక్తి. ఒకరు సామాన్యవిద్యావంతుడు, ఇంకొకరు పట్టభద్రుడు. బలాబలాల విషయం తెలియదు. అయితే ఈసమితిలో ప్రతిపక్షలకు స్థానంలేదు. కానీ-ఇయిరువురిలో అభ్యర్థిగా నిర్ణయింపబడనివ్యక్తి తిరుగుబాటుచేస్తే పరిస్థితి ఏవిధంగా వుండగలదో వూహించలేము.

గుడ్లూరు

ఈ ఏప్రెల్‌కు జిల్లాలో సమితిగా మారుతున్న మరొక బ్లాకు గుడ్లూరు. ఈ సమితి కో ఆప్షను, అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక బహుశా ఈ నెలలోనే జరగవచ్చు.

ఇప్పటి ఇప్పటికి కనబడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి, ప్రస్తుతం ఈబ్లాకు ప్రతినిధిగా జిల్లాపరిషత్తు సభ్యులుగావుంటున్న, శ్రీ లింగారెడ్డి రామకృష్ణారెడ్డిగారని అంటున్నారు. శ్రీ కొమ్మని సుబ్రహ్మణ్యానికిగూడా అధ్యక్షుడుకావాలని వుండినదిగాని, వారు కడకు శ్రీ రామకృష్ణారెడ్డిగారికి అనుకూలంగా ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు తెలుస్తున్నది. ఇక ప్రతిపక్షంలో గతపర్యాయం శ్రీ రామకృష్ణారెడ్డిగారితో పోటీచేసి ఓడిపోయిన శ్రీ రంగరాజుగూడా ఈదఫా పోటీచేయకుండ కోవడమేగాక, శ్రీ రామకృష్ణారెడ్డిని బలపరుస్తున్నట్లుగూడా తెలుస్తున్నది. ఈనాటున్న పరిస్థితులనుబట్టి శ్రీ రామకృష్ణారెడ్డి పోటీలేకుండానే ఎన్నుకోబడగలరని చెప్పవచ్చు.

ఈ ఎన్నిక సందర్భంగా ఇటీవల ఎక్కువ ముఖం పెడముఖంగా వుంటుండిన శ్రీ నలమోతు చెంచురామానాయుడు, శ్రీ ఆనం సంజీవరెడ్డిగారలు సంయుక్తంగా ఆ బ్లాకులో పంచరించి, శ్రీ రామకృష్ణారెడ్డి ఏకగ్రీవ ఎన్నికను దృఢతరం చేసినట్లున్నది. శ్రీ రామకృష్ణారెడ్డి ఐదువురికి కావలసిన వ్యక్తి. ఒకవిధంగా జిల్లారాజకీయాల ఇటీవలి పరిణామాలలో ఇరువురి మధ్య వారొక పంతెనగా వ్యవహరించారని చెప్పవచ్చు. బహుశా అందువల్లనే ఈ పోటీయుండు కృషి వుంటుందేమో!

శ్రీ రామకృష్ణారెడ్డి నిష్కపటి; నిజాయితీ పరుడు. మొన్నటి జనరల్ ఎన్నికలో కాంగ్రెసుకు సంబంధించి కందుకూరు తాలూకాలో వారికృషి అనన్యమైనది. అందువల్ల గుడ్లూరు సమితి అధ్యక్షతకు వారి అభ్యర్థిత్వం ఎంతో అర్హమైనది; అందులో పోటీలేకుండా రావడం వారి మంచితనానికి అనుగుణమైనది. కాని, బహువ్యాపార నిమగ్నత, సమితి వ్యవహారాలు స్వయంగా సమగ్రంగా చూచుటకు వారికి ఎంతవరకు అవకాశాన్నివ్వగలవనేది సందేహం.

—మా. వి.

ఇతర జిల్లాలు
(4 వ పేజీ తరువాయి)

అంత తక్కువగా అంచనావేయడం ఒక్కొక్కప్పుడు తప్పుగా రుజువుకావచ్చుగదా!

. . .

దేశస్థాయిలో చిత్తూరు పార్లమెంటు ఎన్నిక ఎంత ప్రాముఖ్యత వహించిందో, రాష్ట్రస్థాయిలో శాసనసభ ఉపఎన్నిక అంతకుమించిన ప్రాధాన్యం వహిస్తే ఆశ్చర్యంలేదు.

ఇది స్వతంత్రపార్టీస్థానం. శ్రీ చిదంబరం మరణంతో ఖాళీ ఏర్పడి, ఏప్రెల్లో ఉపఎన్నిక ముహూర్తం నిర్ణయింపనున్నది. గత జనరల్ ఎన్నికలలో రాష్ట్రం అంతటిలోకి స్వతంత్రపార్టీకి ఎక్కువస్థానాలిచ్చింది కడపజిల్లా. (ఈజిల్లాలో స్వతంత్ర పార్టీకి 5, స్వతంత్రులకు 4, కాంగ్రెసుకు 2 వచ్చినవి) ఆది జిల్లాలో ప్రవేశ పాతుకున్న పార్టీకాదు; కాంగ్రెస్ బ్రాప్తు ద్రోహాలు, స్వతంత్ర పార్టీకి ఆ జిల్లాలో అనూహితమైన ఆధిక్యతను సంపాదించి పెట్టాయి. ఐద్వేలు ఉపఎన్నిక సందర్భంలోనైనా జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల మనస్తత్వాలలో మార్పు వస్తుందనుకుంటే, ప్రాంతిఎన్నిక రాజకీయాలను చూస్తూ అలా ఆశించుటకు వీలులేకున్నది.

కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి ఇరువురు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇందులో 1955 లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. వి. రమణారెడ్డి (మండపంపల్లి) గారిని ఓడించి, 1962 ఎన్నికలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ చిదంబరం చేత ఓడింపబడిన, నాటు పోషలిస్టు, నేడు కాంగ్రెస్‌వాదిఅయిన శ్రీ రత్నసభాపతి ఒక అభ్యర్థి. రెండవవారు జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారు. ఇందులో మొదటివారు అధికార వర్గంవారని, రెండవవారు అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుని అభిమానులని వినికిడి. ఈ పరిస్థితుల్లో తాను అభ్యర్థిత్వానికి దరఖాస్తుచేసి, ముఖ్యమంత్రిగారిచేత, రాష్ట్ర కాంగ్రెస్‌చేత కాదనిపించుకొని, శ్రీ సంజీవయ్యగారిని ఆశ్రయించడమూ, లేక కాంగ్రెస్‌టిక్కెటు నిరాకరింపబడిన తర్వాత పోటీచేయడంకంటే, అసలు దరఖాస్తు పెట్టకుండానే స్వతంత్రుడుగా నిలువడమా అనే ధర్మమీమాంసలో శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డిగారున్నారని; శ్రీ రత్నసభాపతిగారుమాత్రం తాను అభ్యర్థిగా నిర్ణయింపబడినట్లే ప్రచార సంచారసంరంభంలో మునిగి తేలుతున్నారని రాజకీయవర్గాలలో వదంతి.

ఇక ప్రతిపక్షాల విషయం తెలియుటలేదు. తనస్థానాన్ని తాను నిలబెట్టుకొనుటకు స్వతంత్రపార్టీ పూనుకోకుండా వుంటుందా అనే సందేహం లేకపోలేదు. తక్కిన పార్టీలు ఏవైఖరి నవలంబిస్తవో తెలియదు. కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయంమీద, జిల్లాలోని కాంగ్రెస్‌వాదుల ఐక్యతమీద ఈ ఎన్నికఫలితం ఆధారపడివుండవచ్చు. మొత్తానికి ఐద్వేలు మరొక 'చిత్తూరు' కాగలదేమో చూడవలసివున్నది.

స్వర్ణకారుల ఢిల్లీ రాయబారం

ఆంధ్రప్రదేశ్ బంగారు వెండి పనివారల మహాసభ ప్రతినిధివర్గాధ్యక్షులు శ్రీ ఎస్. వీరాచారిగారు ఢిల్లీనుండి యిట్లా తెలియజేస్తున్నారు-

రాష్ట్రంలోని వివిధప్రాంతాలనుండి వచ్చిన 12 మంది ప్రతినిధులము కేంద్ర మంత్రులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, మొరార్జీదేశాయి, నిత్యానందకనుంగో, వి. ఎస్. మూర్తి; కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ సంజీవయ్య; స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగాగారలను, ఇతర పార్లమెంటుసభ్యులను కలుసుకొని వినతిపత్రములు సమర్పించాం చేశారు.

రక్షణపుత్పత్తి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారిని కలసుకొని పనివారల కష్టములను వివరించి, కామేర్పరచుకొనిన సహకారసంఘాలకు రక్షణవుత్పత్తి శాఖద్వారా వుద్యోగాలు కల్పించవలసిందిగా విజ్ఞప్తిచేసారు. మంత్రిగారు తమశాఖలోని వున్నతోద్యోగులందరిని సమావేశపరచి, చర్చించి, కొందరికి వుద్యోగవసతి కల్పించగలమని దయార్ద్రహృదయంతో హామీయిచ్చారు. బెంగుళూరు గడియారముల పరిశ్రమాధిపతియైన శ్రీ మెతుల్లాగారు రాయబారవర్గంవారికి శ్రీ రఘురామయ్యగారిచే పరిచయంగావింపబడి, వారుగూడా పనులు, ఉద్యోగములు యివ్వగలమని చెప్పారు.

రాయబారవర్గంవారు రాష్ట్రపతి, ప్రధాని, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ టి.టి. కృష్ణమాచారి, శ్రీ నందా, శ్రీ సి. సుబ్రహ్మణ్యముగారలనుగూడా కలుసుకోగలరు.

గుడివాడలో ఆస్థాన కవికి సన్మానం

గుడివాడ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల సంస్కృతభాషా పరిషత్తు, తన వార్షికోత్సవ సందర్భంలో, గత 27 తేదీ ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులను ఘనంగా సన్మానించింది. శ్రీ వి. మధుసూదనశర్మ స్వాగతవచనాలు పలికారు. శ్రీ వి. ఎస్. త్యాగరాజా అధ్యక్షతవహించారు. విద్యార్థి అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. ఎన్. మల్లికార్జునరావు కార్యదర్శి నివేదిక చదివారు. శ్రీ సూరపనేని వేణుగోపాలరావు ఆస్థానకవుల చరిత్రను, రచనలను, దాతృత్వాలను వివరించారు.

పిమ్మట శ్రీ కృష్ణాచార్యులవారు 'తమ వృద్ధు మధుర నరన వచోధోరణిలో' పద్యగద్యాత్మకంగా వుపన్యసిస్తూ, ప్రపంచభాషలలో సంస్కృతాంగ్లములే ముఖ్యముగ చదువదగినవన్నారు. చైనాముష్కరుల దండయాత్రనుగూర్చి తాను వ్రాసిన పద్యాలను పఠించారు.

నటకుమందు కళాశాల అధ్యాపక బృందం ఆస్థానకవి గౌరవార్థం అల్పాహారవిందు గావించింది. కుమారి ఎస్. సుచేత ధన్యవాదాలతో నాటి కార్యక్రమం పరిసమాప్తమైంది.

మురునాడు నటలో పొట్టి శ్రీరాములు హైస్కూలు పండితులు శ్రీ ఎస్. పొబ్బయ్యగారు వుపన్యసించారు. శ్రీ వి. రామపులు పంద సనముర్పణం గావించారు.

విజయవాడ : ఛేర్మెన్ ఓటు ప్రయోగం

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్ఠ ఛేర్మెన్ ఓటుతో కాపాడబడింది.

గత 28 తేదీ శ్రీ ఎస్. ఎం. ఐ. బుర్హాన్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో, కృష్ణలంక పీచరోడ్ల విషయం, అన్నిరోడ్ల విషయాలను పరిశీలిస్తున్న కమిటీ పరిశీలనకు పంపాలని కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ అప్పుస్వామి సూచించగా; ఈ స్కీము యిదివరకే కౌన్సిల్ ఆమోదం పొందివున్నదని, కావున తిరుగా దానిని కమిటీకి పంపవలసిన అవసరం లేదని చెప్తూ, దానిని ఆమోదించవలసిందిగా శ్రీ పి. వి. రాఘవయ్య కోరారు. ఈసమస్య ఐభయకు ఓటుకు పెట్టబడగా అధికారపార్టీకి 15, ప్రతిపక్షానికి 15 సమానంగా ఓట్లువచ్చాయి. ఛేర్మెన్ తన ఓటును వుపయోగించగా, కమిటీ పరిశీలనకు పంపాలనే కాంగ్రెస్ సభ్యుని సూచన నెగ్గింది. దీనికి నిరసనగా ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

జనవరి, ఫిబ్రవరి మాసాలలో బొజాలో 185 మంది మశూచి సోకి 36 మంది మరణించినట్లు ఛేర్మెన్ తెలియజేసారు.

కొత్త సమితులు

ఏప్రెల్ 1 తేదీనుండి రాష్ట్రంలో 34 బ్లాకులను పంచాయితీ సమితులుగా నిర్మాణంగావిస్తూ ప్రభుత్వం వుత్తరువు చేసింది. జిల్లాలవారీగా వాటివివరం:

శ్రీకాకుళంజిల్లా:- వంగం, చింతాడ, శెట్టం.

విశాఖపట్నం:- భోగాపురం, శృంగవరపుకోట, అనంతగిరి, గంపరాయి, గంగరాజమడుగు.

తూర్పుగోదావరి:- రాజోలు, రాజవొమ్మంగి.

పశ్చిమ గోదావరి:- వీరవాసరం.

కృష్ణ:- కూచిపూడి, తోట్లవల్లూరు.

గుంటూరు:- భట్టిప్రోలు, పెదకాకాని.

నెల్లూరు:- రావూరు, గుడ్లూరు.

చిత్తూరు:- పుంగనూరు, పలమనేరు.

అనంతపూరు:- తాడిపత్రి, పమిడి.

కర్నూలు:- కోయిలకుంట్ల.

అదిలాబాద్:- దేహగాం.

కరీంనగర్:- జమ్మికుంట, నూతలపూరు.

మెదక్:- అల్లాదుర్గ్.

వరంగల్:- మాదికొండ.

నలగొండ:- నగరం, తురకపల్లి.

ఖమ్మం:- ఎల్లంది, కూనవరం.

మహబూబ్‌నగర్

కవిరాజు
(4.వ పేజీతరువాయి)

బడిన సమయములో శ్రీ రామస్వామిగారు దయించి సంఘమునకు స్వేచ్ఛా సౌభాగ్యములను గలుగజేయ దీక్షకంకణం గట్టుట మనభాగ్యమనిగూడా శ్రీ పున్నయ్యగారన్నారు.

సన్మానం

సభాంతమున శ్రీ కొండవీటి వెంకటకవిగారికి న్యూఢిల్లీ కవిరాజ సాహిత్య విహార్‌వారు చందన తాంబూలాదులతో కాశ్మీరుశాలువా, నూటపదహార్లనిచ్చి సత్కరించినారు. ఈ సత్కారమునకు కృతజ్ఞత తెలియజేస్తూ శ్రీ వెంకటకవిగారు భారత రాజధానిలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి గారి అధ్యక్షతన సన్మానము పొందుట తమ మహాభాగ్యమన్నారు.

విహార్ ప్రధాన కార్యదర్శి శ్రీ కంభంపాటి రామశేషగిరిరావుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.
—కా. వి.

చిత్రజగత్

మా మద్రాసు సినీ విలేఖరి 'శారద'

సామాన్యులకు సాధ్యంగాని పనికిపూనుకున్న శంకరరెడ్డి!

తొలి పంచరంగుల తెనుగుచిత్రం 'లవకుశ'

తెలుగు నిర్మాతలు పంచరంగుల్లో తయారుచేసిన చిత్రం యింతవరకులేదు. పంచరంగులచిత్రం తీయాలంటే సామాన్యులకు అలవికాదు. పెద్దస్టూడియో అధిపతులో, ఆర్థిక సౌష్ఠవంగల నిర్మాతలో చేయవలసిన ప్రయత్నం. కాని శంకరరెడ్డి లాంటి సామాన్య నిర్మాత 'లవకుశ' చిత్రాన్ని పంచరంగుల్లో నిర్మించారంటే అదొక మహకార్యమే.

'లవకుశ' చిత్రం తండ్రీకొడుకుల (సి. పుల్లయ్య, సి. యస్. రావు) దర్శకత్వంలో ఒక అపురూప శిల్పకళాఖండంగా తయారైందని అంటున్నారు. దాదాపు 20 పద్యాలు, 15 పాటలు ఉన్న ఈ చిత్రంలో ఘంటసాల కమనీయమైన సంగీతాన్ని అందించారని అంటున్నారు. పాత పర్మిట్ల కాలంలో ప్రారంభించబడిన ఈ చిత్రం 19,000 అడుగులపైవరకూ ఉండటం. ఇటీవల కాలంలో ఇంతపెద్ద చిత్రాన్ని మనం చూచి ఉండము. ఈ నెల 22 వ తేదీన విడుదలయే చిత్రాన్ని గురించి ముందుగానే మీకు ఎక్కువగా చెప్పటం అంత మంచిదికాదు.

నాగేశ్వరరావుకు సన్మానం

తెలుగు హీరో నాగేశ్వరరావు, తమిళ 'సుందమ్మ కథ'తో శత చిత్రాలు పూర్తి చేసుకున్నారు. ఆ సందర్భాన విజయా ప్రొడక్షన్సువారు ఈనెల 10 వ తేదీన ఆయనను విజయాగార్డెన్సులో సన్మానించి, ఆయన పేరన మద్రాసు విశ్వవిద్యాలయంలో రు 25,000 కు స్కాలర్‌షిప్‌ను ఏర్పాటు చేయబోతున్నారు.

మూగమనసులు

'మంచిమనసులు' నిర్మించిన బాబూమూవీస్‌వారి ద్వితీయ చిత్రం 'మూగమనసులు' ఫిబ్రవరి 20 వ తేదీన వాహినీస్టుడియోలో ఘంటసాల, సుశీల పాడిన పాటతో ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు కె. వి. మహదేవన్. ఈనెల 10 వ తేదీనుంచి గోదావరీ తీర ప్రాంతంలో ఔట్‌డోర్ షూటింగ్ కార్యక్రమాన్ని నెలాఖరువరకు ముగించుకొని తిరిగి వస్తుంది యూనిట్. చిత్రంలోని అధికభాగం ఔట్‌డోర్‌లోనే చిత్రించబడుతుందని తెలుస్తోంది. ఈ 20 రోజుల ఔట్‌డోర్ షూటింగ్‌లో సగం వివ్వరు పూర్తి అయినా కావచ్చు.

గాంధీచిత్ర బహిష్కరణ

జె. ఎస్. కాశ్యప్ అనే భారతీయుడు మహాత్మా గాంధీ వేషాన్ని 'నైన్ అవర్స్ టు రామా' అనే ఇంగ్లీషు చిత్రంలో ధరించారు. ఈ చిత్రాన్ని ప్రారంభించే ముందుహాలీవుడ్ నిర్మాతలు భారత ప్రభుత్వంతో సంప్రదించారు. స్క్రిప్టును మన ప్రభుత్వం ఆమోదించిందికూడా. కాని నిర్మాతలు ఆమోదించబడినస్క్రిప్టుప్రకారం చిత్రాన్ని నిర్మించకుండా, భిన్నంగా చిత్రించారని, గాంధీజీ సక్రమంగా చిత్రంలో చిత్రించబడలేదనే కారణం చేత మన ప్రభుత్వం ఆ చిత్రాన్ని నిషేధించింది.

సవరణ

మార్చి 1-వ తేదీ 'జమీన్‌రైతు' సంచిక 9 వ పేజీలోని జానకి పొమ్మ 'సవతి కొడుకు' చిత్రంలోనిదని పొరపాటున అచ్చయింది. ఆ చిత్రం 'సవతి కొడుకు' చిత్రంలోనిదని పాఠకులు గ్రహించ వలెను.

సినిమాతారల చిరునామాలు

సినిమాతారల చిరునామాలను కోరే పాఠకులు చాలామంది వున్నారు. అన్ని సినిమాపత్రికలకు తారల అడ్రసులుఅడుగుతూంటారు. ఇలాంటివారిని తృప్తిపరచటానికి చలనచిత్ర ప్రచురణలవారు సినిమా తారలు, టెక్నీషియనులు మొదలైన అనేకమంది అడ్రసులు, ఫోటోలు ప్రచురించబడిన 'సినిమాతారల చిరునామాలు' పుస్తకం 1/8 క్రౌను సైజులో 40 పేజీలలో, త్రివర్ణముఖచిత్రంతో ప్రచురించారు. ఈ పుస్తకంవెల 40 న. పై. మాత్రమే. ప్రతులకు: చలనచిత్ర ప్రచురణలు, 7. నాగేశ్వరరావు రోడ్, టి. నగర్, మద్రాసు-17.

స్వీకారం

యుగపురుషుడు వీరేశలింగం

ప్రచురణ : శ్రీ కందుకూరి వీరేశలింగం స్మారకోత్సవముల సంఘం, హైదరాబాదు. మూల్యం రూ 4-00

సంఘ సంస్కర్తగా, సాహిత్యవేత్తగా, సారస్వతాభిలాషిగా, సహజకవితా మనీషిగా, నూతన చైతన్యమును గలిగించి, ఆంధ్ర లోకానికి అనన్య సామాన్యమైన సేవ నొనరించి, అపర్కతీవిర్తి యుగపురుషుడుగా వెలుగొందినవారు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు. వారి జీవిత విశేషములను, సాధించిన ఘన కార్యములను, చక్కని వివరణములతో, చక్కని విషయములను పొందుపరచి 'యుగపురుషుడు వీరేశలింగం' అనెడి సాహిత్య సంచికను గ్రంథరూపముగా స్మారకోత్సవ సంఘమువారు ప్రచురించ జేశారు. ఇందు సుప్రసిద్ధ రచయితల వ్యాసములు శ్రీ పంతులుగారి వింత జీవిత ఘట్టములను సుబోధక మొనరించును. ఈ గ్రంథ ప్రచురణకెంతేని దోహద మొనరించినది ఆంధ్ర ప్రభుత్వము. పై సంఘమున కర్త్రృత్వములు డాక్టర్ శ్రీ నీలం సంజీవరెడ్డి (ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి). సభ్యులుగా డాక్టర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖల మంత్రి), శ్రీ పి. వి. జి. రాజు (ఆంధ్ర విద్యాశాఖా మంత్రి) మొదలగువారు సంపాదకవర్గము శ్రీ దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, శ్రీ తెలికిచర్ల వెంకటరత్నం, శ్రీ ఆవుల సాంబశివరావుగారలు.

శ్రీ వీరేశలింగంగారిని గురించి రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారిట్లు నుడివియున్నారు. మన సంఘంలో ప్రబలియున్న మౌఢ్యాన్ని, అంధకారాన్ని నిర్మూలించడానికై దక్షిణ భారతంలో ప్రభవించిన సంస్కర్తలలో శ్రీ వీరేశలింగం పంతులుగారు ప్రథములు భవిష్యత్తును చూడగలిగిన సంస్కర్తలు అందరివలెనే ఆయనకూడా హింసింపబడ్డారు. నాటి ప్రజలుచేసిన పరిహాసాన్ని సరకుగొనక, ఆయన సాంఘిక పునరుజ్జీవనానికి కృషి చేశారు. ఆయన మార్గాన్ని అనుసరించటమే ఆయనకు మనము జోహారులర్పించటమని.

ఈ వాక్యములలోని సత్యమును సాధించినవారు శ్రీ పంతులుగారు. వారు కడసారి సందేశమును శిష్యురాలైన శ్రీ అచంట లక్ష్మీపతిగారి కిచ్చిన చీటిలోని సారాంశమిది. "నా జీవితంలో సాధించవలసిన కార్యములెన్నో యున్నవి. అవి సాధించకమునే పూర్వమే అసువులు వీడవలసి వస్తున్నది. అయినా నా అనుచరులు, మిత్రులు, సంస్కారాభిలాషులు. నా యీ మిగిలిన బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. అజ్ఞానంలో, అమాయకత్వంలో జీవిత సంస్కారంలేని ప్రజాసామాన్యానికి విద్య, విజ్ఞానం, సమానత్వం, సంస్కారం కలిగించడానికి కృషి చేయాలని కోరుతున్నాను." అని తెలిపియున్నారు.

శ్రీ పంతులుగారిని గురించి శ్రీ సి. రాజగోపాలాచారిగారిట్లు తెలిపియున్నారు. "అకుంఠితమైన కార్యదీక్షతో, ఆయన అసత్యంతో యుద్ధంచేసి దేశాభ్యుదయానికి కృషిచేశారు. ఆయనను తండ్రిగా ఆంధ్రులు గర్వించడం సహజం, న్యాయం. ఒక్క ఆంధ్రులేకాదు, ఆయన సంగతి బాగా తెలిసిన దక్షిణ భారతీయులందరు గర్వించగలరు. శ్రీ వీరేశలింగం ఘనతను మనం నిర్మించి, భరతవరకే చిహ్నాలుగాక, ఆయన సాధించిన మహాత్కార్యాలే చాటగలవు".

ఇట్టి మహనీయునిగూర్చి "యుగపురుషుడు" అనుపేర శ్రీ నార్ల వెంకటేశ్వర

—తొరవ 10 వ పేజిలో

ప్రపంచ ఖ్యాతిగాంచిన, కేంబ్రిడ్జి ఇంగ్లండ్, దిస్ట్రిక్ ఇంగ్లండ్‌లలో యుండే "పై" - "బుష్" రేడియో కంపెనీల ఆధ్వర్యాన తయారుచేయబడిన

"బుష్"

మరియు

"పై"

రేడియోలు మావద్ద కొరకును అన్ని తరగతుల ప్రజలకు సరిపడే రేడియోలు - రూ. 250/- నుండి, రూ. 800/- వరకు కలవు. వెంటనే మా షాపుకు విచ్చేసి, పరీక్షించి, సంతృప్తిచెంది మా రేడియోలనే కొనండి.

రేడియో హౌస్
(గాంధీజీవిగ్రహంఎదుట)
ట్రంకురోడ్డు—నెల్లూరు

మరొక ప్రత్యేకత:-
అధునాతన ఎలెక్ట్రానిక్ పరికరాలతో, అత్యధికానుభవముగల రేడియో ఇంజనీర్లచే మీ రేడియోలను సకాలంలో సంతృప్తికరముగా రిపేరు చేసి యివ్వబడును.

నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 172 of 1962.

యంజర్ల రంగారెడ్డి —వాది.
(1) బయిరెడ్డి పిచ్చిరెడ్డి - (2) బయిరెడ్డి లక్ష్మినరసమ్మ —ప్రతివాదులు.

1-వ ప్రతివాదికి నోటీసు:-

యీ నెంబరు వాది ప్రతివాదులపైన పై కోర్టులో కంట్రిబ్యూషను Contribution రూ. 2400/- లు రాకోరి వాది దావాదాఖలుచేయగ 1-వప్రతివాదికి సమన్ సర్వుకానందున పై కోర్టులో 13-3-63 తేదికి వాయిదావున్నది. గనుక 1-వ ప్రతివాదికి పై దావావిషయం ఏదైన ఆక్షేపణ వుంటే పై తేది పగలు 10 గం॥ లోగా పై కోర్టులో మనవి చేసుకోవలెను. లేనంతట 1-వ ప్రతివాదిపైన యక్సుపార్టీగా తీర్మానించబడునని సంగతి బంధితముగా తెలుపడమయినది.

—ఆర్యా.దు శ్రీపతిరావు, వాదిప్లీడరు.

పార్వతీపురం డి॥ ము॥ కోర్టులో

O.S. 219 of 59. E.P. 88 of 62.

కంబంగి అప్పలస్వామి వగైరాలు —డిక్రీహోల్డర్లు.
నిశ్చింతుని జయరామచంద్రపాత్రో వగైరాలు —జెడ్జిమెంటు డెటర్లు.

పై నెంబరులో D. Hs. కు రావలసిన అసలు మొత్తం దర్కిలా ఖర్చులు రాబట్టుటకుగాను ప్రతివాదులకు పూర్తియైన హక్కు అనుభవములు కలిగియున్నటు వంటిన్ని, పార్వతీపురం సబ్ డి॥ చినమేరంగి గ్రామము జాబతా నెం 621 రు యిస్తిమెంటు యినాం కామిపోలం యున్నవాటినే పేరు గలిగినటువంటిన్ని వ్యాపాసాగరం, మాకిబంద, కామిబందల జలాధారం గలిగినటువంటిన్ని షుమారు య 8-45 ట్ల విస్తీర్ణం గల పల్లం భూములు 9-4-1963 తేదిన పగలు 10 గం॥ లగాయతు సా॥ 5 గం॥ వరకు పై కోర్టువారి యెదుట బహిరంగముగా యేలము వాబడును. ఋజ్జియైన చూచిన యితర భోగట్టాలు తెలియగలవు. తనఖాలు వగైరా బాధ్యతలులేవు.

సర్కారుపాట రూ. 8400/- లు.

—పి. యస్. పద్మనాభరావు, డిక్రీహోల్డర్లు అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

ప్రశ్నలను
ఈ క్రింది చిరునామాకే పంపాలి.
"శారద",
69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
మద్రాసు-33.

అల్లాడి వెంకటరమణ, నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణార్జునయుద్ధము' సినిమాలో ఒకచోట నాకు ఒక సందేహం కలిగింది. అది తప్పేనని అనుకుంటున్నాను. ఎందుకంటే శ్రీకృష్ణుడు అందరికి ఆయుధాలిస్తూ, సహదేవుడికి కూడా ఒక ఆయుధమిస్తాడు. అప్పుడతను వందనసమర్పణచేస్తూ 'అర్జునా' అని సంబోధిస్తాడు. ఇది తప్పుకదండీ?

జ: 'అర్జునా' అని సంబోధించి, అర్జునునితో ఏమైనా మాట్లాడినాడేమో.

కె. వినాయకుమార్

ప్ర: 'కులగోత్రాలు' అని పేరు పెట్టినటువంటి విశ్వరూపా ప్రొడక్షన్సువారు ఆ పేరును తీసివేసి (ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారు ఆ పేరును పెట్టుకున్నారుకదా!) యిప్పుడు ఏం చేస్తున్నారు?

జ: ఆ పేరు కోసమే విశ్వరూపావారు చిత్రం తీయదలచుకోలేదుగా! చిత్రం తీయగలిగినప్పుడు యింకోపేరు దొరకదా!

రామచంద్రారెడ్డి, పెదపవని

ప్ర: మా వూరికి వచ్చిన 'ప్రాయశ్చిత్తము' సినిమాకుపోతే, మా మిత్రుని ఉంగరము పోయినది. ఆ సినిమా చూచిన వారికి ఏదో ఒక ప్రాయశ్చిత్తము జరుగుతుందని నా అభిప్రాయము.

జ: మీ కేమిటి. ఆ నిర్మాతకే తగిన ప్రాయశ్చిత్తం జరిగింది.

పి. గౌస్‌మొహిద్దీన్, నెల్లూరు

ప్ర: అన్నపూర్ణావారి చిత్రంలో హీరో నాగేశ్వరరావు అని ముందుగానే తెలిసింది. కాని హీరోయిన్ ఎవరో?

జ: సావిత్రి.

ప్రసాద్, పినగల్లు.

ప్ర: రామారావుగారు అమర్య 'అల్లూరి సీతారామరాజు' చిత్రాన్ని తీస్తున్నారని విన్నాను. నిజమేనా?

జ: ఆప్రయత్నం విరమించుకొని ఎన్నేళ్ళో అయింది.

కె. వెంకటేశ్వర్లు, కావలి.

ప్ర: 'ఇరుగు పొరుగు' లో ఎల్. విజయలక్ష్మి ధరించిన పాత్ర సందుగను కుంటాను.

జ: అమెద్యాన్సు బాక్సాఫీస్ సూత్రమని దర్శకుని అభిప్రాయం.

యద్దనపూడి సురేష్,

ప్ర: సాంఘిక చిత్రాలు ఎక్కువ పేరు పొందుతాయా? లేక పౌరాణికచిత్రాలు ఎక్కువపేరు పొందుతాయా?

జ: సాంఘికాలే.

కనపర్తి పాపయ్య, పెద్దపవని,

ప్ర: ఆర్. నాగేశ్వరరావు నటించిన మొదటి చిత్రమేది? ఆఖరుచిత్రమేది?

జ: ఇంకా కీర్తిశేషులైనవారిని గురించికూడా తెలుసుకోవాలా?

మహ్మద్ ఖాశిం, కోట.

ప్ర: దేవిక నటించిన మొదటి చిత్రము, జమున పేరుపచ్చిన చిత్రము ఏది? అలాగే జమున చిత్రాలుకూడా తెలిపేది.

జ: దేవిక మొదటి చిత్రం, జమున మొదటి చిత్రమూ 'పుట్టిల్లు'. 'అత్తాఒకింటికోడలే' తెలుగు చిత్రంతో దేవిక, 'మిస్సమ్మ' తో జమున బరువైన పాత్రలతో పేరు కెక్కారు.

షేక్ చాంద్‌భాషా, నెల్లూరు

ప్ర: అంజలీదేవి తమ సొంత చిత్రాల్లోతప్ప మిగతా చిత్రాల్లో నటించదని చదివాను. అమాట ఎంతవరకు నిజం?

జ: అమెఅయితే ఆ నిర్ణయానికి వచ్చింది గాని, కొందరు నిర్మాతలు ఆమెనే కోరుతున్నారు. అయితే ఇప్పుడు నిర్మాణంలోనున్న చిత్రాలేకాని కొత్తగా ఆమెకేమీ చిత్రాలు రాలేదు.

రాఘవయ్య, విడవలూరు

ప్ర: హాస్యనటుడు హీరోగా నటించి శతదినోత్సవం చేయించుకున్న చిత్రమేదో తెలియజేస్తారా?

జ: రేలంగి నటించిన త్రాలున్నవికాని శతదినోత్సవాలుమాత్రం జరగలేదు.

కె. లక్ష్మీ మోహన్, ఆత్మకూరు


ప్ర: మీరు తెలుగు చిత్రసీమకు సంబంధించిన సందేహాలనే తీరుస్తారా? హిందీ చిత్రాలవికూడానా?

జ: ప్రస్తుతం తెలుగువరకే.

ఎన్. బి. పి. ఆర్. కరునూతల

ప్ర: ఇద్దరు మిత్రులు' చూచినతర్వాత ఒక సందేహం వచ్చింది. ఇప్పటిరోజుల్లో అత్తవారింటికి మేనాలో వెళ్తారా?

జ: జమీందారీఫాయిలో ఉన్నవారు అలాగే వెళ్తారు. అయినా ఆ కథ ఈ రోజుల్లోదేనని ఎవరు చెప్పారు?



భారత వ్యవసాయపరిశోధనాసంస్థ (ఢిల్లీ) వారి మార్చినెల సూచనలు

తెలుగు ఉగాది వచ్చేనెలలోనే. శోభకృతు సంవత్సరం పల్లెపట్టులకు శోభ తెస్తుందని ఆశిద్దాము. ఉష్ణత క్రమంగా హెచ్చే ఈ వేసవి కాలంలో నీరు పెట్టి సాగుచేసే పైర్లు ముఖ్యమైనవి.

చెరకు పైరు

చెరకుసాగు విషయంలో ఒక కొత్త అంశం తెలియవచ్చింది. చెరకు గడను నరికి విత్తనపుముచ్చెలను సిద్ధంచేసుకున్న తర్వాత వాటిని నాటడంలో ఆలస్యమైతే వాటి అంకురశక్తి తగ్గుతుంది. అవి నిండా దిగా మొలుస్తాయి. అలా నరికిన ముచ్చెలను రెండుమూడు నాలుగుగంటలవరకు నీటిలో నానబెట్టి నాటినట్లయితే అవి బాగా మొలకెత్తగలవని లక్నోలోని భారతచెరకు పరిశోధనా సంస్థలో ప్రవీణులుజరిపిన ప్రయోగాలవల్ల తెలిసింది. అలస్యంగా చెరకునాట్లువేసే రైతులు ఈఅంశాన్ని గమనించాలి.

చెరకునాటిన 10 రోజులతర్వాత ఎకరాకు 2½ పౌనుల 2-4 డి మందును 60 గ్యాలనుల నీటిలో కలిపి పిచికారీచేస్తే కలుపుమొక్కలు పుట్టినవి పుట్టినట్లు చనిపోతాయి. తర్వాత వెంటనే చాళ్ల మధ్య పైపాటుచేయాలి. ఇలా కలుపుమొక్కలను పూర్తిగా నిర్మూలించగలిగితే చెరకు దిగుబడిని నూటికి 25 వంతులు మొదలు 40 వంతులవరకు అధికంచేయవచ్చు.

చెరకుపైరుకు సరిగా నీరు పెట్టితే యెక్కువవంతు దిగుబడి వుంటదమేగాక యెక్కువశాతం చక్కెర దిగుబడిఅవుతుంది. చెరకు నాటినప్పటినుంచి ఏప్రిలు మధ్యభాగంవరకు ప్రతి 15 లేక 20 రోజుల కొకమారు నీరుపెట్టాలి.

పసుపు పంట

శ్రీరామనవమి వచ్చేలోపలే పసుపు పంటి దున్నితీయడానికి సిద్ధంగావుంటుంది. పసుపు తవ్వినవెంటనే పుచ్చు, దెబ్బ లేని పెద్దవైనా దుంపలను ప్రత్యేకంగా విత్తనం కొరకుయెంచి వసారాలో కుప్పలుగాపోసి తెగులుపట్టని పసుపుఆకుతో దట్టంగా కప్పాలి. కుప్పలమీదికి వేడిగాడ్పులు కొట్టకుండా, వాననీరుపడకుండా జాగ్రత్తపహించాలి. పెద్దకుప్పలలో కుళ్లు యెక్కువగా పట్టుకుంటుంది కాబట్టి మధ్యరకంకుప్పలు వేయడము మంచిది. కుప్పవేయడానికిముందు విత్తనాన్ని 0.5 శాతం సిరిసాన్ ద్రావణంలో పదినిముషాలుంచి తీసి ఆరినతర్వాత నిలవ చేస్తే కుప్పలోవిత్తనం కుళ్లిచెడదు. పసుపు తవ్విన వారంపదిరోజులలో వంట మొదలు పెట్టాలి.

అరటిసాగు

క్రొత్తగావేసిన గెలలను ఆకులతో కట్టి కాపాడాలి. జనవరిలో నాటిన మొక్కలకు వెనుకవేసిన మోతాదు ప్రకారమే (అనగా మొక్క 1-కి 4 ఔన్సుల అమోనియం సల్ఫేటు, 2 ఔన్సుల సూపర్ ఫాస్ఫేటు) ఎరువువేసి నీరు ఎక్కువగా పెడుతూవుండాలి. కర్పూర చక్కెరకేళి పక్వానికి రావడం ఆరంభమవుతుంది.

పొగాకు క్యూరింగు

మేలురకపు సిగరెట్టు పొగాకు ఉత్పత్తిలో క్యూరింగు చాలా ముఖ్యమైనదవటం చేత జాగ్రత్తగా పనిచేసే అనుభవంగల క్యూరరు అవసరం. ఆకుకు వుండవలసిన రంగు,ఇతరసుగుణాలనుకలుగజేయడానికి, బొగ్గుఖర్చు తక్కువకావడానికి పీలర్యో పద్ధతి రాజమహేంద్రవరపు పొగాకు పరిశోధనాలయంలో కనిపెట్టబడింది. ఆ పద్ధతిని మన రైతులు అనుసరిస్తే అయ్యే ఖర్చు, పట్టేకాలము తగ్గడమేగాక మేలురకపు ఆకుకూడ దిగుతుంది.

మార్చినెలాఖరుకు లంకపొగాకు కోతకు సిద్ధంగా వుంటుంది; ఆకు ఎక్కువగా పండకముందే కోతకోయాలి.

పెరటి తోటలు

పెరటి తోటలలో వేసవికి పనికొచ్చే కాయగూరల పెంపకానికి ఇప్పుడే పూనుకోవాలి. బెండ, సొర, ఆనపండ, ఇతర ఆకుకూరలపాదులు ఇప్పుడు పెట్టవచ్చు. ఉల్లి, వెల్లుల్లి మళ్ళకు త్రవ్వకం అవసరం. బంగాళా దుంపకు నీరుపెట్టడం మానాలి. వాటి ఆకులు ఎండినప్పుడు త్రవ్వి దుంపలనుతీసి చల్లగా, పొడిగా వుండేతావున చెక్కతంతెలపై నిలవచేయాలి. కొత్తగా నాటిన బొప్పాయి, అరటి, నిమ్మమొక్కలపై పడమటి ఎండపడకుండా గడ్డిచాపలను అడ్డంపెట్టాలి. పొరలీగంపైన, పుచ్చ తీగలపైన ఎర్రబంక, తెగులు కన్పిస్తే కొట్టివలకాల్సిన బూడిదగాని లేక 1 శాతం లిండేనుగాని కొట్టాలి.

పశువుల మేపు

పిల్లిపెసర, మినుము, ఉలవ, జనుము వంటి పప్పుజాతికిచెందిన మేతలలో మాంసకృత్తులు హెచ్చుగా వుంటాయి. కాని ఇవి పశువులకు కడుపు ఉబ్బరం కలిగించడం కద్దు. ముఖ్యంగా ఇవిలేతగా వున్నప్పుడు పశువులుతింటే కడుపు వుబ్బరం హెచ్చుగా కలుగుతుంది. అనగా మేసే మేతనుబట్టి పశువుకు కడుపు ఉబ్బరం వస్తుందన్నమాట. పశువుకు మేసే మొత్తంగ్రాసంలో పప్పుజాతికిచెందిన మేత నూటికి 30 పాళ్ళకు మించకుండా వున్నట్లయితే కడుపు వుబ్బరం రాదు. పశువుకు కడుపు ఉబ్బరం వచ్చినప్పుడు ఒకపాను అవిసెనూనెలో రెండు ఔన్సుల కర్పూర తైలం కలిపిపోయాలి. —(ఐ.సి.ఎ.ఆర్.)

31

మార్చి

1963

తేదీకి మీ జీవితభీమా పట్టాలు
పూర్తి చేసినచో
1963 మార్చి 31 వ తేదీ
కాలాంతమునకు

నాల్గవ
మదింపు ద్వారా

వెల్లడి కాబడిన లాభాలలో
పాల్గొనగలవు.

పూర్తి భీమా మొత్తమునకు 1963 మార్చి 31వ తేదీన అమలులో వున్న లాభాలతో గల పట్టాలన్నీ నాల్గవమదింపుద్వారా వెల్లడికాబడిన లాభములో భాగమునకు అర్హత కలిగియుండును. 1963 మార్చి 31వ తేదీకి జీవిత భీమా ప్రతిపాదనలు ఏవయితే అన్ని విధముల పూర్తి అయి పాలసీలుగా పరిగణింపబడునో ఆవిమాత్రమే బోనసు పొందుటకు అర్హత కలిగియుండును.

మీరు జీవిత భీమా చేయుగోరుతారని మాకు పూర్తి విశ్వాసము ఉన్నది. ఇప్పుడే జీవిత భీమా చేయుమని మా సలహా. మీరు జీవిత భీమా ప్రతిపాదనలు పంపడం ఆలస్యమైతే, అవి ఆ తేదీలోగా పూర్తి కాక, బోనసు పొందే అవకాశం జారిపోవచ్చు. అందువేత ఇప్పుడే మీ ఏజెంటుని కలుసుకొని, మీరు పంపే ప్రతిపాదనలు ఆ తేదీలోగా అన్నివిధముల పూర్తి అయేలాగున చూడండి. తక్కువ మొత్తమునకు పెట్టుబడి.చేయబడిన పట్టాలుగాని లేక 1963 మార్చి 31వ తేదీనగాని అంతమొందుగాని అగిపోయిన పట్టాలు గాని బోనసు పొందుటకు అర్హత పొందజాలవు.

యిప్పుడే లాభాలతోగల పట్టాలను కొని ఆఖరు తేదీన రద్దీ తగ్గించండి.

జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు

AIP/LIC-19-31

వీరేశలింగం

(4-వ పేజీ కొరకు)

రావు ఎమ్.ఎ. "వీరేశలింగ ంభాషా సేవ" ను గురించి శ్రీ తాపీ ధర్మారావుగారు, "సర్వతోముఖ సంఘసంస్కర్త" అను వ్యాసమును ఆచార్య శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారు "స్త్రీ పునర్వివాహోద్యమము" ను శ్రీ తెలికిచర్ల వెంకట రత్నంగారు "నవలావళి" అను వ్యాసమును శ్రీ పిటుకొరి బలరామమూర్తి, 'సంగ్రహ జీవితచరిత్ర' ను శ్రీ కల్లావగడ ప్రకాశరాయుడుగారు 'నాటి విమర్శనములు' అను వ్యాసములు శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మగారలు చక్కని శైలిలో, నవినరమైన విషయములను రచించి యున్నారు. ఈ వ్యాసములేకాక, పంతులుగారిని స్మరించుచూ, వారి గొప్పతనమును పద్యములుగా, గేయములుగా, పలువురు కవులు వ్రాసియున్నారు. అందు కొన్ని ఉదాహరణములతో కానవగును.

"ఆ దయార్ద్రతి, మాతృదేశాభిమాని
సంఘ సంస్కారధార దీక్షాతపస్వి,
అలరు వీరేశలింగ మహర్షి యొకడె
ప్రస్తుతాంధ్రోదయమునకు బ్రహ్మయగుచు"

అని శ్రీ రాయప్రోలు సుబ్బారావు,

"తెలుగువారల జాతకు దేశమునకు
ధిరకాలంబు కరతేర్చి భద్రముడు, ఘ
భోదయంబయ్యె నెవని కళోదయంబు
అట్టి వీరేశలింగాఖ్య నాత్మదలతు".

అని శ్రీ బాలాంత్రపు వేంకటరావు,

"కందుకూరి వీరేశలింగమునుగూర్చి
కవితలల్లియు వర్ణింపగలముగాని,
అతడు చెప్పినత్రోవలో నడుగుబెట్టి
నడువనేర్చుట సాధ్యమందుటకుగాదు"

అని శ్రీ క్రొత్త సత్యనారాయణచౌదరి,

"ఎడారులైన రమణీముఖాలను
ఎఱ్ఱని కుంకుమలద్దాడు,
కాంతల బ్రతుకుల దిద్దాడు,
మదించి పెరిగిన దురాచారమును
మత్తేభానికి మహాసింహమై
కంఠస్థలమున దూకాడు
కందుకూరి వీరేశలింగము"

అని శ్రీ దాశరథి,

"మరణమునకుదక్కి మరితిరుగుడిలేక
కలముదించవక్తి కవివరుండు
కందుకూరి కులంపు కాలుమెట్టినచోట
కాలుమెట్టలేదు కలుషలవము"

అని శ్రీ జాషువ,

"రాయి రప్పల పూజసేయుటను నిరసించి,
మంచిమనసె దైవమందిరమన్నావు,
సత్యవాక్యే మహాస్త్రముగా ప్రయోగించి
కుత్సితమ్ముల నాలిగూట్ల చీల్చినావు"

అని శ్రీ సి. నారాయణరెడ్డి,

"ధృతి నిశితము, ధృవతారకద్యుతి, తవ
దీయమూర్తి మెరయునుగాక!
శతశతాబ్దములకైనా మాకై
గతి దర్శకమగుగాక!"

అని శ్రీ పి. గణపతిశాస్త్రి,

"మగువ స్థైర్యత, మగువ ధైర్యత,
మాకి పొందెను తాను ధన్యత,
అభ్యుదయపంథాకాది పురుషం
దతని సంస్కృతి కూర్చు సంస్కృతి"

అని శ్రీ ఆరుద్ర,

"క్రొత్తక్రొత్త మార్గములుతీసి,
క్రొత్తక్రొత్త సుద్దమ్ములు తెరచి,
క్రొత్తక్రొత్త సర్గమ్ములు చేసి,
చిత్తమెక్కి విహరించినదెవరో,
చీకటిలో పడిపోతుంటే,
ఆకటితో చనిపోతుంటే,
దూరపువెలుగు తెచ్చినదెవరో?
ధీరని యూకలి తీర్చినదెవరో?"

అని శ్రీ విశ్వనాథ సత్యనారాయణ,

"కావ్యరచనవ్యాసంగం, కరుపుకొరకు
కాదు, కాదు,
విశ్వశ్రేయస్సుకని వివరించిన
వాడెవ్వడు?
అన్యసాహితులకు సరిగా, ఆంధ్ర
సరస్వతికిచూత,

సర్వాలంకరణమ్ములను సమకూర్చిన
శిల్పి యెవడు?"

అని శ్రీ కాళోజీ నారాయణరావుగారలు పంతులుగారిని ప్రస్తుతించుచు, రచించి యున్నారు. ఇవియేగాక శ్రీ యస్వీ జోగారావు, శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి, శ్రీమతి నాయని కృష్ణకుమారి, మల్లంపల్లి సోమశేఖరశర్మ మొదలగువారి వ్యాసము లిందుగలవు.

జగమెరిగిన యుగపురుషుని సమగ్ర జీవితవిశేషములను, సంఘ సంస్కారములను, తెలిసికొనదలచినవారికీ గ్రంథమెంతేని యుపకరించును. శ్రీ పంతులు గారి చిత్రములను, వారు నిర్మించిన సంస్థలనుగూడ యిందు చూడవచ్చును. ఆంధ్ర సభత్వము భక్తితో, కృతజ్ఞతతో సమర్పించిన అక్షర కుసుమాంజలి యీ వ్యాసావళి. ముత్యాల సరాలవంటి అక్షరాలతో నిగ్గులుదేరిన వారి వ్యాసాలతో, సర్వాంగ సుందరముగా, వెలువడిన యీ గ్రంథము సాహిత్యాభిలాషులకు సంభావ్యమైనది. ఒక మహనీయునిదివ్యచరితమును తెలిసికొనుట కిదృతి యొక దర్పణముగానున్నది.

—సురభి నరసింహము.

శివారెడ్డి పద్యాలు

బాబు రాజేంద్రప్రసాద్

పూజనీయమూర్తి, రాజర్షి బ్రహ్మర్షి,
శాంతిమాత నీతిశాస్త్రవేత్త,
కర్మయోగి విశ్వకల్యాణ సంధాత
నాన్న మన ప్రసాదు కన్నుమూసె!

తల్లడిల్లె నెహ్రూ, తపియించె ప్రెసిడెంటు
సర్వేపల్లి, కుమిలె సర్వజగతి
ప్రేమమూర్తి జాతిపిత బాబురాజేంద్రు
డస్తమింప తమము అలముకొనియె.

నిన్నపోలు ఋషులు, నెహ్రూజతర్వాత
బాపుజీకి పిదప భరతభూమి
యింకబుట్టబోరు యాశతాబ్దమునందు
పుత్తమాటగాదు వున్ననిజము.

పేక్ కాలేషా

కమ్యూనిస్టుపార్టి కామందు కాలేషా
అంతరించిపోయె హార్టుఫెయిలు!
పక్త మాస్కోనిష్ట పార్టీతో పనిలేదు
నోరుగలిగినోడు క్యారెకరవాజ.

రష్యా మిగ్ విమానాలు

కగ్గరకము రెండు మిగ్గిమానాలిచ్చి
నెహ్రుంగారి కళ్ల నీళ్ళుతుడిచె
యిప్పటాలమారి కృశ్చేవు మామయ్య
తెగున మనకు దాంతో తెల్లవార్నా?

పి. వి. సుబ్బారెడ్డి

పి. వి. సుబ్బారెడ్డి
నీ వైసచేర్మనువంటు నిన్ననేవిన్నా
యీవార్త, సీమ ప్రతిభకు
సేవానిరతికి యిదొక్క చిహ్నముదూవే

ఇంద్రగంటి

ఆస్తిపాస్తులేన్నో, అధికారమదియెన్నో
చదువుసాములేన్నో, సంపదేన్నో,
తల్లిదండ్రులేన్నో, తానేన్నో మూనాళ్ళ
భాగవతము తోలుబొమ్మలాట.

నాయన సుబ్రహ్మణ్యమ!
కాయము అస్థిరము, తీరెకాలముమీ ఆ
బ్బాయికి, విలవిలాడు
పోయినోడు రాడు మజిలిపో యింతకితో.

పల్లెలు

(5-వ పేజీ తరువాయి)

జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కోరా ఇత్తిన చిన్నయ్యగారు మున్సిపల్‌గా జిల్లాలో ఎన్ని తాలూకాలున్నా, పరిషత్తులో ఎప్పుడూ ఆత్మకూరు తాలూకాయే ప్రస్తావనకు వస్తుంటుందని, ఆత్మకూరు తాలూకాను వాషింగ్టన్ (అమెరికా) ను చేయుటకు శ్రీ సంజీవరెడ్డి ప్రయత్నిస్తున్నట్లున్నదని ధలోక్తించారు. శ్రీ ఎం. విజయరత్నంగారుగూడా ప్రసంగించారు.

హైస్కూలు, హాస్టలు కృషికుడు శ్రీ వి. రమణయ్యనాయుడు ఆహూతులకు స్వాగతం చెప్పారు. హెడ్మాస్టరు వందన సమర్పణం గావించారు. శ్రీ కె. రామచంద్రరావు వేణుగానం వీనులకు విందు చేసింది. —ఓ. వి.

పంచాయతీ అధ్యక్షుని భార్యకు శిక్ష

కనిగిరి తాలూకా పిరల్ప్రాపురం పంచాయతీ అధ్యక్షుడు మన్నెం పిరయ్యగారి భార్య అనంతమ్మ, గత 18 తేదీ పామూరు శ్రీ కొరిమేటు శేషయ్యగారింటిలో నాయత చెన్నమ అనునామెయొక్క బంగారు గొలుసును అపహరించిందని రిపోర్టుకాబడి, కేసుపెట్టబడగా, కనిగిరి సెకండుక్లాసు మేజిస్ట్రేటుగారు కేసును విచారించి, సదరు అనంతమ్మకు ఒక సంవత్సరం శిక్ష విధిస్తూ, సత్ప్రవర్తనకు వెయ్యిరూపాయలకు పూచీ తీసుకుంటూ తీర్పుచెప్పినట్లు తెలుస్తున్నది. —మా. వి.

బొమ్మిరెడ్డిపల్లెలో 144 వ సెక్షన్!

భూమి తగాదాలో రైటింగుజరిగి, తొమ్మిదిమందిగాయపడిన కనిగిరితాలూకా బొమ్మిరెడ్డిపల్లెలో 144 సెక్షన్ ప్రవేశపెట్టినట్లు, గ్రామం యిప్పుడు ప్రశాంతంగా వున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ అబ్దుల్ ఖాదర్ చెప్పారు. —మా. వి.

కావలి వార్తలు

కావలి కళాశాల సైన్సు విద్యార్థులకు సైన్సు సంఘం డాక్టరు డి. వి. ధరణి అధ్యక్షతన సభజరిపి వీడ్కోలిచ్చింది.

శ్రీయుతులు ప్రిన్సిపాల్ ఎస్. వి. భుజంగరాయశర్మ, లెక్చరరు బొడ్డ రామచంద్రారెడ్డి, దీపాల కృష్ణమూర్తి, కానుకొల నరసింహారావు, తి.తి. కె.మూర్తి, ఎజ్. జి. పిళ్ళెగారలు మాట్లాడుతూ వృక్షశాస్త్ర విద్యార్థులు ప్రతిసంవత్సరం ఎక్కువమంది ఉత్తీర్ణులు కావడం ముదావహమని, ఈ సంవత్సరం అందరూ విజయులు కావాలని ఆశీర్వదించారు.

కార్యదర్శి శ్రీ వి. సుబ్బాకరరావు నివేదిక సమర్పించారు. విద్యార్థులు సి. హెచ్. రమణయ్య, ఆర్. వెంకటేశ్వర్లు, ఎం. నాగరాజరావు, జిలానిబాషా, కుమారి వి. సులోచనానాయుడు, కుమారి ఉషో లత ప్రభృతులుగూడ మాట్లాడారు.

శ్రీ సుబ్బాకరరావు వందన సమర్పణం చేశారు.

' ' '

కీర్తిశేషుడు రాజేంద్రబాబు శ్రద్ధాంజలి సభ తాలూకాఫీసు ఆవరణంతో 1. శేషిపాయులకాలం బోరులు-సమితి-రివిన్యూశాఖ సంయుక్త అధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. సమితి అధ్యక్షుడు శ్రీ వేమిరెడ్డి అయ్యపరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభలో ప్రసంగిస్తూ, శ్రీ కానువేల రామస్వామి, "రామాయణంలోని జనక మహారాజుకు రాజర్షి గుణాలన్నీ వుణ్నై అంటుంటారు. అదివింతమాత్ర మోహనండూచతేదు. కాని ఆ గుణాలన్నీ పూర్తిగా శ్రీ రాజేంద్రప్రసాద్‌లో రోటుచేసుకున్న వనడానికి ఎలాంటి సందేహంలేదు" అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి, శ్రీ ఎం. మాధవరావుగారలుగూడా వుపన్యసించారు. తాసిల్దారు శ్రీ డేవిడ్ వందన సమర్పణం గావించారు.

' ' '

ఇప్పుడు విచిత్రమైన పద్ధతిలో మోసం జరుగుతున్నది. మగవారు ఇంట్లోలేని సమయంలో, సుమారు 18 ఏండ్ల బాలుడు, ముఖ్యంగా ఉపాధ్యాయుల ఇండ్లకువచ్చి అయ్యవారు డబ్బు తెమ్మంటున్నాడని చెప్పి తీసైనబొట్ల తీసుకవెళ్ళడం జరుగుతున్నది. వక్షంరోజులక్రిందట ఒక వుపాధ్యాయుని ఇంట్లో రెండు రూపాయలు తీసుకవెళ్లాడు. ఇంకొక ఉపాధ్యాయుని ఇంట్లోగూడా ఆ పిల్లవాడు అటువంటి ప్రయత్నమే చేసాడుగాని, సమయానికి ఇంట్లో డబ్బులేనందున, అతనికి అదృష్టం ప్రతికూలమైంది. అతడెవరో ఇంతవరకు పట్టుబడలేదు. —మా. వి.

విడవలూరు హైస్కూలు

ఒక విద్యార్థివుత్తరంనుండివున్నదున్నట్లు— "...ఆ ద్యొర్లు ఒక్కరూ చదువు చెప్పరు. హెడ్మాస్టరును మార్చారేగాని, తగవు పెట్టుతున్న రైటరును, టీచర్లను మార్చలేదు. వచ్చిన హెడ్మాస్టరు కొత్త కొత్త వద్ధతులను పెట్టాడుగాని వినేదెవరు? పాత అయ్యవార్లు పోలేగాని లాభంలేదు. రెండుక్లాసులు చెట్లక్రిందవున్నాయి. పంపు ఎండిపోయింది. రెండు పసారాలకు వచ్చే శేదిపోయింది. గ్రౌండులో వానాకాలం మోకాటిలోతు నీళ్లు! ఆప్రాంతం అదవా క్లర్కంతా ఇది పెద్ద పాయఖానాదొడ్డి!

"ఓ శేఖరయ్యా! మీ కోటలోనేగాక మాపూరులోగూడా కలిగినోళ్ళను ఖర్చు పెట్టమను. లేకుంటే మిడిలిస్కూలు చేస్తామని చెదరించు"

మొదటి పేరాలోని విషయాలు జిల్లా పరిషత్తు గమనించవలెను.

వెలిగండ్ల సబ్‌పోస్టాఫీసు

సబ్‌పోస్టాఫీసును కనిగిరి పోస్టల్ ఇన్స్పెక్టరుగారు గత 28 తేదీ ప్రారంభోత్సవం చేసారు. సమితిఅధ్యక్షుడు, శాసనసభ్యులైన శ్రీ పులి వెంకటరెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ యిచ్చట త్వరలో టెలిగ్రాం, టెలిఫోన్ సౌకర్యాలుగూడా కల్పించవలసిందిగాకోరారు. బి.డి.ఓ. శ్రీ యస్. మాలకొండయ్య, హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ టి. వి. సుబ్బారావు, పంచాయతీఅధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డిగారలు గూడా వుపన్యసించారు. పోస్టుమాస్టరు శ్రీ వెంకటసుబ్బయ్య వందనసమర్పణం గావించారు. —ఎస్. వెంకటేశ్వర్లు.

కనిగిరి కంకరకుప్పలు

తారురోడ్డువేయించుటకు తూర్పు పడమర బజార్లలో కంకర తోలించి ఆరు నెలలు దాటింది. అసలే ఇరుకు గొందెలు; అందులో ఈ గుట్టలు. రాకపోకలకు బాల యిబ్బందిని కల్గిస్తున్నవి. ఇప్పటికైనా రోడ్డుపని పూర్తిచేసి, ఏటి అసౌకర్యాన్ని తొలగించాలని పంచాయతీవారిని కోరుతున్నాను. —పౌరుడు.

కనుపర్తిపాడు

(5 వ పేజీ తరువాయి)

వెలసిన పుట్టనుచూడాలనే కుతూహలంతో త్రోసుకవస్తున్న ప్రజలను ఆపుటలో పెట్టడం పోలీసులకేగాక, అధికారిగావచ్చిన మున్సిఫుమంది ఆ గ్రామస్థులకుగూడా సాధ్యంగాకపోయింది. పూలు, పండ్లు, కొబ్బరి చిప్పలు, కోడిగ్రుడ్లతో పుట్ట కనబడనేలేదు. మామూలుగా నాలు గడుగులెత్తున్న ఆవుట్ట పిటివల్లఎనిమిదడుగులైన దేమోననిపించింది. భక్తులు చెప్పిన టెంకాయలను బజారుమంది పూచిరి సలువులో కుండా, తలమెత్తకుండా కొడుతున్నా సాధ్యమయినట్లు లేదు. పుట్టవద్ద పూజలు సాధ్యంగాక కాబోలు, విశాలమైన ఆ ప్రదేశంలో ఎక్కడుంటే అక్కడ టెంకాయలు కొట్టి హారతులిచ్చి నమస్కరిస్తూండడం కనుపించింది. టెంకాయనీళ్ళతో పుట్టచుట్టూ దాదాపు అరవై మువ్వై అడుగుల ప్రదేశం పాదాలు మునిగేటట్లు ఒక మడుగైనది. స్వామివారి సాక్షాత్కారాన్నిపొందిన ధన్యజీవి ఏకాంబరం శేషయ్య పుట్టవద్ద ధ్యాన నిమగ్నుడై నిల్చుని పూజలుచేసిపోయే భక్తులకు కుంకుమ విభూతి ప్రసాదిస్తుండినాడు. వేసేటో మాట్లాడించ ప్రయత్నించానుగాని, అతను మాత్రం పెదవి విప్పలేదు, చలించలేదు; అతని ధ్యానంలో అతనుండినాడు.

పుట్టచుట్టూ రెండుమూడు వందలమంది స్త్రీలు తడిబట్టలతో, సంతానాపేక్షతో కాబోలు, గంటల తరబడి పడి వరవడి వున్నారు. రోగపీడితులు స్వామివార్లొవ్వరుని కటాక్షానికి నెమ్మదిగా ప్రదక్షిణాలు చేస్తుంటే, పెడబొబ్బలతో, ఒడలుతెలియని శివంతో, అడ్డువున్నవారిని నెట్టివేసుకుంటూ వరుగులుదీస్తున్నారు— భూతపీడితులు! ఈ వింతదృశ్యాలనుచూస్తూ ఆశ్చర్యపోతున్నారు పదినిముషాలు. ఇసుకవేస్తేరాలని జనం, పుట్ట, శేషయ్య, వరకాంక్షాపరులు— ఇవే అప్పటి స్థూలదృష్టికి కనపడేవిషయాలు. అంతర్నేత్రంకలవారికి మరేమేమి ప్రకాశాలు, మహాత్మ్యాలు సాక్షాత్కరిస్తవో మనకు తెలియదు.

ఒకనాడు నిర్జనంగా, చెట్టుపుట్టలతో వున్న ప్రదేశం ఈనాడు దైవానికి నెలవైనది; వేలాదిభక్తులతో కళకళలాడుతున్నది. శేషయ్యకు స్వామివారి ప్రత్యక్షంకావడం నిజమా? పుట్టలో ప్రతిష్ఠితంగావడం యదార్థమా? తన పూజాదికాలు అతనిని జరపమని ఆదేశించడం సత్యమా? లేక ఏదో భ్రమలో శేషయ్య కనిన ఒక కలా? లేక స్థలభోగమా? ఏమో చెప్పగలరు! కాలమే ఇందులోనిసత్యాన్ని చాటవలసివున్నది.

ఫిబ్రవరి 9 తేదీ శేషయ్యకు కనుపడినప్పుడు, తాను ఐదవ ఆదివారం—అంటే మార్చి 10 తేదీ—నిజరూపాన్ని చూపగలనని చెప్పాడని అంటారు. దీనిని ధృవపరచుకునే అవకాశం నాకు కలుగలేదు. మొన్న ఆదివారమే పదివేలమందికి తక్కువ లేకుండా ఆకర్షించిన ఈ మహాత్మ్య 10 తేదీ యింకెన్ని వేలమందిని ఆకర్షించగలదో ననిపిస్తున్నది. చూస్తాం.

2 తేదీ శనివారంరోజు బండ్లపాళెము నకుచెందిన రోగపీడితురాలైన ఒక హరిజన స్త్రీ ఈ స్వామివారినిచుట్టూ ప్రదక్షిణాలుగావిస్తూ, అప్పుడే ముక్తి పొందిందట. —మా. ప్ర. వి.

పంచాంగం

మార్చి 25 తేదీవరకు ఫాల్గుణమాసము.

దేశకాల పాత్రతలు

ఈమాసం 5 సోమవారములు వచ్చినవి. ఇట్టి సుఖ సుభిక్ష క్షేమ ప్రశాంతికి దోహదకారిగాయున్నను, పాలనావిధాన భయాందోళన, ద్రవ్యకొరత, అవినీతి, యీతిబాధ యిత్యాదులు కలుగుచుండును.

నూతన వర్షమ్

రాబోవు శోభకృతు సంవత్సరం గ్రహస్థితి అంత శుభప్రదముగాలేదు. గాన సర్వస్వములు సరసముగా యుండవు.

మార్చి తిథులు

9 శని	చతుర్దశి	ప. 11-05 గం.వ	
10 ఆది	పూర్ణిమ	ప. 12-13 గం.వ	
11 సోమ	బహుళ పాడ్యమి	ప. 1-43 గం.వ	
12 మంగళ	విదియ	ప. 3-26 గం.వ	
13 బుధ	తదియ	సా. 5-18 గం.వ	
14 గురు	చవితి	రా. 7-08 గం.వ	
15 శుక్ర	పంచమి	రా. 8-57 గం.వ	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కావాలి

*

శ్రీ కల్యాణరామాకంపెని, కలిచేడుకు (via గూడూరు, నెల్లూరుజిల్లా) మైనింగ్ డిప్లొమాకలిగిన ఒకమైను ఆఫీసరున్నా, అండర్గ్రవుండు సర్వే అనుభవం కలిగిన మైను సర్వేయరున్నా కావలయును. జీతం రూ. 120 లు. ప్రొబేషన్ ఒకసంవత్సరం. పూర్తి వివరములతో ఏజెంటుకు అర్జీలు చేసుకోవలెను.

నెల్లూరు మున్సిపాలిటీవారి ప్రకటన

1-4-63 తేదీ మొదలు, 31-3-64 తేదీవరకు స్టోన్‌హౌస్‌పేట కూరగాయల మార్కెటులో పీజు వసూలు చేసుకొను హక్కుయున్నా, వైకనురోడ్డు మార్కెట్టు ఎదురుగాయుండు ఖాళీస్థలము 1963-64 సంవత్సరం పాడుకొను హక్కుయున్నా, హిందూస్మశానభూమిలోని ఫలవృక్షములు 1963-64 సం॥రం పాడుకొను హక్కుయున్నా, నెల్లూరు మున్సిపల్ పరిధిలో రోడ్లుఅందులలో 12 స్థలములలో బంకులు వుంచుకొనుటకు 1963-64 సంవత్సరము అద్దెకు తీసుకొనుహక్కుయున్నా 1-4-63 తేదీ లగాయతు 31-3-65 తేదీవరకు మద్యాను జస్టాండులోని 6-వనెంబరు రూము పాడుకొనుహక్కుయున్నా మున్సిపల్ ఆఫీసువద్ద 11-3-63 తేదీ సోమవారము ఉదయం 9 గంటలకు బహిరంగముగా యాలము వేయబడును. సదరు వేలము షరత్తులు, ధరావత్తులు, గుత్తనిబంధనలు వగైరాల వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

—జి నరసింహస్వామి,
కమీషనరు.

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

E P 157 of 61 S C 62 of 49

అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ తరఫున కమీషనరు, అనంతపురం. —డిక్రీహోల్డరు.

యస్. మస్తాన్‌సాహెబ్, తండ్రి పేరు ఇమాంసాహెబ్, కంట్రాక్టరు, అనంతపురం. —జడ్జిమెంటు డెట్టారు.

పై నెంబరులోని డిక్రీహోల్డరు జడ్జిమెంటు డెట్టారుయొక్క క్రింద షెడ్యూలు దాఖలా అస్తిని యాలమునకుకోరియుండగా పైకోర్టువారు తమకోర్టులో 18-3-63 తేదీన ఉదయం 11 గ॥నుండి సాయంకాలము 5 గం॥ వరకు బహిరంగముగ యాలము వేయునట్లు ఉత్తర్వుచేసినారు.

షెడ్యూలు

అనంతపురం రి॥ డి॥ సదరి సబ్ రి॥ డి॥కు చేరిన అనంతపురం గ్రామం మునిసిపల్ వార్డు నెం. 21/5, అసెస్మెంటు నెం. 7102 బ్లాకు నెం. 13-బి, స. నెం. 1956 గల యింటికి

చెక్కుబందు:— తూ॥ 8 వార్డు స్కూలు రోడ్డు ద॥ బయలు ప॥ బయలు ఉ॥ బయలు స్థలం తూ॥ ప॥ 24 అడుగులు ఉ॥ ద॥ 28 అడుగులు

పై అస్తిని సదరు నెంబరు జడ్జిమెంటు డెట్టారు 6-8-52 వ తేదీన మల్లప్ప అనువతనికి నూటికి నెల 1-8 చొ॥ 1 మేరకు రు. 1000/- లకు వ్రాయించి యిచ్చిన అయకం బాకీకిన్ని

2. సదరు నెంబరు జడ్జిమెంటు డెట్టారు 7-4-53 న బావరు హుసేన్‌సాబు అనువతనికి నూటికి నెల 1-8 రు 0-12- లు మేరకు రు. 2000/- లకు వ్రాయించి యిచ్చిన అయకం బాకీకిని అవగా రెండు అయకం బాకీలకులోబడి సర్కారు సవాలు రు 500/- లు.

—యం. కె. మల్లిరెడ్డి, అడ్వకేటు.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

రూములు బాడుగకు యివ్వబడును

శ్రీ తిప్పరాజు సుబ్బయ్య సత్రం ఖాళీస్థలములో ట్రంకురోడ్డు వెంబడి తొమ్మిది షాపు రూములు నిర్మించుచున్నాము. సదరు రూములు బాడుగకు తీసుకోదలచినవారు షరతులు వగయిరా వివరములకు యీ క్రింది చిరునామా వారివల్ల తెలుసుకోవచ్చును.

—పద్వేటి విశ్వనాథరావు,
ప్రెసిడెంటు,
తిప్పరాజు సుబ్బయ్యసత్రం ట్రస్టుబోర్డు,
నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. A. 882, 917 of 62

M. Ses 393 of 1947

యస్. నరయప్పశెట్టి —డిక్రీహోల్డరు.
కె. యస్. యస్. హుస్సైంచెట్టి —రెస్పాండెంటు.

ఈ నెంబరున వాది పిటీషన్లు దాఖలు చేసినందున రెస్పాండెంటు ఆక్షేపణకు గాను 15-3-63 తేదీకి వాయిదా వేయబడివున్నది. గనుక యీ పిటీషనులను గురించి 1-వ రెస్పాండెంటుకు ఆక్షేపణ ఉన్నయెడల వాయిదారోజు వుదయం 11 గంటలకు పైకోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషనులను యక్సుపార్టీగా విచారించి తీర్మానించబడును.

—ఆర్. వి. కృష్ణమూర్తి,
డి॥ హో॥ అడ్వకేటు.

నెల్లూరుజిల్లా

అఫిషియల్ రిశీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు I. P. 5 of 54

(1) అనుమకొండ వెంకయ్య, తండ్రి కృష్ణయ్య, (2) అనుమకొండ వెంకట నారాయణ, తండ్రి వెంకయ్య—సాకిన్ - కావలి. —ఇన్సాల్వెంట్లు.

పై నెంబరు ఇన్సాల్వెంట్లవల్ల రావలసిన బాకీలకు అయా క్రెడిటర్లుతమ బాకీ రుజువు పత్రములను యీ ఆఫీసులో 1-4-63 తేదీ పగలు 3 గం॥లోగా దాఖలు చేసికోవలెను. అట్లు దాఖలుచేసుకోనివారికి డివిడెండు పంచియివ్వబడదు.

—బి. విశ్వనాథం, ఆ॥ రిశీవరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

I. A. No. 724 of 1962

O. S. No. 91 of 1961.

పులిగుండ్ల గురుమూర్తి —వాది.
వేటు రామమ్మ (భర్త లక్ష్మయ్య) ... —ప్రతివాది.

యీ నెంబరు వాది ప్రతివాదిమీద పొందబడిన ప్రిలిమెనరి డిక్రీనిబట్టి పైనల్ డిక్రీ యిప్పించగోరి పిటీషన్ దాఖలుచేసియున్నాడు. ప్రతివాదికిగల ఆక్షేపణలను 19-3-1963 తేదీన పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—సి. ఆదినారాయణమూర్తి,
వాదిప్లీడరు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట—నెల్లూరు

బడ్జెటు: శాసనసభ చర్చ

(3 వ పేజీ తరువాత)

మాట సత్యం. అతే రహస్యంగా దాచివుంచిన బంగారం అంతాగాని, చాలావరకు గాని పైకి రావడానికి విజయవంతంగా తోడ్పడినదని ఖచ్చితంగా చెప్పడానికి వీలు లేదు. పైపెచ్చు ధనవంతులు తమవద్ద వున్న ధనాన్ని, బంగారాన్ని, బంగారు ఆభరణాలను కొని లోగడే దాచివుంచిన బంగారం నిలవలను మరింత పెంచడానికి ప్రోత్సాహకరమైన తోడ్పాటు జరిగింది. బంగారపు బాండ్లరూపంలో తమవద్ద ఉన్న ధనాన్ని ప్రజలు పెట్టుబడి పెట్టాలన్న లక్ష్యం పరిమితంగామాత్రం నెరవేరింది. బంగారం బంగారం రూపంలోనే రహస్యంగా నిలవ చేయబడుతున్నది.

మంది బంగారంతో ఆభరణాలు చేయడానికి వీలులేకుండాపోవడం స్వర్ణకారులలో నిరుద్యోగ సమస్య బయలుదేరింది. స్వర్ణకారులు వేరే ఇతర వృత్తులు చూచుకోవాలని, కొత్త వృత్తి శిక్షణపొందాలని చెప్పడం తేలికే.

స్వర్ణకారులలో నిరుద్యోగం

అనేక సంవత్సరాలు ఒకవృత్తి చేస్తున్నవారు ఉన్నట్టుండి ఇంకోవృత్తి చేపట్టడం ఎంత కష్టమో మనం గుర్తించాలి. ఇంతేగాదు. 14 క్యారట్ల బంగారంతో ఆభరణాలు చేయడంలో శిక్షణ పొందడం కూడా ఒక సమస్యే. అందుకు అవసరమైన ప్రత్యేకరకం యంత్రాలను దిగుమతిచేసుకోవడంగాని లేక మనదేశంలో తయారుచేయడంగాని జరగకపోతే 14 క్యారట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయడం క్లిష్టమయినదని అని అనుభవమున్నవారు చెపుతున్నారు. శాసనసభలో పలువురు సభ్యులు చెప్పిన విషయాలను బట్టిచూస్తే యీవాదన అంత హేతురహితం కాదని తెలుస్తోంది.

అది జరిగేవరకూ యీలోగా బంగారం ఆభరణాలు తయారుచేసేవారికి యిమయా తన తప్పదు. వారిసంఖ్య తక్కువే. ఐనా వారితో కలిపి దేశంలో ఇదివరకే ఎక్కువగావున్న నిరుద్యోగులసంఖ్య ఎక్కువగా పెరుగుతుంది. దీనివల్ల కలిగే దుష్ఫలితాలు నిర్లక్ష్యం చేయడానికి వీలులేదు.

బంగారపు పనిచేసేవారు చెదురుమదురుగా ఉన్నందున వారికి సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోమనడంకూడ అంత సాధ్యంకాదు. బంగారపు పనివారికి ప్రత్యామ్నాయవృత్తి కల్పించే అందుకు వివిధ రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి ఒక పథకాన్ని రూపొందించాలని రాష్ట్రప్రభుత్వం వెంటనే కేంద్రప్రభుత్వానికి సూచించడం సమంజసం.

విద్యుచ్ఛక్తి కార్యక్రమాలు

తృతీయ ప్రణాళికాకాలం ఆఖరుకు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఐదులక్షల కిలోవాట్లవరకు పెరగగలదని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆశాభావాన్ని వెలిబుచ్చారు. లోగడ జరిగినదానినిబట్టి ఇప్పుడు జరుగుతున్న దానినిబట్టి ఇది కేవలం ఆశావాదమనే అనుమానానికి తావున్నప్పటికీ, ప్రస్తుతం చేపట్టిన కార్యక్రమాలు సత్వరం అమలుజరిగి, వాటినిమిత్తం కోరినే అవసరమైన యంత్రపరికరాలు తక్షణమే నెలకొల్పబడితే, ఆ వుత్పత్తి లక్ష్యాన్ని సాధించవచ్చు.

ఇప్పుడు చేపట్టిన ప్రాజెక్టులలో ముఖ్యమైనది కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు. దీని మొదటిదశలో 120,000 కిలోవాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి అవకాశంవుంది. సింగరేణి బొగ్గుగనులలోని బొగ్గు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి వినియోగించుకునే యీ ప్రాజెక్టు త్వరలో పూర్తికావాలి. దీనికి సంబంధించిన పథకాన్ని త్వరలో అవసరమైన నెలకొల్పవలసిన యంత్రపరికరాలు సత్వరమే నెలకొల్పాలన్న విషయాన్ని ఆ ప్రాజెక్టు నిర్మాణానికి సహాయమిస్తున్న ప్రపంచ బ్యాంకుకు తెలియజేయాలి.

రెండవది ఎగువసీలేర్ప్రాజెక్టు. దాని క్రిందమరో 120,000 కిలోవాట్లవిద్యుచ్ఛక్తి తొలిదశలో ఉత్పత్తికాగలదు. తుంగభద్ర హైడెల్ పథకాన్ని విస్తృతపరచడం, రామగుండంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అదనపు థెర్మల్ సెట్లను త్వరలో నెలకొల్పడం అవసరం.

కొత్తగూడెం ప్రాజెక్టు సత్వర నిర్వహణకు, హైదరాబాదు, నెల్లూరు, రామగుండాలలో అదనపు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరికరాల ఏర్పాటుకూ, వెంటనే చర్యలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వంయొక్క విధి, బాధ్యతకూడ. హైదరాబాదులో రెండు 10,000 కిలోవాట్ల గ్యాస్ టర్బయిన్ల స్థాపనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అందువల్ల తెలంగాణాలో, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్య పట్టణాలలో విద్యుచ్ఛక్తి కొరత తీరుతుంది.

ఇవన్నీ జరిగితే 1965-66 నాటికి 592,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఏర్పడి, వెంటనే 447,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది. అప్పటికి మూడవ ప్రణాళిక అంతంనాటికి విద్యుచ్ఛక్తి వాడకం 591,000 కిలోవాట్లకు పెరగాలని అంచనాకాబట్టి 1965 నాటికి విద్యుచ్ఛక్తి కొరత 144,000 కిలోవాట్లు ఉండనే ఉంటుంది.

క్రొత్త సూచనలు

ఈ సందర్భంలో ఈ మధ్య ఢిల్లీలో సమావేశమైన కేంద్ర, రాష్ట్ర విద్యుచ్ఛక్తి అధికారులు, నిపుణులు చేసిన ఒకసూచన యొక్క నిజార్థం ఏమిటి అని ఆలోచించవలసివుంది. కేంద్రవిద్యుచ్ఛక్తి అధికార సంస్థను బలంచేయాలని, దేశాన్ని ఏడు భాగాలుగా విభజించి, ప్రతిప్రాంతం ఒక విద్యుచ్ఛక్తి అధికారసంస్థను ఏర్పాటుచేసి వానిద్వారా విద్యుచ్ఛక్తి వుత్పత్తి, సరఫరా కార్యక్రమాలను అన్నింటినీ జరపవలసిందని యీ సూచనలోని ప్రధానాంశాలు.

ఈ విధంగా దేశం ఏడుభాగాలుగా చేయబడ్డప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కొంత భాగం ఒకగ్రిడ్‌లోకి, మరికొంతభాగం ఇంకొక గ్రిడ్‌లోకి ఇమడ్చబడుతుంది. ఇట్టి విభజనవలన మన విద్యుచ్ఛక్తి వుత్పత్తి పథకాలు, కార్యక్రమాలు ఏవిధంగా మారుతాయి, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న విద్యుచ్ఛక్తి కొరత, ఇతర సమస్యలు ఏవిధంగా పరిష్కారం అవుతాయి అనే ముఖ్యప్రశ్న ఉదయిస్తుంది. దీనిని గురించిన వివరాలు సేకరించడానికి వాటివల్ల ఏర్పడే సాధకబాధకాలను ఎదుర్కోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రప్రథమంలోనే చర్యతీసుకుంటుందని ఆశిద్దాం.

వెనుకబడ్డప్రాంతాల అభివృద్ధి

ప్రణాళికామంత్రి శ్రీ చెన్నారెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో వెనకబడియున్న ప్రాంతాల అభివృద్ధి పథకాన్ని గురించి చేసినప్రకటన చాల నిరాశాజనకంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంసూచన అనుసరించి రాయలసీమ, తెలంగాణాలో కొన్ని బాగా వెనుకబడియున్న ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధికి ఎనిమిదిన్నరకోట్ల రూపాయల కార్యక్రమం తయారుచేయబడింది. కేంద్ర ప్రభుత్వం ఆ కార్యక్రమానికి కావలసిన డబ్బు కేటాయిస్తామనడంకూడ జరిగింది. కాని ఇప్పుడు ఆపథకానికి ఖర్చు ప్రణాళికా ఖర్చుక్రింద జమకట్టాలా అనేప్రశ్న కేంద్రం లేవదీయడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆ సొమ్మును తన ఆదాయంలోనించి ఖర్చు చేసేస్థితిలో లేనందువల్ల దాని ఆచరణ పూర్తిగా సందేహంలో పడింది.

మొదట తాము ఆ పథకాల ఆచరణకు డబ్బు సహాయం చేస్తామని హామీఇచ్చి ఇప్పుడు యీవిధంగా దాని ఆచరణ పూర్తిగా తారుమారయ్యేటట్లుగా చేయడంలో కేంద్రం ఉద్దేశ్యం ఏమిటి? ఇది ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్రం సాధారణ చిన్నచూపుకు తార్కాణం అని ఆంధ్రప్రజలు భావించడంలో తప్పేమీ కన్పించదు.

శ్రీ చెన్నారెడ్డిగారు ఆంధ్రప్రదేశ్‌లో 25వ వంతు ప్రదేశం క్షామప్రదేశంగా కేంద్రప్రభుత్వం యీ మధ్య ఒక సందర్భంలో పేర్కొన్నట్లు చెప్పారు. ఇది నిజమైతే పైనచెప్పిన అభివృద్ధిపథకం ఆచరణ సందేహంలో పెట్టడంగాని, ఆలస్యం చేయడంగాని ఎంతమాత్రం సబబుకాదని వేరే చెప్పనక్కరలేదు. (కాపీరైట్:- ఇండియాన్యూస్ అండ్ఫీచర్ ఎలయన్స్).

బి. ఎస్. మూర్తి

(5 వ పేజీతరువాత)

గృహానికి కలెక్టరు శ్రీ ఎం.వి.రాజగోపాల్ ప్రారంభోత్సవం చేసారు. సీతమ్మగారి రూపపటాన్ని శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో తన తల్లిపేర పిటాజరిపే సన్మానాన్ని, శ్రీ బాలకృష్ణారెడ్డి ఈసారి, నిస్వార్థ హరిజన సేవా వరాయణుడు శ్రీ ఏనుగ పట్టాభిరామరెడ్డి, శ్రీ కోరాలత్తిన చిన్నయ్యగారలకు జరిపారు. సన్మానితులకిచ్చే రూ. 116 లను రక్షణనిధికిగా శ్రీ చంద్రశేఖరరెడ్డికి అంద జేసారు.

శ్రీ బాలకృష్ణారెడ్డి మంత్రికి స్వాగత మిస్తూ, గత 25 ఏండ్లుగా తన జీవితం వాకాడు సంస్థలతో ఎట్లా ముడివడిపోయిందో వివరించారు. ప్రభుత్వంనుండి 374 మంది విద్యార్థులకు గ్రాంటు రాకపోవడాన్ని ఆవేదనతో నివేదించారు. సభాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వాకాడు వసతిగృహాలు జిల్లాకు గర్వకారణమేగాదు, రాష్ట్రంలోనే ఆదర్శప్రాయమైనవన్నారు. శ్రీయుతులు ఎం. వి. రాజగోపాల్, రేబాల లక్ష్మీనరసారెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి, ఏ. పిచ్చు రామయ్యగారలుగూడా ప్రసంగించారు.

హరిజనవిద్యార్థి ఉద్ధారకసంఘపక్షంగా శ్రీ ఎజా. జనార్దనరెడ్డి మాట్లాడుతూ ఏప్రెల్ 9, 10, 11 తేదులలో జరుగు సంస్థల రజతోత్సవసందర్భంలో, తనజీవితాన్ని వీటికి అంకితంజేసిన శ్రీ బాలకృష్ణారెడ్డిగారి సేవాచిహ్నంగా, ఈసంస్థల సముదాయమునకు "శ్రీ బాలకృష్ణారెడ్డి సేవాక్షేత్రం" అనిపేరు పెట్టుటకునిశ్చయించుకున్నామని;'ప్రజామన్ననలనుపొందినయువనాయకుడు' శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారిని సన్మానింపదలచామనిచెప్పారు.

శ్రీ బి. ఎస్. మూర్తి వాకాడుసంస్థలను ఆశీర్వదిస్తూ, వాటి పవిత్రసేవను ప్రశంసిస్తూ, నిర్వాహకుడు శ్రీ బాలకృష్ణారెడ్డిని అభినందిస్తూ, వుపన్యాసాలివ్వడంకంటే ఈ సంస్థలకు సాయపడుటే తన కనీస ధర్మంగా భావిస్తున్నానన్నారు. ఈ సంస్థలను ట్రస్టుబోర్డుకప్పగించనున్నట్లు శ్రీ బాలకృష్ణారెడ్డి ప్రకటించడం చాల గొప్ప విషయమని, వ్యవస్థాపకుని హృదయము పవిత్రమైనదికాబట్టే ఇవి ఇంతటి వున్నత స్థితికివచ్చాయని వెలిబుచ్చారు. ఆ సందర్భంలో ఏర్పాటుచేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనలను మిక్కిలిగా కొనియాడుతూ, 1750 మంది పిల్లలకు చక్కటి క్రమశిక్షణలో విద్యాబుద్ధులుగరపడం అసామాన్యవిషయమని శ్లాఘించారు.

కోట

28 తేది సాయంకాలం సమితి నిర్మించిన పిల్లలపార్కుకు శ్రీ బి. యస్. మూర్తి ప్రారంభోత్సవం జరిపారు. కలెక్టరు శ్రీ రాజగోపాల్ అధ్యక్షతవహించిన సభలో శ్రీ శ్రీనివాసులురెడ్డి మంత్రికి స్వాగత పత్రాన్ని సమర్పిస్తూ కోటకు టెలిఫోను, టెల్గ్రాం సౌకర్యాలు; దుగరాజపట్నం రేవు పునర్నిర్మాణం మున్నగు కోర్కెలను నివేదించారు. రక్షణనిధికి రు 501-69 లు, ఒకపెద్ద బిస్కెట్ టిన్నును మంత్రిగారి ద్వారా సమర్పించారు.

శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ నెల్లూరు పరిషత్తు-కోటసమితి అధ్యక్షులైన నల్లపరెడ్డి సోదరులు ఆదర్శప్రజాసేవకులైన యువకులని కొనియాడారు.కోటసమితి రూ9,000ల నిల్వధనంతో లేబరుడిపెన్సు బ్యాంకును నిర్వహిస్తున్నందుకు అభినందించారు.

మంత్రిగారు మాట్లాడుతూ శారీరకంగా, ఆర్థికంగా, నైతికంగా ప్రజలను తీర్చిదిద్దేదే పంచాయతీరాజ్యమని, ప్రజాసేవకై ఏర్పడిన పంచాయతీరాజ్యంలో సంఘటిత శక్తితో ప్రజలే తమ సమస్యలను సాధించుకొని, ఆర్థికక్షేమతను పెంపొందించుకోవాలనిచెప్పారు.

శ్రీ బి. ఎస్. మూర్తిగారికి పై మూడు బోట్ల స్వచ్ఛంద సేవాదళాలు గౌరవ వందనం గావించినవి. కోటలో స్వచ్ఛంద దళ మహిళా విభాగంగూడా గౌరవ వందనంచేసింది. —మా గూడూరు విలేఖరి.

**** గొప్ప ప్రారంభోత్సవము ****

17—3—63 * ఆదివారము

పూర్ణా కాంటీన్

ట్రంకురోడ్డు—నెల్లూరు

ఈ సంస్థయందలి పరిశుభ్రత ఒకప్రత్యేకత!

అతి రుచికరమైనవి :

★

ఫ్రూట్ సాలడ్ -
బాదంఖీర్ -
(అసలైన బాదంపప్పుతో)
అన్నిరకములైన శీతలపానీయములు సర్వ్ చేయబడును.
స్పెషల్ ఐస్‌క్రీమ్ -
(పిస్తా, బాదంపప్పు, కోకోతో)
టీ, కాఫీ, కోకో, బోర్నవిటా -
మంచిపాలు -

★

దేహపుష్టి నొసంగునవి:

★

బటర్ బీస్కట్లు - జాంరోల్సు -
జపానీస్ కేకులు -
బాదంకేకులు -
ప్లంకేకులు - కట్ కేకులు -
అన్నిరకముల కేకులు -
బన్నులు — రొట్టె -
వెన్న — జామ్ -
బంగాళదుంపచిప్సు -
జీడిపప్పు - వేయించి మసాలవేసినవి
కారాసోమాస్ -
ఉత్తమ తరగతి (షరబతి) గోధుమపిండితో తయారైన చపాతీలు

అన్నివిధముల అభిరుచులకు సంతృప్తి నివ్వగలము.

రొట్టె (అన్ని సైజులలోను), కేకులు (అన్ని రకములలోను) ఎల్లవేళల మా వద్ద దొరుకును.

గమనిక:- మీ అమూల్యమైన సలహాలను మా కాంటీన్‌లో తెలియపరచ ప్రార్థన.

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thippurajuvari Street, Nellore.